Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 02 | సంచిక : 109 | ఆదివారం | మార్చి 22, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 02 | Issue No : 109 | Sunday | 22 MARCH 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



ఇరాన్‌లోని నతాంజ్

అణుకేంద్రంపై మరోసారి

## దాడి

టెహ్రాన్ : ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడులు చేశాయి. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. అణుశుద్ధి కేంద్రంపై వైమానిక దాడులు జరిగాయని తస్నిమ్ వార్తా సంస్థ తెలిపింది. అయితే రేడియా ధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల నివాసితులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని పేర్కొంది.

వివరాలు 2లో..



ఇరాన్ అధ్యక్షుడితో

మాట్లాడిన

## మోడీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

- మీ పాండిత్యం పది మంది మేలు కోరుకోలేదా..
- పాండిత్యానికి కూడా పార్టీలు ఉంటాయా..
- ఎవరు నేర్పారయ్యా ఈ రకం పాండిత్యం..
- వేదాలు,ఉపనిషత్తులు ఉన్నది దేనికోసం..
- ఉన్నవాడు,లేనివాడు అన్న భేదం చూపించడానికా..
- పంచాంగ శ్రవణంలో పార్టీల మెప్పు కావాలి..
- ఏ పార్టీ వారు పిలిస్తే ఆ పంచాంగం వినిపించడం..
- ఇదేనా మీరు నేర్చుకున్న పంచమ వేదం
- పేదవాడి ఆకలి తీర్చడం కూడా తప్పేనా..
- అహో బ్రహ్మ ఏమిటీ మాకీకర్మ..
- గరికపాటి గారు ఎందుకయ్యా ఈ వెధవ పురాణాలు..
- పొట్టకూటి కోసమేగా ఇన్ని చేస్తున్నది..
- ఓ బ్రాహ్మనోత్తమా ఇవేనా మీ బ్రహ్మ పలుకులు..
- భగవంతుడా ఈ భారతావని ఎంత తప్పు చేసుకున్నదో కదా..
- గుడ్డు పై గరికపాటి వారి మాటలు గుడ్ లేక బ్యాడ్ నా..!

# ఓ పండితులారా ఇదేనా మీ పాండిత్యం..?



(రామమోహన్ రెడ్డి)

"దేహో దేవాలయో ప్రోక్తో జీవో దేవస్సనాతనః దేహమేరా దేవాలయం జీవుడే సనాతన దైవం నేనే బ్రహ్మ.. నేనే విష్ణువు నేనే శివుడై నిలబడితే...ఏ అర్హత నాకుండాలీ? ఏ అధికారం కావాలీ? అహం బ్రహ్మస్మి..అహం బ్రహ్మస్మి దేహమేరా... దేవాలయం"అన్నాడు ఒక మహానీయుడు.దేవాలయం చిత్రం ద్వారా నాలుగు దశాబ్దాల క్రితం మనుష్యుల మధ్య వైషమ్యాలపై భగవంతుడు అంటే ఎవరు అని తెలియపరిచారు. ఎన్నో ఏళ్ల క్రిందట పదిహేను శతాబ్దంలో భగవంతుడు ఎవరు ఎక్కడ ఉంటాడు అని "బ్రహ్మమొకటే పరబ్రహ్మమొకటే" అనేది అన్నమాచార్య విరచిత ప్రసిద్ధ కీర్తన, ఇది సకల జీవులలోనూ అంతరాత్మగా ఉండేది ఒకే పరమాత్మ అని తెలుపుతుంది. కుల, మత, వర్గ విభేదాలు లేవని, అందరిలోనూ శ్రీహరి ఒక్కడే ఉన్నాడని, సమస్త జంతుజాలం ఒకే పరమాత్ముని రూపమని "ఈ సంకీర్తన ద్వారా యావత్ విశ్వానికి తెలియజేసారు.

## శ్రీవారి సేవలో నారా కుటుంబం


### మనువడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు

- అన్నప్రసాద వితరణకు రూ.44 లక్షల విరాళం
- భక్తులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించిన కుటుంబ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల: నారా దేవాన్ష్ జన్మదిన వేడుక తిరుమలలో ఘనంగా జరిగింది. నారా దేవాన్ష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, కుమారుడు

2 పేజీలో..





ఆధునిక యుద్ధాలు

## ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి

- రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ : ఆధునిక యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను, సైబర్ స్పేస్‌ను దెబ్బతీస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని అన్నారు. యుద్ధం సరిహద్దులను దాటి ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలో భాగమయ్యాయని పేర్కొన్నారు.

- మిగతా 2లో..

## 'దుర్గమ్మ సన్నిధిలో సామాన్య భక్తులకే మొదటి ప్రాధాన్యత'

### దేవదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ(ఇంద్రకీలాద్రి) :

సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలనోర్చి శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనార్థం ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులతో అత్యంత గౌరవముగా వ్యవహరించి, ఇంటికి వచ్చే బంధువులతో ఎలా మెలుగుతామో ఆ విధంగా ఉండాలని దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ ఆదేశించారు.శనివారం ఉదయం ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం మధ్యాహ్నం ఆలయ ఏఈవో, సూపరెండెంట్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం అయ్యారు.

2 పేజీలో..





ఓటు హక్కును

## లాక్కోనివ్వం

- మమతా బెనర్జీ

కోల్‌కతా : బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కు ముందు ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను చేపట్టింది. ఈ ఎస్ఐ ఆర్ ప్రక్రియ ద్వారా ప్రజల ఓటు హక్కులను లాక్కోవడానికి బిజెపి నేతృత్వంలోని కేంద్రం ప్రయత్నిస్తోం దని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం ఆరోపిం చారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో మమతా బిజెపిపై తీవ్రంగా విరుచుకు పడింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కును అడ్డుకునే ప్రయత్నం చేస్తే..

- మిగతా 2లో..



## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

- చెన్నైలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన సందర్శనలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

చెన్నై/ అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి స్మారక భవనాన్ని శనివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెన్నై లో సందర్శించారు. ఈ సందర్భంగా భవనంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు కఠిన దీక్ష చేసి, తుదిశ్వాస వరకు పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

వివరాలు 2లో..

## శ్రీవారి లడ్డులో నాణ్యత ఉండాలి

- భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఉండాలి
- దేశానికే ఆదర్శంగా నిలిచేలా తిరుమలలో ఫుడ్ సేఫ్టీ చర్యలు
- భారతదేశంలో ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి హై-టెక్ ల్యాబ్
- తిరుమలలో రూ.25 కోట్లతో అత్యాధునిక ఫుడ్ అనాలసిస్ ల్యాబ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- e-tongue/e-అశీంవ వంటి అధునాతన టెక్నాలజీతో రుచి, వాసన పరీక్షలు



ప్రజాభూమిప్రతినిధి, తిరుమల :

భక్తుల నమ్మకానికి చిన్నపాటి విఘాతం కూడా కలిగించకూడదని.. వారి నమ్మకాన్ని కాపాడేలా నిరంతరం కృషి చేస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని, తాగునీటిని అందించేందుకు టెక్నాలజీని వినియోగిస్తూ చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం సూచించారు. కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... ఆరోగ్య భద్రతే ధ్యేయంగా టీటీడీ మరో చారిత్రాత్మక అడుగు వేసింది. స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, FSSAI సంయుక్తంగా టీటీడీ సహకారంతో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వాటర్ - ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించారు.

2 పేజీలో..

# ప్రజాభూమి

ఆదివారం, మార్చి 22, 2026




## సంపాదకీయం

### దురాక్రమణ వాదం!



ఇరాన్ తరువాత తమ లక్ష్యం క్యూబానే అంటూ అమెరికా అధ్యక్షుడు బెదిరించడం అత్యంత గర్హనీయం. ఒక సర్వసత్తాక సార్వభౌమ దేశంపై ఇలా తెగబడడం సామ్రాజ్యవాదుల దురహంకార, దురాక్రమణ ధోరణికి నిదర్శనం. ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించి ఖమేనీని, అక్కడి ముఖ్య నాయకుల్ని హత్య గావించి గెలిచేశాననుకున్న అమెరికాకు ఇప్పుడు ఇరాన్ ముచ్చెమటలు పోయిస్తోంది. ట్రంప్-నెతన్యాహులు ప్రారంభించిన దురాక్రమణ యుద్ధం దుష్ప్రభావాలు ఇప్పుడు భూగోళాన్ని చుట్టుముట్టాయి. బ్యారెల్ చమురు ధర 120 డాలర్లకు చేరువ కావడమేగాక ప్రధాన చమురు క్షేత్రాల విధ్వంసంతో ఇంధన భద్రత కొరవడుతుందని యావత్ ప్రపంచమూ బెంబేలెత్తుతున్న పరిస్థితి ఏర్పడింది. అమెరికా, ఇజ్రాయిల్‌లలో సైతం ప్రజలు యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. హార్ముజ్ జలసంధి వద్దకు తమ దళాలను పంపడానికి నాటో దేశాలు తిరస్కరించడం, అమెరికాకు ఆయుధాల ఎగుమతికి స్విట్జర్లాండ్ నిరాకరించడం వంటివి అమెరికా శిబిరంలోనే చోటుచేసుకుంటున్నాయి. అయినా అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద విధ్వంసాన్ని పెంచుతుండడం దుర్మార్గం. ఇటీవల వెనిజులా అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను కిడ్నాప్ చేసి దారుణానికి పాల్పడిన అమెరికా ఇప్పుడు క్యూబాపై పంజా విసురుతానని బెదిరిస్తోంది. అయితే, అమెరికా విధిస్తున్న ఆంక్షలను ఎదుర్కొంటూనే గత ఏడు దశాబ్దాలుగా క్యూబా సోషలిజం బాటలో ముందుకు సాగుతూనే వుంది. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో బ్రహ్మాండమైన ప్రగతి సాధించింది. దేశ ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాల స్వయంసమృద్ధికి కృషి చేస్తోంది. తన పెట్రోలియం అవసరాల్లో 40 శాతాన్ని మాత్రమే సొంతంగా ఉత్పత్తి చేసి తీర్చుకోగలుగుతోంది. అలాగే విద్యుత్‌ను కూడా సొంతంగా ఉత్పత్తి చేసుకుంటున్నా.. దేశీయ అవసరాలకు అది సరిపోవడం లేదు. ఇటీవల సౌర, పవన విద్యుదుత్పత్తికి ప్రణాళికలు వేసినా అవి పూర్తి స్థాయిలో ఆచరణకు రాలేదు. ఇటువంటి స్థితిలో క్యూబాకు చమురు విక్రయించే లేదా సరఫరా చేసే ఏ దేశంపై అయినా సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ జనవరిలో చేసిన హెచ్చరిక చాలా దేశాలను నిలవరించింది. పర్యవసానంగా క్యూబాలో విద్యుత్ సంక్షోభం తీవ్రతరమవుతున్నది. ఈ నెల 16న దేశవ్యాప్తంగా విద్యుత్ కోత ఏర్పడింది. సుమారు కోటి మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గతేడాది డిసెంబర్ ప్రారంభంలో కూడా పశ్చిమ క్యూబాలో భారీ విద్యుత్ అంతరాయం ఏర్పడింది. గత నాలుగు నెలల్లో క్యూబాకు ఇది మూడో భారీ విద్యుత్ అంతరాయం. సోమవారం విద్యుత్ కోతతో దాదాపు పది వేల మందికి పైగా ప్రజలకు జరగాల్సిన శస్త్ర చికిత్సలను వాయిదా వేయాల్సి వచ్చిందని అధ్యక్షులు డియాజ్ కానెల్ తెలిపారు. చిన్న పిల్లలు చదివే పాఠశాలలపై గాజాలో, ఇరాన్ లో బాంబులు వేసి వేలాదిమందిని బలి తీసుకున్న నరహంతకులకు ఇది బాధ కలిగించకపోవచ్చు కానీ మనసున్న ఏ మనిషినైనా కదిలిస్తుంది. రోగులపట్ల సానుభూతి కలిగిస్తుంది.

విద్యుత్ సంక్షోభంతో క్యూబా ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటున్నది. సోషలిస్టు వ్యవస్థ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి అమెరికా చేస్తున్న కుయత్నాల్ని అక్కడి ప్రజల సహకారంతో క్యూబా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం తిప్పిగొడుతూ పట్టుదలగా ముందుకు సాగుతోంది. 'క్యూబా ప్రజలపై అమెరికా ఫాసిస్టు ప్రభుత్వం తమ దురాక్రమణను కొనసాగిస్తోంది. ఈ నేరపూరిత, నయా వలసవాద సామ్రాజ్యవాదమే ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతికి నిజమైన ఏకైక ముప్పు. 67 ఏళ్లుగా వారు మమ్మల్ని ఓడించలేకపోయారు. ఇకపై కూడా ఓడించలేరు' అన్న దృఢ విశ్వాసంతో కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వం పోరాడుతున్నాయి. క్యూబన్ల ధర్మ పోరాటానికి యావత్ ప్రపంచమూ ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు సంఘీభావంగా నిలవాలి. అమెరికా దిగ్బంధాన్ని నిరసించాలి. ఒకప్పుడు అలీన దేశాల కూటమిలో భారత్, క్యూబా లు సమిష్టి కృషితో ప్రపంచ శాంతికి దన్నుగా నిలిచిన చరిత్రను గుర్తు చేసుకోవాలి. నేడున్న కేంద్ర ప్రభుత్వం అమెరికాకు లొంగుబాటుగా వ్యవహరిస్తోంది. అమెరికా యుద్ధ విమానాలను మా భూభాగంలోకి రానివ్వబోమని చిన్న ద్వీప దేశం శ్రీలంక ధైర్యంగా చెప్పగలిగినా భారత ప్రభుత్వం మాత్రం ట్రంప్ దొరకు సలాం కొడుతుండడం సిగ్గుచేటు!

## ఓ పండితులారా ఇదేనా మీ పాండిత్యం...?

సర్వం ఖల్విదం బ్రహ్మ" అనేది ఛాందోగ్యోపనిషత్తు లోని ఒక ప్రసిద్ధ మహావాక్యం. దీని అర్థం "నిజానికి ఈ ప్రపంచంలో ఉన్నదంతా బ్రహ్మమే". అంటే, విశ్వంలోని ప్రతి జీవి, వస్తువు, దృశ్యం అంతా ఆ పరబ్రహ్మ స్వరూపమేనని, సృష్టి అంతా బ్రహ్మమయమని ఇది తెలియజేస్తుంది.కానీ నేడు ఇంకా అంటరాని తనం, కులమత వర్గ విభేదాలు పై పెచ్చు వారు ఎక్కువ వీరు తక్కువ అన్న భావన కొనసాగడం ఈ సనాతన ధర్మం చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పాలి.పండితుడు అంటే ఏదైనా ఒక అంశంపై, శాస్త్రంలో లేదా విద్యలో లోతైన జ్ఞానం, నైపుణ్యం కలిగిన విద్యావంతుడు, పండితుడు, లేదా ప్రజ్ఞాశాలి అని అర్థం. వీరు సాధారణంగా అధ్యయనం, పరిశోధన మరియు బోధనకు తమ జీవితాలను అంకితం చేస్తారు. ఈ పదం విద్వాంసుడు, బుధుడు, మరియు జ్ఞానిని సూచిస్తుంది.మరి నేటి పండితులలో కొందరు మహనీయులు ఎందుకు రాజకీయ రంగు పులుముకుని ప్రసంగాలు చేస్తున్నారన్నాది ఇక్కడ ప్రధాన చర్చ జరుగుతోంది. ప్రవచనం అంటే ఆధ్యాత్మిక, ధార్మిక లేదా నీతి విషయాలపై గురువులు, పండితులు చేసే పవిత్రమైన మౌఖిక ఉపన్యాసం లేదా బోధన. ఇది ముఖ్యంగా సనాతన ధర్మంలోని గ్రంథాలు (వేదాలు, పురాణాలు) మరియు ధర్మ సూత్రాలను వివరిస్తుంది.అయితే ప్రస్తుత సమాజంలో ఇంత మేధా సంపత్తి కలిగిన పరమ పూజ్యులైన వారు ఎందుకు వారి ప్రసంగాలలో పొరపాట్లు దొర్లుతున్నాయన్నది పెద్ద సమస్య గా తలేత్తుతోంది.ఇక ఈనాటి పరిస్థితులలో పండితులు కూడా రాజకీయ రంగు పులుముకుని వారి ఒంటిమీద పవిత్రమైన శేష వస్త్రం ఉన్నా మనసులో మాత్రం ఆయా పార్టీల వస్త్రాలు దరిస్తున్నారన్నా అపోహలకు దారితీస్తుంది. పంచాంగ శ్రవణం అంటే తెలుగు సంవత్సరాదియైన ఉగాది పండుగ నాడు కొత్త సంవత్సరపు పంచాంగాన్ని చదివి వినిపించే సంప్రదాయం. ప్రస్తుతం పంచాగాలు చాలా యిళ్లలో కనిపిస్తాయి. కానీ ఒకప్పుడు కేవలం కొద్ది మంది పురోహితులకే ఇవి అందుబాటులో ఉండేవి. కాబట్టి ఉగాది రోజున వారి నుంచి రాబోయే సంవత్సరపు విశేషాలు తెలుసుకునేందుకు అంతా ఒకచోటకి చేరేవారు. దీని వల్ల పంచాంగ శ్రవణం నలుగురూ కలుసుకుని కష్టసుఖాలను కలబోసుకునే సందర్భంగా కూడా మారుతుంది. పైగా పంచాంగంలో సామాన్యులకు అర్థం కాని విషయాలుండవచ్చు. వాటన్నింటినీ నివృత్తి చేసుకొనేందుకు కూడా ఈ పంచాగ శ్రవణం ఉపయోగపడుతుంది.

ధార్మికపరమైన సందేహాలను తీర్చుకునేందుకు కూడా పంచాంగ శ్రవణం అవసరం. అందుకనే పంచాంగ శ్రవణ చేసినవారికీ, విన్నవారికీ కూడా నవగ్రహాల ఆశీస్సులు లభిస్తాయని ఫలశ్రుతిగా చెబుతారు.

ఇలాంటి పవిత్రమైన పంచాంగం ను ఆయా పార్టీల వేదికగా చేసుకుని ప్రవచనం చేయడం అన్నది పెద్ద తప్పిదం కాదా అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు సనాతన ధర్మ పరిరక్షకులు.

"అన్నం పరబ్రహ్మ స్వరూపం" అనేది అన్నం దైవసమానమని, జీవనాధారమని తెలిపే ప్రాచీన భారతీయ నానుడి. అన్నం ప్రాణులకు శక్తిని, ప్రాణాన్ని ప్రసాదిస్తుంది కాబట్టి, దానిని బ్రహ్మస్వరూపంగా (సృష్టికర్తగా) భావిస్తారు. అన్నాన్ని వృథా చేయకూడదని, గౌరవించాలని ఇది బోధిస్తుంది. అన్నాన్నే పరబ్రహ్మ, రసం, ఆహారం గా వేదాలు పేర్కొన్నాయి.ఇక్కడ గొప్ప ప్రవచన కర్తగా పేరు గాంచిన గరికపాటి నరసింహ రావు పండితులు పేద వాడి ఆకలిపై అనేక రకాల విమర్శలతో కూడిన వ్యాఖ్యలు చేశారు ఇది ఎంత వరకు సమంజసం అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. పాఠశాలలలో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం పూట భోజన సదుపాయం కలిపించే ప్రభుత్వ విధానాన్ని మధ్యాహ్న భోజన పథకము అంటారు. పేద బాల బాలికలు పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్ళడం మానివేయకూడదనే ఉద్దేశంతో, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకం ఇది. ఇందులో అన్ని పని దినాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా భోజనం పెడతారు. బాలబాలికలను ఆకలి బాధ నుంచి దూరం చేయడం, పాఠశాలలో చేరేవారి సంఖ్యను, హాజరు అయ్యేవారి సంఖ్యను పెంచడం, పిల్లల్లో సామాజిక సమ భావన పెంపొందించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించడం, ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యాలు. గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలలో ఇది ఎప్పటినుంచో అమలులో ఉంది. 2001 నవంబర్ 28 న సుప్రీం కోర్టు ధర్మాసనం మార్గనిర్దేశం నేపథ్యంలో ఈ పథకం ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించింది. తమిళనాడులోని పాఠశాలల అభివృద్ధి ఈ పథకం యొక్క విజయానికి చక్కని తార్కాణం. 2001 ఏప్రిల్ న పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ (గాఖజూ) అనే సంస్థ సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం, ఇతర సంస్థలపైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (రిట్. 196/2001) దాఖలు చేసింది. ఈ కేసునే ఆహార హక్కు అని కూడా పిలిచారు. ఈ కేసులో గాఖజూ భారత రాజ్యాంగంలోని 21వ ఆర్టికల్ (జీవించే హక్కు), ఆర్టికల్ 39 (ఖ), ఆర్టికల్ 47 కలిపి ఆలోచిస్తే ఆహారపు హక్కు కూడా ఒక ప్రాథమిక హక్కుగా భావించవచ్చని వాదించింది. ఆర్టికల్ 32 ప్రకారం దీన్ని అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించింది. అంతే కాకుండా భారత ఆహార సంస్థ లో వృథాగా పడి ఉన్న ధాన్యాలను ఆకలితో అలమటిస్తున్న ప్రజల కోసం వినియోగించాలని వాదించింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమకూర్చడం కూడా ఇందులో భాగం. 2001 నవంబర్ 28 న సుప్రీం కోర్టు, అన్ని ప్రభుత్వప్రాథమిక పాఠశాలల్లోనూ ఈ పథకాన్ని కచ్చితంగా అమలుపరచాలని తీర్పు చెప్పింది.మొదట్లో కొన్ని రాష్ట్రాలు దీన్ని వ్యతిరేకించినా 2005 నాటికి ఇది అన్ని రాష్ట్రాలలో ఆరంభమైంది.

ప్రస్తుతం మొత్తం 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పథకం కింద పాఠశాలల్లో, కోట్లాది మంది బడి పిల్లలకు వండిన ఆహారం అందుతోంది.

**ఈ పథకం వల్ల చాలా ప్రయోజనలున్నాయి:** సమాజంలో వెనుకబడిన వర్గాలవారైన దళితులు, గిరిజనులు ముఖ్యంగా బాలికలను క్రమం తప్పకుండా బడికి రప్పించవచ్చు. పోషకాహారాన్ని అందజేసి ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు. నాగరిక సమాజంలో కలుపుకోవచ్చు.ఆర్థిక శాస్త్రవేత్తలు చేసిన కొన్ని పరిశోధనల్లో ఈ లక్ష్యాలు కొంతమేరకు నెరవేరాయని తేలింది. చక్రవర్తి, జయరామన్, పాండే చేసిన అధ్యయనం ప్రకారం పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరిగింది. బోరువా, అఫ్రిది, సోమనాథన్ చేపట్టిన అధ్యయనం ప్రకారం నేర్చుకునే నైపుణ్యం, సింగ్, డెర్కాన్, పార్కర్ చేసిన అధ్యయనంలో పోషకాహార లేమి తగ్గుదల మొదలైన లక్ష్యాలు నెరవేరాయని తెలుస్తున్నది. కొన్ని చోట్ల కులాల ఆధారంగా వివక్షకు గురవుతున్నారు. సుఖ్ దేవ్ థోరాట్, జోయెల్ లీ 2005 లో చేసిన అధ్యయనం దీన్ని ధ్రువపరిచింది. నిరుపేద' అంటే అత్యంత దరిద్రంలో ఉన్న, కనీస అవసరాలు (ఆహారం, వసతి, బట్ట) తీర్చుకోలేని, ఆసరా లేని వ్యక్తి లేదా కుటుంబం అని అర్థం. వీరు ఆర్థికంగా, సామాజికంగా అత్యంత వెనుకబడి ఉంటారు. దీనికి పర్యాయపదాలుగా పేద, దీనుడు, దిక్కులేని, దరిద్రుడు అని పిలుస్తారు.ఇలాంటి పేదవారికి ప్రభుత్వం అందించే పట్టెడన్నముపై ఎగతాళి కూతలు కూయడం చూస్తుంటే అగ్రవర్ణాల అహంకారం ఇంకా ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్ధమవుతుంది. అందుకే అగ్రహారాలు అంతరించి పోయాయన్న అనేక రకాల విమర్శలు వచ్చిపడుతున్నాయి.విద్య అంటే జ్ఞానం, నైపుణ్యాలు, విలువలు మరియు అలవాట్లను పెంపొందించే ఒక క్రమబద్ధమైన ప్రక్రియ. ఇది కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, వ్యక్తి యొక్క సంపూర్ణ వికాసానికి, విచక్షణ జ్ఞానానికి మరియు సామాజిక బాధ్యతను అర్థం చేసుకోవడానికి తోడ్పడుతుంది. "విద్యా దదాతి వినయం" అన్నట్లు, విద్య వినయాన్ని, నైపుణ్యాన్ని మరియు ఉత్తమ వ్యక్తిత్వాన్ని నేర్పుతుంది.సమ సమాజంలో ఒక పూట తిండికి లేని ఇళ్లల్లోని పసి పిల్లలకు ప్రభుత్వం అందించే ఈ పట్టెడన్నమే పరమాత్మ స్వరూపంగా భావిస్తూ ఉన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో మధ్యాహ్న భోజనం పై గరిక పాటి గారికి ఎందుకు నవ్వులాట గా ఉందొ ఆయనే సమాధానం చెబితే తప్ప ఇతరులకు అర్థం కాని పరిస్థితి.

## 'దుర్గమ్మ సన్నిధిలో సామాన్య భక్తులకే మొదటి ప్రాధాన్యత'

ఈ సందర్భంగా సిబ్బందికి కమిషనర్ ఉద్బోధ చేశారు. ఇంద్రకీలాద్రిపై తిరుమల తిరుపతి దేవస్థానం తరహా ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందింప చేయాలని, ఆలయ ప్రవేశ ద్వారం నుండి దర్శనం భక్తులు ముగించుకొని బయటికి వెళ్లే వరకు పూర్తి ఆధ్యాత్మికతతో నిండి, ఆహ్లాదకరంగా ఆలయ పరిసర ప్రాంతాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఆలయం ఈవో అన్ని విభాగాల అధికారులతో కలిసి వారానికి ఒకసారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి, అన్ని విషయాలు గమనించి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని మేధో మథనం జరిపి, సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.ఆన్ లైన్ సేవల పెంపుదల, ఐవిఆర్ ఎస్ సర్వే ద్వారా ప్రభుత్వం అన్ని విషయాలు సమగ్రంగా తెలుసుకొని, భక్తులకు మెరుగైన సేవలు అందే విషయంలో ఇక్కడ పరిస్థితి మెరుగు పర్చాలని ఆదేశించిందని తెలిపారు. భక్తులకు సమాచారం అందజేసే సైన్ బోర్డులు సమగ్రంగా సమాచారం అందించే విధంగా ఉండాలని,సైన్ బోర్డులన్నీ ఒకే తరహాలో ఉండి భక్తులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండాలని, మైక్ ప్రచారం కూడా సామాన్యులకు అర్థం అయ్యేలా ఉండాలని రామచంద్ర మోహన్ ఆదేశించారు.వన్ టౌన్ శనేశ్వరస్వామి ఆలయం దగ్గర గల పార్కింగ్ ప్రదేశం నుండి కొండ పైకి దేవస్థానం బస్సులు ఏర్పాటు చేయాలని,భక్తుల సౌకర్యార్థం అక్కడ వారి వాహనాలు పార్కింగ్ చేసుకొని,ఏసీ బస్సులలో కొండ పైకి చేరేలా తక్షణ చర్యలు తీసుకోవాలని,బస్సుల ఏర్పాటుకు అనుమతి మంజూరు చేస్తానని కమిషనర్ పేర్కొన్నారు.మహా మండపం నుండి శివాలయం వెళ్లే మెట్లు మార్గం పక్కన గోడను ఆనుకొని భక్తుల సౌకర్యార్థం నాలుగు లిఫ్టులు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. మహా మండపం ఎంట్రన్స్ నుంచి లిఫ్ట్ కు చేరే మార్గంలో భక్తులు కూర్చొనే విధంగా అవసరమైన స్టీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని,ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.శ్రీ కనకదుర్గనగర్ లో భక్తులు సౌకర్యం కొరకు వేసవి ఎండ నుండి ఉపశమంగా అవసరమైన కార్పెట్లు, కూల్ పెయింట్ చేయించాలని రామచంద్ర మోహన్ ఆదేశించారు. దేవస్థానంలో అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని, అదే సమయంలో భక్తులకి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో ఏమాత్రం వెనకాడ వద్దని కమిషనర్ స్పష్టం చేశారు.దేవస్థాన సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది భక్తులతో ప్రవర్తించే విధానంలో మార్పు రావాలని, సెక్యూరిటీ సిబ్బంది పనితీరు పై పలు పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఆ చెడ్డ పేరు పోయేలా ప్రతి ఒక్కరూ బాధ్యత బాధ్యతగా ప్రవర్తించాలని కమిషనర్ కోరారు.దేవస్థానంలో అవసరం లేని సామాగ్రి తీసివేయాలని, అనవసర ఫ్లెక్సీ బోర్డులు తొలగించాలని, పారిశుధ్య ఏర్పాట్లు బాగుండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. దేవస్థానంలో సెక్యూరిటీ గార్డులు క్షేత్రస్థాయిలో ఉన్నారా లేదా అనేదానిమీద =ఖీ ×ఱ టాగ్ లను సెక్యూరిటీ గార్డులకి కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు.భక్తుల కోసం క్యూ లైన్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగు దొడ్లు వంటి సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనేది ప్రతీ ఉద్యోగి పరిశీలన చేయాలని, సిబ్బంది ఐకమత్యంతో ఉండి, భక్తులకు కల్పించే సౌకర్యాల పై అందరూ అన్ని విషయాల్లో ఉమ్మడి బాధ్యత కలిగి ఉంటే అటు దేవాలయంకు ఇటు సిబ్బందికి మంచి పేరు వస్తుందని కమిషనర్ వివరించారు.ధర్మకర్తల మండలి సమావేశంలో ఆమోదించిన తీర్మానాల అమలు పై ఎప్పటికప్పుడు చైర్మన్, ధర్మకర్తలకు తగు సమాచారం ఉండాలని, దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని రామచంద్ర మోహన్ కోరారు. వారం రోజుల్లో ఖచ్చితంగా అన్ని విషయాల్లో మార్పు కనిపించాలని,భక్తుడే సుప్రీం గా భావించి అన్ని విభాగాల సిబ్బంది బాధ్యత గా పనిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని దేవదాయ కమిషనర్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఈ సమావేశంలో ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ(గాంధీ ), ఈవో వీకే శీనా నాయక్, ధర్మకర్తలు అవ్వారు శ్రీనివాసరావు, జీవి నాగేశ్వరరావు, టి హరికృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు, ఆలయ ఏఈవోలు, సూపరెండెంట్లు పాల్గొన్నారు.

## శ్రీవారిసేవలో నారా కుటుంబం

నారా దేవాన్ష్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు, టీటీడీ అధికారులు ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద క్యూ కాంప్లెక్స్ లో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. అన్నప్రసాద వితరణ కోసం ఒక్కరోజు వ్యయం అయ్యే మొత్తం రూ.44 లక్షలను శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు నారా కుటుంబం విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, నారా దేవాన్ష్ భక్తులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం అందరూ కలిసి స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్రతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును లాక్కోనివ్వం

దాన్ని అడ్డుకుంటామని మమతా అన్నారు.

నేడు రంజాన్ పండుగ సందర్భంగా మమతా బెనర్జీ కోల్‌కతాలోని రెడ్‌రోడ్‌లో జరిగిన ఈద్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల పేర్లను తొలగించడాని ఉపయోగపడింది. ఎస్ఐఆర్ ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు జరుగుతన్న విస్తృత ప్రయత్నంలో భాగమని మమతా ఆరోపించారు. మోడీజీ ఓటుహక్కును లాక్కోవడానికి మేము అనుమతించము. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి హక్కుల్ని పరిరక్షించేందుకు మేము చివరి వరకు పోరాడతాము అని ఆమె అన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యంగా మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల నుండి నిజమైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతుందని టిఎంపి పదేపదే చెబుతోంది. రివిజన్, వెరిఫికేషన్ పేరుతో ఓటర్ల ఓటు హక్కును రద్దు చేసే ఏ చర్యనైనా తమ పార్టీ ప్రతిఘటిస్తుందని మమతా చెప్పారు.

బెంగాల్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్నవారు నరకానికి పోవాలి అని బిజెపి నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు అందరూ కలిసి జీవిస్తారు. ఈ సామాజిక బంధాన్ని విచ్ఛిన్నం చేయడానికి మేము ఎవరినీ అనుమతించము అని ఆమె చెప్పారు.

## శ్రీవారి లడ్డులో నాణ్యత ఉండాలి

దేశంలోనే ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్ ఇదే కావడం విశేషమని సీఎం చంద్రబాబు

ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ల్యాబ్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి ల్యాబ్ లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్ పనితీరు, సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను ఏ స్థాయిలో విశ్లేషించవచ్చుని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కెమికల్, మైక్రోబయాలజీ విభాగాలుగా దీనిని నిర్మించామని, ఇందులో వ్‌-శీఅస్త్రబవ, వ-అశీంవ వంటి అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇవి ఆహార పదార్థాల రుచి, వాసనను డిజిటల్ పద్ధతిలో ఖచ్చితంగా విశ్లేషించగలవని అధికారులు సీఎంకు వివరించారు. 1981లో నీటి పరీక్షల కోసం చిన్నదిగా ప్రారంభమైన ఈ విభాగం, ఇప్పుడు నెలకు 1,000 నుండి 1,500 శాంపిళ్లను విశ్లేషించే స్థాయికి చేరడం పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

**కల్తీ నివారణే లక్ష్యం : సీఎం ఆదేశాలు**

శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి, ఇతర పదార్థాల కల్తీ నివారణకు తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కల్తీ జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. 2024 నవంబరులో చీణఐదీ సంస్థ విరాళంగా అందించిన ఆధునిక +జ/వ్రూజ యంత్రాల ద్వారా నెయ్యి స్వచ్ఛతను అత్యంత శాస్త్రీయంగా ఇక్కడే నిర్ధారించవచ్చని అధికారులు వెల్లడించారు. 2025 జూలై నుంచి నెయ్యి నాణ్యతపై విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, దీనివల్ల కల్తీకి ఏమాత్రం అవకాశం ఉండదని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ముడి పదార్థాల్లో ఉండగలిగే పురుగు మందుల అవశేషాలు, యాంటీ బయోటిక్స్, లెడ్, ఆర్సినిక్ వంటి హెవీ మెటల్స్ కనుగొనే సామర్థ్యం ఉన్న పరికరాలను కూడా ఈ ల్యాబులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.

**తిరుమలలో ల్యాబ్ దేశానికే ఆదర్శం**

బ్యాక్టీరియా గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్లీన్ రూమ్, ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి భద్రతా ప్రమాణాలను చూసి ముఖ్యమంత్రి అభినందించారు. శ్రీవారి ప్రసాదాల పట్ల భక్తులకు ఉన్న అపారమైన నమ్మకాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా అధికారులు పని చేయాలని స్పష్టం చేశారు. కేవలం ల్యాబ్ పరీక్షలకే పరిమితం కాకుండా, అన్నప్రసాద కేంద్రాల్లోని వంటశాలల శుభ్రతపై నిరంతర తనిఖీలు నిర్వహించి పరిశుభ్రతను నిర్ధారించాలని ఆదేశించారు. టీటీడీ తీసుకున్న ఈ చర్యలు శ్రీవారి ప్రసాదాల పట్ల మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. భక్తుల ఆరోగ్య రక్షణకు మాత్రమే కాకుండా, తిరుమలలో చేపట్టిన ఫుడ్ సేఫ్టీ చర్యలు దేశానికే ఒక ఆదర్శంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, టీటీడీ పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ఫుడ్ -- సేఫ్టీ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

మొదటి పేజీ తరువాయి

చెన్నై మైలాపూర్‌లోని రాయపేట హైరోడ్డులో ఉన్న ఈ భవనం తెలుగు చరిత్రలో ఒక పవిత్ర క్షేత్రమని ఆయన పేర్కొన్నారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు చేసిన ఈ చారిత్రక కట్టడం, 2001లో పునర్నిర్మింపబడి నేటికీ తెలుగు వారి పోరాట స్మృతిగా నిలుస్తోందని గుర్తుచేశారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు గారికి సమున్నత గౌరవాన్ని కల్పిస్తూ 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. శ్రీరాములు గారి త్యాగ ఫలితమే నేటి ఆంధ్రప్రదేశ్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా స్మారక భవనంలోని హాల్‌లో ఏర్పాటు చేసిన అరుదైన చారిత్రక ఛాయాచిత్రాలు, ఆనాటి పత్రికా క్లిప్పింగులను మంత్రి కందుల దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం, నిరంతరం తెలుగు సంస్కృతిని, శ్రీరాములు జ్ఞాపకాలను కాపాడుతున్న స్మారక సంఘం సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవన నిర్వహణ, తెలుగు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సహకారం అందించాలని కోరుతూ సభ్యులు అందజేసిన వినతిపత్రాన్ని మంత్రి దుర్గేష్ స్వీకరించారు. దీనిపై స్పందిస్తూ, ఈ భవనానికి అవసరమైన మరమ్మతులు మరియు తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

## ఆధునిక యుద్ధాలు ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి

వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి దేశపౌరుడు అన్ని సమయాల్లో దేశ రక్షణకు సిద్ధమై ఉండాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. ఆధునిక యుద్ధాలకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా సాయుధ దళాలకు ఆధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశ రక్షణలో యువత తనవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, యువత దేశం కోసం ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలిగేలా క్రమశిక్షణ, మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. సైన్యం, పౌరులు బలంగా ఉంటేనే దేశం ముందుకు సాగుతుందని అన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎన్‌సీసీలో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. పీపీపీ నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతున్నారని, ఇది చారిత్రాత్మక ముందడుగు అన్నారు. ఇది దేశ 'నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందని అన్నారు.

## ఇరాన్‌లోని నతాంజ్ అణుకేంద్రంపై మరోసారి దాడి

నతాంజ్ అణుశుద్ధి కర్మాగారంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఇరాన్ అణు ఇంధన సంస్థ ఖండించింది. నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దాడులు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. తాము జరిపిన దాడులతో ఇరాన్‌కు భారీ నష్టం జరిగిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజామిన్ నెతన్యాహూ ప్రకటించారు. ఈ నెల ప్రారంభంలో కూడా నతాంజ్ అణుశుద్ధి కర్మాగారంపై ఒకసారి దాడి జరిగింది.

# రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ పట్టం



- రూ. 1.55 కోట్ల ఆర్థిక మద్దతుకు ఉత్తర్వులు
- మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు విలువైన చేయూత
- సీఎం నిత్యనూతనం -వినూత్నం నినాదానికి అనుగుణంగా అడుగులు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: స్వర్ణాంధ్ర విజన్ @ 2047, వికసిత్ భారత్ సాకారం దిశగా చేస్తున్న వినూత్న ప్రయత్నాల్లో భాగంగా ఆకాంక్షిత బ్లాకు అయిన ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లిలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన రూరల్ ఇన్నొవేషన్స్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ (RISE- రైజ్) కేంద్రానికి నీతి ఆయోగ్ ప ట్టంక ట్టింద ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు చేపడుతున్న కార్యక్ర మాల కు రూ. 1.55 కోట్ల ఆర్థిక మద్దతు కు ఆమో దం తెలుపుతూ తాజాగా ఉత్తర్వులిచ్చినట్లు వెల్లడించారు.రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ ఆర్థిక మద్దతుపై కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి శనివారం కలెక్టరేట్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు గౌరవ సీఎం ఆకాంక్ష అయిన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త స్ఫూర్తికి అనుగుణంగా అడుగులు వేసి వినూత్నంగా రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా రూపొందించిన ఈ వినూత్న కార్యాచరణ ప్రణాళికకు నీతి ఆయోగ్ నుంచి గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రైజ్ కేంద్రం ప్రణాళికపై నీతి ఆయోగ్‌కు సవివర నివేదిక పంపగా పరిశీలించి ఆర్థిక మద్దతుకు ప్రత్యేక కమిటీ ఆమోదం తెలిపినట్లు వివరించారు.

ఈ నిధులు ఇబ్రహీంప ట్నం బ్లాకులో ఏఐ ఆధారిత నైపుణ్య సర్వే, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరాలకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ మద్దతు మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు పెద్ద చేయూత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

ఏఐ సహా విభిన్న అంశాల్లో శిక్షణ: ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్న "నిత్య నూతనం – వినూత్నం" నినాదానికి అనుగుణంగా మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలను అమలు చేస్తామని, మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేలా టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైజ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్, ఐడియా డెస్క్, స్కిల్లింగ్ డెస్క్, ప్లేస్‌మెంట్ డెస్క్, బ్యాంకింగ్ డెస్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని రకాల సేవలు ఒకేచోట అందేలా రైజ్ కేంద్రాన్ని తీర్చిదిద్దుతు న్నట్లు తెలిపారు. రైజ్ కేంద్రంలో ఇప్పటికే వెయ్యిమందికి పైగా మహిళలకు ఏఐ, స్పోకెన్ ఇంగ్లిష్, పేపర్ క్రాఫ్ట్స్, కార్ డ్రైవింగ్, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్, సోలార్ ప్యానెల్ ఫిక్సింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ), ఏ2 ఘీ వంటి వాటిపై వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను, రైజ్ కార్యాచరణను సద్వినియోగం చేసుకొని 300 కుటుంబాలకు పైగా ఇప్పటికే వివిధ యూనిట్లు ప్రారంభించి పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారన్నారు. రైజ్ కేంద్రంలో విభిన్న అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని.. ప్రతివారం వివిధ అంశాల్లో వర్క్‌షాప్‌లు సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు మహిళలను క్షేత్ర పర్యటనలకు కూడా తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

అలీప్, ఛాంబ ర్ ఆఫ్ కామర్స్, ఆర్‌టీఐహెచ్ తదితరాలతో కూడా చేతులు కలిపామన్నారు. రైజ్ కేంద్రంలో ప్రతినెలా ఎన్టీఆర్ వికాస ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజా విజయానికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి, స్థానిక పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, సెర్ప్ అధికారులు, మీడియా ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రైజ్‌ను సద్వినియోగం చేసుకోవాలనుకునే ఔత్సాహికులు 70753 85588 నంబరులో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో డి.శకుంతల, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, రైజ్ మేనేజర్ బి.తేజస్విని పాల్గొన్నారు.

# విశాఖ తీరాన అంతర్జాతీయ స్థాయి ఆతిథ్యం



**హయత్ హోటల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి కందుల దుర్గేష్,శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు**

**రూ. 250 కోట్ల పెట్టుబడితో 3 ఎకరాల విస్తీర్ణంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం.. రెండేళ్లలో పూర్తికి చర్యలు**

విశాఖపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ పటంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో విశాఖపట్నంలోని సాగర్ నగర్-ఎండాడ సమీపంలో (సన్ ఇంటర్నేషనల్ స్కూల్ వెనుక) పీవీఆర్ గ్రూప్‌కు చెందిన ప్రతిష్టాత్మక 'హయత్' ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన సీఐఐ సమ్మిట్ ఫలితంగా కుదిరిన ఎంవోయూలు నేడు కార్యరూపం దాల్చుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. దాదాపు రూ. 250 కోట్ల భారీ పెట్టుబడితో 3 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ హోటల్ నిర్మితమవుతోందని, రెండేళ్ల కాలపరిమితిలో ఇది అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం 'గ్లోబ ల్ సిటీ'గా ఎదుగుతున్న తరుణంలో, ఈ నూతన హోటల్ పర్యాటక రంగానికి వెన్నెముకగా నిలవనుందని పేర్కొన్నారు. వరుణ్ గ్రూప్, రాడిసన్ బ్లూ వంటి అగ్రశ్రేణి హోటళ్ల సరసన పీవీఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో రానున్న ఈ హయత్ హోటల్ ప్రపంచ స్థాయి విలాసవంతమైన వసతులను కల్పిస్తుం దని వెల్లడించారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి కార్పొరేట్ సమావేశాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు , సదస్సులు నిర్వహించుకోవడానికి అత్యున్నత సాంకేతికతతో కూడిన కాన్ఫరెన్స్ హాళ్లు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయన్నారు. విశాఖకు వచ్చే జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారి అభిరుచులకు తగ్గట్టుగా లోకల్ మరియు గ్లోబల్ వంటకాలతో కూడిన ఫైన్ డైనింగ్ అనుభూతిని ఈ హోటల్ అందించనుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఆతిథ్య రంగంలో భారీగా ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి లభించనుందని స్పష్టం చేశారు.విశాఖకు స్టార్ హోటళ్ల రాక వల్ల నగర ముఖచిత్రాన్ని మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో విశాఖ కలెక్టర్ హరీంద్ర ప్రసాద్, హోటల్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, హయత్ హోటల్ ఛైర్మన్ ఆర్. వి. స్వామి, వరుణ్ గ్రూప్ ఛైర్మన్ ప్రభు కిషోర్, అసోసియేషన్ ప్రతినిధులు, టూరిజం ఆర్.డీ. కల్యాణి, డీవీఎం జగదీష్, డీటీవో మాధవి, మరియు ఇతర ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# రైజ్ ఆధ్వర్యంలో నేటివ్ అరకు కాఫీ వర్క్‌షాప్

- ఎస్‌హెచ్‌జీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన
- మహిళల సాధికారతకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రోత్సాహం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడి డీఆర్‌డీఏ కార్యాలయంలో రైజ్ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నేటివ్ అరకు కాఫీపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. గ్రామీణ మహిళలలో స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం, ఆర్థికంగా స్వావలంబన దిశగా ముందుకు నడిపించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్ర మంలో 102 మంది స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు పాల్గొనగా.. నేటివ్ అరకు కాఫీ సంస్థ సీఈవో రామ్ కుమార్ వర్మ ప్రస్తుతం కాఫీ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలపై సమగ్రంగా వివ రించారు. అరకు ప్రాంతానికి చెందిన కాఫీ ప్రత్యేకతలు, సహజ పద్ధతుల్లో సాగు, నాణ్యమైన గింజల ఎంపిక, ప్రాసెసింగ్ విధానాలతో పాటు పలు సాంకేతిక అంశాలను వివరించారు. అదేవిధంగా విలువ ఆధారిత కాఫీ ఉత్పత్తుల తయారీ విధానాలపై అవగాహన కల్పించారు. మార్కెటింగ్ పరంగా స్థానిక మార్కెట్లు, బ్రాండింగ్, ప్యాకేజింగ్ ప్రాధాన్యత, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు.




ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు కొత్త రంగాలలో నైపుణ్యాలను సంపాదించి, స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. రైజ్ కేంద్రం ద్వారా మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించే కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ప్రార్థనలతో రంజాన్

**రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న మంత్రి రవీంద్ర**



**ఒకరికొకరు పరస్పరం శుభాకాంక్షలు**

**నగరంలోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి

నగరంలో శనివారం రంజాన్ పండుగ ఘనంగా నిర్వహించారు. ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు,డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ హసీం బేగ్ పలువురు కూటమి నాయకులు, ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పెద్ద ఎత్తున రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా ఒకరికొకరు శుభాకాంక్షలు శుభాభినందనలు తెలుపుకున్నారు. మహిళలు కూడా రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ సేమియా సేవించారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లింలందరూ నియమనిష్టలతో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారు. వారి వారి శక్తి మేరకు దానధర్మాలు చేశారు. రంజాన్ పర్వదినం ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు వెల్లి విరియాలని అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అందరూ ఐకమత్యంతో కులమతాలకు అతీతంగా సోదరభావంతో అభివృద్ధి చెందాలని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు.




# తాళ్లపాలెంలో శిలాఫలకాల విధ్వంసంపై ఎంక్వయిరీ ఏది?

మచిలీపట్నం ప్రజాభూమి రూరల్

గత వైసీపీ ప్రభుత్వ పాలనలో మచిలీపట్నం నియోజకవర్గం, తాళ్లపాలెం పంచాయతీలో జరిగిన ఒక దుశ్చర్య ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధికి సాక్ష్యాలుగా నిలవాల్సిన శిలాఫలకాలను రాజకీయ కక్షలతో ధ్వంసం చేసిన నిందితులు నేటికీ స్వేచ్ఛగా తిరుగుతుండటంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. అసలేం జరిగింది?గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో మచిలీపట్నం రూరల్ పరిధిలోని తాళ్లపాలెంలో పలు రోడ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు శంకుస్థాపనలు చేశారు. దానికి గుర్తుగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వైసీపీ అధికారంలోకి రాగానే గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా ధ్వంసం చేశారు.ముఖ్యంగా 6.7.2020వ తేదీన తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని శిలాఫలకాలను కావాలనే లక్ష్యంగా చేసుకుని పగులగొట్టారు. ఈ విధ్వంసానికి సంబంధించి అప్పట్లోనే ఆధారా లతో సహా అధికారులకు ఫిర్యాదులు అందాయి. బోట్ల నాగబాబుకు చెందిన వాహనంతో ఈ శిలాఫలకాలను ఢీకొట్టి ధ్వంసం చేశారని, ఈ దుశ్చర్యలో దొండపాటి సాయి మరియు బైరాగి కట్ట మహేష్ నేరుగా పాల్గొన్నారని అప్పట్లో బాధితులు సాక్ష్యాధారాలను బయటపెట్టారు.కలెక్టర్‌కు అర్జీ ఇచ్చినా కదలని యంత్రాంగంనాడు ఈ విధ్వంసంపై టీడీపీ నాయకులు అప్పటి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ధ్వంసమైన శిలాఫలకాల ఫోటోలను కూడా అర్జీకి జతపరిచారు. "విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చిన అధికారులు, నాటి ప్రభు త్వ ఒత్తిళ్లతో ఆ ఫైలును అటకెక్కించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కనీసం విచార ణ కూడా పూర్తి చేయకపోవడం గమనార్హం.ఇప్పుడైనా న్యాయం జరుగుతుందా?నేడు రాష్ట్రం లోనూ, నియోజకవర్గంలోనూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. ముఖ్యంగా నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపే మంత్రి కొల్లు రవీంద్ర గారు ఈ విషయంపై దృష్టి సారించాలని కార్యకర్తలు కోరుతున్నారు.నాడు శిలాఫలకాలను ధ్వంసం చేసిన వ్యక్తులు, వారి వెనుక ఉన్న సూత్రధారులపై తక్షణమే ఎంక్వయిరీ వేయాలి.ప్రభుత్వ ఆస్తులను, అభివృద్ధి చిహ్నాలను అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కార్యకర్తల ఆవేదన:"నాడు మేం పడ్డ కష్టం, మా నాయకులు వేసిన పునాదులకు సాక్ష్యమైన ఆ శిలాఫలకాలు నేటికీ అవమానకర స్థితిలో ఉన్నాయి. మన ప్రభుత్వం ఉన్నప్పుడైనా ఆ దుర్మార్గులకు శిక్ష పడాలి. అప్పుడే కార్యకర్తలకు మనోధైర్యం లభిస్తుంది" అని తాళ్లపాలెం టీడీపీ నేతలుఈ విధ్వంసంపై అప్పటి తాళ్లపాలెం టీడీపీ అధ్యక్షులు కొనకల్ల నాగరాజు ఆధ్వర్యంలో లంకె నారాయణ ప్రసాద్, కుంచె నాని, కాగిత వెంకటేశ్వరరావు, గోపు సత్యనారాయణ తదితర నేతలు అప్పటి కలెక్టర్‌కు సాక్ష్యాధారాలతో సహా వినతిపత్రం సమర్పించారుఅభివృద్ధిని అడ్డుకుని, రాళ్లను సైతం ద్వేషించిన వారి తీరుపై ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.



# నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొన్న విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు

చల్లపల్లి/ ఘంటసాల ప్రజాభూమి ప్రతినిధి

నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, వి.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఘంటసాల మండలంలోని శ్రీకాకుళం గ్రామంలో శ్రీ హనుమత్ లక్ష్మణ పరివార సహిత శ్రీ సీతారామస్వామి అలాగే గణేశ, నాగరాజ స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ సీతారామ మందిరం కమిటీ ఆధ్వర్యంలో 19వ తేదీ గురువారం నుంచి ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శనివారం విక్కుర్తి శ్రీనివాస్ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన బింబ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, ధ్రువ కళ్యాణం కార్యక్రమాలలో విక్కుర్తి శ్రీనివాస్, రాంబాబు సోదరులు పాల్గొని, ఆలయ అర్చకుని వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ కమిటీ నిర్వాహకులు విక్కుర్తి సోదరులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఏర్పాటుచేసిన అన్న సమారాధనను విక్కుర్తి ప్రారంభించి, భక్తులకు భోజన పదార్థాలను స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, బర్మా శ్రీను, రేపల్లె ముసలయ్య, పోతన ఆంజనేయులు,పోతన కాకులేశ్వరరావు,పోతన రాధా, అంబటి నాగరాజు, కొండవీటి ఏడుకొండలు, మోటాపల్లి లోకేశ్వరరావు, మాదాసు శ్రీనివాసరావు, కొండవీటి బాబు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఈదుల్ ఫితర్ పర్వదిన వేడుకలు

**మిఠాయిలు పంచిన కూటమి నాయకులు**



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ: ముస్లిం సోదరులు ఈదుల్ ఫితర్ పర్వదిన వేడుకలు ఘనంగా జరుపు కు న్నారు. శనివారం ఉదయం గ్రామంలోని ఈద్గా మైదానంలో ఖురాన్ గురువుతో కలిసి ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ అల్లాను ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ తరపున కూటమి నాయకులు ముస్లిం సోదరులకు మిఠాయిలు పంచిపెట్టి ఈదుల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్, ప్రార్ధన చేసి శుభాకాంక్షలు తెలిపారు. షేక్ బాబావలి, మొగల్ మురాద్ బేగ్, షేక్ బషీర్, షేక్ గౌస్, షేక్ ఖలీల్, గుడివాక నరహరి, మస్జీద్ కమిటీ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కోడూరులో మండలి వెంకటకృష్ణారావు ఘనంగా శత జయంతి ఉత్సవాలు

ఎం వి కృష్ణారావు కి నివాళులర్పించిన లింగారెడ్డిపలం

పి ఏ సి ఏస్ చైర్మనే కోట సుబ్బారావు

కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

కోడూరు ప్రధాన సెంటరలో ఎం వి కృష్ణారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిచటం జరిగింది.దివిసీమ గాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, ఎం వి కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు ఆగస్టు 4 నుంచ్చి నిర్వీరామంగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమ లో జనసేన పార్టీ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరి 4

ఆదివారం 22 , మార్చి 2026


## నూజివీడులో వడ్డే ఓవన్న విగ్రహావిష్కరణ చేయనున్న మంత్రి ఎస్.సవిత.



**ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.**

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత నేడు ఉదయం 10:30 ని. లకు ఏలూరు జిల్లా నూజివీడు చేరుకుంటారు. అనంతరం జరిగే కార్యక్రమంలో నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకి నూజివీడు నుండి గుంటూరు జిల్లా తాడేపల్లి బయలుదేరి వెళతారు. ఈ సందర్భంగా అధికార ప్రకటన విడుదల చేశారు.

## రేషన్‌కార్డు ఉన్నవారికి గుడ్ న్యూస్..

**మీ సేవ ద్వారా 9 రకాల సేవలు.**

**ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు.**



ఏపీ ప్రభుత్వం రేషన్ కార్డు సేవలను మరింత సులభతరం చేసింది. ఇక నుంచి మీ సేవ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనే రేషన్ కార్డు సేవలు పొందే అవకాశం కల్పించింది. కొత్త కార్డు కోసం దరఖాస్తు, సభ్యుల చేర్పు-తొలగింపు, వివరాల అప్‌డేట్, కార్డు విభజన, ఆధార్ లింకింగ్, డూప్లికేట్ కార్డు వంటి మొత్తం 9 రకాల సేవలను సులభంగా పొందవచ్చు.ఈ ఆన్‌లైన్ విధానం వల్ల ఇకపై సచివాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. సమయం ఆదా అవుతుంది.

## మాజీ మంత్రి కావూరి మృతికి సంతాప సభలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.



**ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు.**

మాజీ కేంద్రమంత్రి, మాజీ ఏలూరు ఎంపీ శ్రీ కావూరి సాంబశివరావు సంస్మరణ సభా కార్యక్రమంలో హైదరాబాద్లో జరగగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్గీయ కావూరి సాంబశివరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ రాజకీయ నాయకులుగా స్వర్గీయ కావూరి సాంబశివరావు ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కావూరు తో ఉన్న సత్సంబంధ విషయాలు ఏలూరు మంత్రిగా పనిచేసిన సమయంలో జరిగిన పలు అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు.

## ఎమ్మార్వో ఆర్డర్లకు తూట్లు...

**పెందుర్తి నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలకు బలంగా మద్దతు!**

**అక్రమ నిర్మాణం ఆపిన అధికారులు...**

**అదే నిర్మాణానికి అక్రమంగా రోడ్డు వేస్తూ వివాదం**

**ప్రజా భూమి ప్రతినిధి:-అనకాపల్లి**

పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని మంత్రిపాలెం కాలనీ (సర్వే నంబరు 268, వార్డు నంబరు 85)లో అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది. ఎమ్మార్వో అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా పనులు కొనసాగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు అక్రమ నిర్మాణం అని గుర్తించి పనులు ఆపివేసిన అదే ప్రదేశానికి, ఇప్పుడు ఎలాంటి లీగల్ అనుమతులు లేకుండా జెసిబి యంత్రాలతో రోడ్డు లెవెలింగ్ పనులు చేపట్టడం మరింత వివాదాస్పదంగా మారింది. "నిర్మాణం అక్రమమైతే, దానికి రోడ్డు ఎలా వేస్తున్నారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ అక్రమ నిర్మాణాలకు పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అండదండలు ఉన్నాయని నిర్మాణదారులు బహిరంగంగా చెప్పుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే రోడ్లు శాంక్షన్ అయ్యాయని పేర్కొంటూ ఎలాంటి భయమూ లేకుండా పనులు కొనసాగిస్తున్నారని సమాచారం.అయితే, లీగల్‌గా వేయాల్సిన రోడ్లు మాత్రం పట్టించుకోకుండా, అక్రమ నిర్మాణాలకు మాత్రం ప్రత్యేకంగా రోడ్లు వేయడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, అక్రమ నిర్మాణాలను పూర్తిగా నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు

**నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**ప్రజా భూమి ప్రతినిది,విజయవాడ**



విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 వార్డులలో వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని కమిషనర్ ధ్యానచంద్ర శనివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల సమస్యల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రతి వార్డుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఒక కమిటీలో నలుగురు సభ్యులు ఉంటారని, శానిటరీ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన జంతు ప్రేమికులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నగర పౌరులు, అలా ఈ నలుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి వార్డులో నలుగురితో కూడిన ఈ కమిటీ వీధి కుక్కల సమస్యల నియంత్రణ కు పని చేస్తుందని అన్నారు. ఆ వార్డులో వీధి కుక్కలకు సంబంధించిన సమస్యలను ఈ కమిటీలు పరిష్కరించేటట్టు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.నగర ప్రజలు వీధి కుక్కల సంబంధిత ఎటువంటి సమస్యలైనా ఈ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని , ఈ కమిటీ సభ్యులు ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని కమిషనర్ అన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా తాళ్లమూడిలో సర్వమత సమ్మేళనం.

**ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు.**



ఏలూరు జిల్లా పెదపాడు మండలంలో గ్రామములో సర్వ మత సమ్మేళనానికి వేదికైన తాళ్లమూడి గ్రామ ముస్లిం సోదరులకు అపూర్వ రీతిలో రంజాన్ శుభాకాంక్షలు తెలియ చేసిన పెదపాడు ఎస్ఐ ఆర్, శ్రీను.మత సామరస్యానికి, సోదర భావానికి పెదపాడు పోలీసులు సరికొత్త నిర్వచనం ఇచ్చారు. సర్వమత సమ్మేళనం అనే గొప్ప నినాదంతో, పెదపాడు ఎస్ఐ ఆర్.శ్రీను ఆధ్వర్యంలో తాళ్ల మూడి ఈద్గా వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.పవిత్ర రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను పురస్కరించుకుని, తాళ్ల మూడి గ్రామములో ఉన్న ఈద్గా వద్ద ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులకు పెదపాడు పోలీసులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవలం పోలీసులు మాత్రమే కాకుండా, స్థానిక హిందూ మరియు క్రైస్తవ మత పెద్దలు, సోదరులు కలిసి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలపడం విశేషం. ఎస్ఐ శ్రీను మాట్లాడుతూ భారతదేశం విభి న్నత్వం లో ఏకత్వానికి ప్రతీక. అన్ని మతాల సారాంశం శాంతి, ప్రేమే. సర్వ మత సమ్మేళనం ద్వారా సమాజంలో శాంతిభద్రతలను కాపాడటమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడమే మా లక్ష్యం. తాళ్లమూడి లో నేడు కనిపిస్తున్న ఈ సోదరభావం అందరికీ ఆదర్శం అభివర్ణించారు.మతపరమైన విద్వేషాలకు తావు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం. పండుగ వేళ అన్ని వర్గాల ప్రజల మధ్య సత్సం బంధాలను పటిష్టం చచేయడంన శాంతియుత వాతా వరణం లో పండుగలు జరుపు కునేలా ప్రజలను ప్రోత్స హించడంమే ముఖ్య ఉద్దేశమని పెదపాడు ఎస్ఐ ఆర్. శ్రీను తెలిపారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపిన బడేటి చంటి



ప్రజాభూమి ఏలూరు.ప్రజలందరికీ మంచి జరగాలనే అత్యున్నత ఆశయంతో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఇదేరీతిలో ఎల్లప్పుడు హిందూ, ముస్లింలు అన్నదమ్ముల భావనతో కలిసికట్టుగా మరింత ముందుకు పయనించాలని ఆకాంక్షించారు.ఏలూరు పాత బస్టాండ్ సమీపంలోని కర్బలా మైదానంలో అంజుమన్ ఏ ముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలందరికీ మంచి జరగాలనే అత్యున్నత ఆశయంతో ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నిర్వహించడం ఎంతో గొప్పవిషయమన్నారు. పేదవానికి సాయం చేయాలనే సిద్ధంతాన్ని రంజాన్ బోధిస్తుందని గుర్తుచేశారు. ఇదేక్రమంలో హిందూ, ముస్లింలు సోదరభావనతో కలిసికట్టుగా మరింత ముందుకు పయనించాలని ఆయన ఆకాంక్షించారు. గత 15 ఏళ్ల నుంచి తాను ఇక్కడ జరిగే రంజాన్ వేడుకలలో పాల్గొంటున్నానని తెలిపారు.అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు షైన్షా,జావెద్, ఆరిఫ్,అహ్మద్, జానీ, పాషి, యాసిన్, ఇక్బాల్ , వివిధ హోదాలలో ఉన్న ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి ని పరామర్శించిన బడేటి చంటి

**ప్రజాభూమి ఏలూరు.**



శనివారం నాడు స్థానిక 7వ డివిజన్ పిల్లంగోళ్ల శ్రీ లక్ష్మీ భర్త ఈడుపుగంటి నవరాజు ఇటీవల అనారోగ్య కారణంగా స్వర్గస్తులు అయిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం,సెక్రటరీ రెడ్డి నాగరాజు,కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెద్దబాబు,స్థానిక డివిజన్ నాయకులు కునుకు పద్మ ఉన్నారు.

## క్రమశిక్షణ--ధార్మిక చింతనల సమ్మేళనం రంజాన్

**ప్రజాభూమి ప్రతినిధి,ఆగిరిపల్లి:**



నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిననంతరం ఆగిరిపల్లి మండలంలోని ముస్లిం సోదరులు శనివారం ఈదుల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటైన రంజాన్, ఆత్మ నియంత్రణ, సహనం, దయ, దాన ధర్మాల ప్రాధాన్యతను తెలియజేసే పర్వదినంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ పండుగ సోదరభావం, సమానత్వం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది.ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా ముస్లింలు ఉదయం తమ సమీప మసీదులకు చేరుకుని సామూహిక ప్రార్థనలు నిర్వహించుకొని మత పెద్దలు ఉపదేశించిన ప్రబోధనలు విన్నారు. మండలంలోని మక్కా మసీదు (జండా చెట్టు సెంటర్), జామియా మసీదు (విజయవాడ రోడ్), శోభనాపురం గ్రామంలోని బిలాల్ మసీదు, ఈదర, నెక్కలం గొల్లగూడెం, ఎం సురవరం గ్రామాల మసీదులను సుందరంగా అలంకరించి ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించి పరస్పరం ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.పండుగ సందర్భంగా పెద్దలు చిన్నవారికి ఆశీర్వాదాలు అందించగా, ముస్లిం సోదరులు దానధర్మాలు నిర్వహిస్తూ సమాజంలో ఐక్యత, సహకార భావాలను మరింత బలపరిచారు.

## ప్లీనరీ సమావేశంలో పాత్రికేయుల పింఛన్ కోసం ముఖ్యమంత్రి కి నివేదిస్తాం

**ఐజేయూ ప్రధాన కార్యదర్శి సోమసుందరం**

**ప్రజాభూమి ప్రతి నిధి పాలకొల్లు**




విజయవాడలో ఈనెల 28న జరిగే పాత్రికేయుల ప్లీనరీ సమావేశంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పాత్రికేయుల పింఛన్ల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నేరుగా నివేదిస్తామని ఐజేయూ ప్రధాన కార్యదర్శి డి సోమసుందరం స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో గుమ్మలూరి ఉదయభాస్కరరావు అధ్యక్షతన శనివారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో సోమ సుందరం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు నెలకు రూ.15000 పింఛన్లు ఇస్తున్నారని, ఆ పథకాన్ని ఏపీలో కూడా అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరుతామని తెలిపారు. ఇంకా జర్నలిస్టులకు అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు, హెల్త్ ఇన్సూరెన్స్, సౌకర్యాలు కల్పన పట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఓ జిల్లాలో 400 పైబడి అక్రిడేషన్లు కార్డులు ఇస్తే పశ్చిమగోదావరి జిల్లాలో మాత్రం డిపిఆర్ఓ కార్యాలయంలో ఓ ఉద్యోగి మోకాళ్ల అడ్డం పెట్టడంతో కనీసం 250 మందికి కూడా అక్రిడేషన్లు రాలేదని ఈ సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్లీనరీ సమావేశానికి పశ్చిమగోదావరి జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు హాజరై విజయవంతం చేయాలని సోమ సుందరం కోరారు. సమావేశంలో ఎం శ్రీనివాస్, గజపతి వర ప్రసాద్, గిరిజాపతి,కాగిత సూర్యనారాయణ, తోట రాంబాబు, శ్రీనివాస్, పిటి వెంకటేశ్వరరావు, కాపిశెట్టి గోపాలరావు, గోపరాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయండి.

**ఐ.ఎఫ్. టి.యు పిలుపు.**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా**



కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 23వ తేదీన జరుగుతున్న ఛలో విజయవాడ ప్రదర్శన,మహా ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు ఏలూరు నగర అధ్యక్షులు బి. సోమయ్య పిలుపునిచ్చారు. స్థానిక పట్టణ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేటి ఉదయం పాత బస్టాండ్ వద్ద గల యూనియన్ ఆఫీసులో హమాలీ కార్మికులతో కలిసి ఛలో విజయవాడ కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక సమస్యలు పరిష్కరిస్తారని ఎంతో ఆశతో ఎదురు చూశారని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే లాగా ఉన్నాయన్నారు. ప్రధానంగా అసంఘటితరంగ కార్మికులైన హమాలీ, జట్టు, ముఠా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలు చేయబూనుకున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లు అమలైతే కార్మిక వర్గ పరిస్థితి మరింత దిగజారి బానిసలుగా మారిపోతారని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం, లేబర్ కోడ్ల రద్దు కోసం ఈ నెల 23వ తేదీన సోమవారం రోజు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు, హమాలి,జట్టు కార్మికులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు డి.వీరి నాయుడు అధ్యక్షత వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నారాయణ, నూకరాజు, ధర్మా,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నాడు వైసీపీలో విధ్వంసం.. నేడు సంక్షేమం, అభివృద్ధి

**- మంత్రి రామానాయుడు.**

**రూ. 3.48 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**

**ప్రజాభూమి ప్రతి నిధి , పాలకొల్లు**



గత వైసిపి పాలన ధ్వంసం, విధ్వంసంతో మొదలైతే నేడు కూటమి ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్ సొమ్ము పెంపు సంక్షేమంతో మొదలైందని రాష్ట్ర జలవనూర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం లో ఇరిగేషన్, ఎంపీ, జడ్పీ నిధులు రూ 3.48 కోట్లతో చింతదిబ్బ, కాంబోట్లపాలెం , గుంపర్రు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ గంట శ్రీ పద్మ, కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల్లో గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలన నిరంకుశత్వం, రాక్షస, అరాచక, వేధింపులు కక్షలు, కేసులతో సాగిందన్నారు. ప్రజల స్వేచ్ఛగా నవ్వుకునేందుకు, మాట్లాడుకునే పరిస్థితి లేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లో కలయికతో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. 2029 ఎన్నికల్లో అధికారంలోకి రావాలని చూస్తున్న వైసిపి అభివృద్ధి సంక్షేమాన్ని మరింత ఎక్కువ చేస్తామని చెప్పడం లేదని, గొడ్డలి పట్టుకొని రఫా రఫా అంటూ పొట్టేలు తలలు నరికినట్టు అందరి తలలు నరుకుతామని బహిరంగంగా చెబుతున్నారని, అటువంటి రాక్షసత్వ వైసీపీ గురించి ఆలోచన చేయాలన్నారు.ప్రతి ఒక్కరి ఓటు అభివృద్ధి వైపు ఉండాలి గాని, విధ్వంసం వైపు కాదన్నారు.కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పనిచేసే మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు.రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమలు క్యూ కడుతుంటే జగన్ ఓర్వలేకపోతున్నాడు.రాష్ట్రంలో విధ్వంశం సృష్టించి, అభివృద్ధి జరుగకుండా అడ్డుకునే ప్రయత్నం పేటిఎం బ్యాచ్ చేస్తుందన్నారు.5 ఏళ్ళలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే, సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు నెరవేరుస్తున్నారన్నారు.నాయకులు దేగల సత్యనారాయణ, మామిడి శెట్టి పెద్దిరాజు, కడలి గోపి, వీరాజీ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి వాకర్స్ క్లబ్ సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**



ఎలమంచిలి మండలం కాంభోట్లపాలెం గ్రామానికి చెందిన ఒంటరి వృద్ధురాలు చామంతకుర్తి సత్యవతి ఇటీవల ప్రమాదానికి గురయింది. సంరక్షణ నిమిత్తం ఎవరూ లేని పరిస్థితిలో ఇంటికి దగ్గర వాళ్ళ సాయంతో ఆపరేషన్ అనంతరం ఇంటికి చేరింది. కొందరు ఉపాధ్యాయులు ఆమె దుస్థితిని వాకర్స్ క్లబ్ పాలకొల్లు దృష్టికి తీసుకురావడంతో శనివారం క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు సభ్యులతో కలిసి ఆమె ఇంటికి వెళ్ళి 4 వేల రూపాయల నిత్యావసరాలతో పాటు 4 వేల రూపాయల నగదును కూడా ఆమెకు అందించి అవసరమైన మందుల సాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యాయులు బొలిశెట్టి హనుమంతరావు, అప్పారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గాలో పార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పార్థసారధి

**ప్రజా భూమి ప్రతినిధి -- నూజివీడు,**



ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని ఈద్గాలో మంత్రి కొలుసు పార్థసారథి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక పార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేద ముస్లింలకు దానధర్మాలు చేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముందుగానే సుమారు రూ.15 లక్షలతో 1500 మందికి నూతన వస్త్రాలను అందజేసినట్లు తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, హజ్ యాత్రకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. వచ్చే బక్రీద్ నాటికి ఈద్గాను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఐ**

**వేలేరుపాడు మండలంలో సిపిఐ మండల బృందం పర్యటన**

**ప్రజాభూమిప్రతినిధి, వేలేరుపాడు**



మండలంలో అకాల వర్షం కారణంగా తడిసిన మిర్చి, మొక్కజొన్న, వేరుశనగ, పుల్ల సెనగ , కంది తదితర పంటలను ప్రభుత్వం మద్దతు ధరకి కొనుగోలు చేసి ఆదుకోవాలని సిపిఐ మండల కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది.శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలంలో తడిసిన మిర్చి, మొక్కజొన్న, వేరుశనగ, పుల్ల శనగ, కంది తదితర పంటలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ,అకాల వర్షం కారణంగా తడిసిన మిర్చి మొక్కజొన్న తదితర పంటలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులని ఆదుకోవాలని, ఆరుగాలం కష్టపడి అనేక ఇబ్బందులు పడి అప్పులు చేసి పండించిన పంట, తీరా చేతికి వచ్చే నాటికి, ఈ అకాల వర్షం కారణంగా చాలామంది రైతుల కలాల్లో మిర్చి మొక్కజొన్న వేరు చనగ పుల్ల శనగా కంది పంటలు తడిసిపోయాయని, లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే నష్టపోయినటువంటి పంటలను అంచనా వేసి ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి రైతులని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మడివి కామయ్య, మేడ శ్రీనివాసరావు, ఏపీ జిఎస్ మండల కార్యదర్శి బంధం అర్జున్ ,మండల కార్యదర్శి బంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

**ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు.**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని దెందులూరు నియోజకవర్గ పరిధిలో పేద ముస్లిం కుటుంబాలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రంజాన్ ప్రత్యేక తోఫాను అందించి పండగ శుభాకాంక్షలుతెలిపారు.మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ముస్లిం మత పెద్దలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

-- ఎస్పీ రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి, కొత్తపేట.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని రావులపాలెం రూరల్ సీఐ సి హెచ్. విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము ఆధ్వర్యంలో పోలీసులు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న సుమారు 50 మంది వాహనదారులను గుర్తించి, వెంటనే హెల్మెట్లు రప్పించి అక్కడికక్కడే కొనుగోలు చేయించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నూతన చట్టాల ప్రకారం హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మీ కోసం ఇంటి వద్ద భార్య, పిల్లలు, తల్లిదండ్రులు ఎదురుచూస్తుంటారు అనే భావనతో బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సీఐ విద్యాసాగర్, ఎస్ఐ రాము వాహనదారులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.

## నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు జాబ్ క్యాలెండర్

వాసంశెట్టి సుభాష్, కార్మికశాఖ మంత్రి

ఆడిన మాట తప్పగూడదు -అంటే దాన్ని తుచ-తప్పకపాటించడం.వాగ్దానం ఎప్పుడు మరువకూడదు.తానూ అన్న మాటకు కట్టుబడి సత్యంతో,బ్రతకడం ,అభిమాన ధనులైన వారికి ఉత్తమ మార్గం. ఆ మార్గంలోనే నడుస్తున్నారు ఐ.టీ శాఖమంత్రి నారా లోకేష్ .

మాట మీద నిలబడే వారికి ఇంట బయట గౌరవ మర్యాద లుంటాయి.అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారు.జాబ్ క్యాలెండర్ విషయంలో ఇచ్చిన హామీని అమలు చేయడంక కూటమి ప్రభుత్వానికే సాధ్యమని మరోసారి నారా లోకేష్ రుజువు చేశారు.ఆడిన మాట తప్పినా వారికి ఏ ఉన్నత స్థానం లో వున్నా గౌరవం వుండదు సరికదా వారి నెవరు నమ్మరు. సొంత మనుషులు కూడా వారిని చులకనగా చూస్తారు.సమాజం వారిని వెలి వేస్తుందనడానికి గత వైసీపీ సర్కారే తార్కాణం. గడిచిన అయిదేళ్ళలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడ భర్తీ చేయకుండా వంచించిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి నిరుద్యోగులు కర్రు కాల్చి వాతపెట్టారు.తెలుగు నూతన సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీని నెరవేర్చింది. ఈ ఏడాది అంటే 2026 కు సంబంధించిన జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసింది.ఇప్పటికే కూటమి ప్రభుత్వ ఏర్పాటుతర్వాత మెగా డిఎస్సి నిర్వహించింది... ఇందులో 16 వేలకు పైగా టీచర్ పోస్టులను భర్తీ చేశారు. ఈ సమయంలోనే ఉద్యోగాలు రాని యువతీయువకులకు ప్రభుత్వం భరోసా ఇచ్చింది. త్వరలోనే మరో డిఎస్సి నిర్వహిస్తామని... ప్రిపరేషన్ కొనసాగించాలని సూచించింది. చెప్పినట్లుగ్గనే కేవలం విద్యాశాఖలోనే నాలుగు వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సిద్దమయ్యింది.ఇక పోలీస్ శాఖలో కూడా గతేడాది భారీగానే ఉద్యోగాల భర్తీ జరిగింది. కేవలం ఇంటర్మీడియట్ అర్హతతోనే 6000 పైగా కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీని పూర్తిచేసింది.. ఇప్పుడు మరోసారి హోంశాఖలో ఉద్యోగాల భర్తీకి సిద్దమయ్యింది. హోంశాఖలో 2778 పోస్టులను భర్తీ చేయనున్నట్లు జాబ్ క్యాలెండర్ లో పేర్కొన్నారు.. ఇందులో కానిస్టేబుల్ తో పాటు ఎస్సై ఉద్యోగాలు కూడా ఉండే అవకాశాలున్నాయి. కాబట్టి పోలీస్ ఉద్యోగాలకు సన్నద్దమయ్యే యువత పట్టుదలతో శ్రమిస్తే ఉద్యోగం సాధించడం ఖాయం.నిరుద్యోగుల కల సాకారం కాబోతోందనడానికి జాబ్ క్యాలెండర్ నిదర్శనమని చెప్పాలి..20 నెలల కాలంలో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు కూటమి ప్రభుత్వం ఇచ్చింది.ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకి ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినప్పుడు యువత కళ్లలో ఆనందం వర్ణించలేం.ఈ ఏడాది ఇచ్చే నోటిఫికేషన్ల ద్వారా 10,060 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నారంటే నిరుద్యోగ యువత కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను మంత్రి నారా లోకేష్ నెరవేరుస్తున్నారు..యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, పారదర్శకమైన రీతిలో మొత్తం 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భరోసానిస్తున్న లోకేష్ విజన్ నిరుద్యోగుల సమస్యలను నేరుగా వింటూ, వారి అర్హతలకు తగ్గట్టుగా అవకాశాలు కల్పించడంలో నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గత ప్రభుత్వం హయాంలో నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయడమే కాకుండా, ఇప్పుడు భారీ స్థాయిలో ఉద్యోగ ప్రకటనలు చేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమనే చెప్పడంలో సందేహమే లేదు. ఒకవైపు ఐటీ హబ్‌ల ఏర్పాటు, మరోవైపు ప్రభుత్వ కొలువుల జాతరతో ఏపీ యువతకు లోకేష్ ఒక నిజమైన ఆశాకిరణంగా మారుతున్నారు. జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వం విధానమనేది జాబ్ క్యాలెండర్ ద్వారా స్పష్టమవుతున్నది.కూటమి ప్రభుత్వ 21 నెలల పాలనలో ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో 6 లక్షల పై చిలుకు ఉద్యోగ ఉపాధి కల్పన జరిగిదంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి, మంత్రి నారా లోకేష్ పట్టుదలవల్లే సాధ్యమైంది.ఇచ్చిన మాటకు కట్టుబడే తత్వం నారా లోకేష్ దైతే అందరిని వంచించే నైజం వై ఎస్ జగన్ రెడ్డిది. ఈ ఇరువురిని గమనిస్తే "నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. యువగళంలో తాను ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చేందుకు మంత్రి నారా లోకేష్ కంకణ బద్దులై పని చేస్తున్నారు. అయితే 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన మరుక్షణం తుంగలోకి తొక్కారు.ఉద్యోగాల విప్లవం తీసుకు వస్తామంటూ ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీని అధికార పగ్గాలు చేపట్టాక గాలికొదిలేశారు. నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టారు. అప్పట్లో రాష్ట్రంలో ఉన్న 2,30,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని నిరుద్యోగుల్లో ఆశలు రేకెత్తించారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ ఊసే మరచిపోయారు. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. అధికారంలో ఉన్న అయిదేళ్ళు ఈ విషయాన్ని పక్కకు పెట్టిన ఘనత జగన్ రెడ్డిదే.

అయితే ప్రతిపక్ష నేతగా నారా లోకేష్ నిర్వహించిన యువగళం పాద యాత్ర సందర్భంగా ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. ఆ హామీని నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం అంటే చంద్రబాబు నాయుడి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమనే చెప్పాలి.జాబ్ క్యాలెండర్ విడుదలచేసి ఇచ్చిన మాటకు కట్టుబడిన నిరుద్యోగుల ఆశాకిరణం నారాలోకేష్ హ్యాట్సాఫ్

## లోకేష్‌ను చూసి ఎమ్మెల్యేలు నేర్చుకోలేరా?

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అనుసరిస్తున్న సరికొత్త పనితీరు ఇప్పుడు అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సామాన్య ప్రజల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ఎటువంటి హంగామా లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆయన చేస్తున్న ఆకస్మిక తనిఖీలు చేస్తూ ...క్షేత్ర స్థాయి వాస్తవాలు తెలుసుకుంటున్నారు.నిజమైన నాయకత్వం -- ఆకస్మిక తనిఖీలతో అట్టడుగున మార్పు తీసుకువచ్చేలా ఉంది.సాధారణంగా ఒక మంత్రి పర్యటన అంటే భారీ కాన్వాయ్, అధికారుల హడావిడి, రోడ్ల క్లీనింగ్ వంటి హంగామా కనిపిస్తుంది. కానీ నారా లోకేష్ ఈ సంప్రదాయానికి భిన్నంగా వెళ్తున్నారు. మైలవరం స్కూల్ సందర్శన దీనికి సాక్ష్యం. ముందస్తు సమాచారం లేకుండా వెళ్లడం వల్ల క్షేత్రస్థాయిలో అసలు వాస్తవాలు బయటపడుతున్నాయి. అధికారులు సిద్ధం చేసిన అన్నీ బాగున్నాయి అనే రిపోర్టుల కంటే, ప్రజలు నేరుగా చెప్పే సమస్యలే మేలని ఆయన నమ్ముతున్నారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు క్షేత్రస్థాయి యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని పెంచుతాయి.కేవలం మంత్రులే కాకుండా ప్రతి ఎమ్మెల్యే నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి భోజనం చేయడం, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల కష్టాలను స్వయంగా చూడటం అత్యవసరం. ఏసీ గదుల్లో కూర్చుని ఇచ్చే ఆదేశాల కంటే, ఆసుపత్రి బెడ్‌ల పరిస్థితిని, స్కూల్ భోజన నాణ్యతను స్వయంగా పరీక్షించినప్పుడే వ్యవస్థలో లోపాలు అర్థమవుతాయి. ప్రజలతో మమేకమైనప్పుడే నాయకుడికి సమాజంపై సరైన అవగాహన ఏర్పడుతుంది. ఇది కేవలం ఒక ఫోటో షూట్ లాగా కాకుండా, ఒక నిరంతర ప్రక్రియగా మారాల్సిన అవసరం కనిపిస్తోంది.రాజకీయ నాయకులకు చుట్టూ ఉండే భజన బృందాల వల్ల ఒక్కోసారి బయటి ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే, ముఖ్యనేతలు తమ క్యాడర్‌తో, క్షేత్రస్థాయి కార్యకర్తలతో ఎటువంటి ఆర్భాటం లేకుండా ఏకాంతంగా మాట్లాడటం చాలా ముఖ్యం. కార్యకర్తలు నేరుగా తమ మనసులోని మాటను, ప్రజల అభిప్రాయాలను నిర్భయంగా చెప్పగలిగినప్పుడే నాయకుడికి అసలైన ఫీడ్ బ్యాక్ అందుతుంది. లోకేష్ తన పర్యటనల్లో కార్యకర్తలకు సమయం కేటాయిస్తూ, వారి కష్టసుఖాలు వినడం ద్వారా పార్టీ మూలాలను పటిష్టం చేస్తున్నారు.ఈ కొత్త తరహా రాజకీయాలు రాష్ట్రంలో ఒక పాజిటివ్ ట్రెండ్‌ను సృష్టిస్తున్నాయి. నాయకుడు స్వయంగా క్షేత్రస్థాయికి వస్తున్నాడన్న భయం అధికారుల్లో ఉంటేనే పనులు వేగంగా జరుగుతాయి. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా? ఎక్కడ అవినీతి జరుగుతోంది? అనే విషయాలు ఇలాంటి పర్యటనల ద్వారానే వెలుగులోకి వస్తాయి. లోకేష్ బాటలోనే ఇతర ప్రజాప్రతినిధులు కూడా నడిస్తే, పాలనలో పారదర్శకత పెరిగి, ప్రజలకు ప్రభుత్వంపై మరింత నమ్మకం కలిగే అవకాశం ఉంది. ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.

## హెల్మెట్ లేని బైక్ ప్రయాణం ప్రమాదకరం

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



హెల్మెట్ తో గల బైక్ డ్రైవింగ్ మనిషి ప్రాణానికి భరోసా అని, హెల్మెట్ లేకుండా మోటార్ వెహికల్ పై ప్రయాణం చెస్తే కోరి ప్రమాదం తెచ్చుకున్నట్లే అని తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. శనివారం తాళ్లపూడి బస్టాండ్ సెంటర్ లో హెల్మెట్ లేని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, కేసు వ్రాయటం లేదా మొదటి తప్పుగా భావించి హెల్మెట్ ను అక్కడక్కడే కొత్త హెల్మెట్ కొనిపించే పంపించారు. ఇక పై తాళ్లపూడి లో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహన దారులు ప్రయనిస్తే కేసులు తప్పని సరిగా నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## బహుజన నేత పొలమూరి మోహన్ కు"ఘన సన్మానం

ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలంలోని శనివారం మాత రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో బహుజన నేత పొలమూరి మోహన్ కి ఘనంగా సన్మానం నిర్వహించారు,సమాజంలో అన్ని వర్గాలకు అండగా ఉంటూ.నిత్యం ప్రజా సమస్యల పైన పోరాడుతున్న బహుజన నేత మోహన్ ని మాత రమాబాయి సంఘం అధ్యక్షురాలు మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మోనేటరింగ్ కమిటీ సభ్యులు పుణ్య మంతుల రజిని ఈ సందర్భంగా అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పుణ్య మంతుల రజిని, ఉప్పలగుప్తం ఎంపీటీసీ సభ్యురాలు తాళ్ల లక్ష్మి నరసాయమ్మ , పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, దళిత నాయకులు ముత్తాబత్తుల శ్రీనివాసరావు, కుంచే ప్రవీణ్, కొండేపూడి రవి,అయ్యప్ప మహిళా కార్యకర్తలు ఈ వేడుకలో పాల్గొన్నారు,

## మీసేవ ,సిఎస్సి డిజిటల్ సేవలను ప్రారంభించిన మంత్రి సుభాష్

ప్రజా భూమ ప్రతినిధి, రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో డిజిటల్ సేవలు మీసేవ కేంద్రాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా సాధికారికత లక్ష్యంగా ఈ డిజిటల్ సేవలను(డిజి -లక్ష్మి) పేరుతో ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సిటిజన్ సర్వీస్ సెంటర్లు గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా అందించే ముఖ్య కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు, విద్యాసంస్థల సేవలను ప్రజలకు చేరవేసే ఐటి ఆధారిత సేవా కేంద్రాలుగా ఇవి ఉపయోగ పడతాయని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు డిజిటల్, ఆర్థిక సేవలను అందించి, స్వయం ఉపాధి అవకాశాలను పెంచడంలో సిఎస్ సిలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.ఈ సెంటర్ ద్వారా ప్రధానమంత్రి వెల్ఫేర్ పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, జనన, మరణ ధృవపత్రాలు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డు సేవలు, డ్రైవింగ్ లైసెన్స్, రైల్వే టికెట్లు, విమాన టికెట్లు, ఆరోగ్య సేవలు వంటి 256 రకాల సేవలను ఒకే చోట ప్రజలు పొందవచ్చని తెలిపారు.అలాగే ఆసక్తి ఉన్న మహిళలకు డిజిటల్ సేవలపై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందే అవకాశాలు కల్పించడంతో పాటు, మహిళా సాధికారికతకు మెప్మా ద్వారా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి సుభాష్ తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేసేలా పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో ఈ షాపు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకురాలు అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, మీసేవ నిర్వాహకురాలు రామిశెట్టి అనూష, గడి గోవిందు, కట్ట నాగేశ్వరరావు, చింతాకుల వీర ప్రకాష్, రెడ్డి సురేష్, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరమణ కుటుంబానికి మంత్రి సుభాష్ రూ. 50 వేలు ఆర్థిక సహాయం

### టిడిపి పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడిని కోల్పోయాం.
### సంతాప సభలో ఘన నివాళులు అర్పించిన వాసంశెట్టి సత్యం.
### వెంకటరమణ స్మరణ సభలో వాసంశెట్టి సత్యం భావోద్వేగం.
### కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.



నిబద్ధత, నిస్వార్థ సేవలకు మారుపేరుగా స్వర్గీయ టేకుమూడి వెంకటరమణ తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబానికి టిడిపి పార్టీ, మంత్రి సుభాష్ ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఇటీవల కాలం చేసిన వేగాయమ్మపేట గ్రామ టిడిపి అధ్యక్షుడు టేకుమూడి వెంకటరమణ సంతాప సభలో వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ లు పాల్గొన్నారు. కీర్తిశేషులు టేకుమూడి వెంకటరమణ అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. స్వర్గీయ టేకుమూడి వెంకటరమణ తెలుగుదేశం పార్టీ కుటుంబంలో నిబద్ధతతో పనిచేసిన ఒక నిజమైన కుటుంబ సభ్యుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎంతో ధైర్యంగా, ఉత్సాహంగా పార్టీ కోసం నిలబడి సేవలు అందించిన వ్యక్తి వెంకటరమణ అని కొనియాడారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, సేవాభావం అందరికీ ఆదర్శమని తెలిపారు.వెంకటరమణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా కల్పించారు. అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాగా మంత్రి సుభాష్ ఇచ్చిన



రూ.50,000 చెక్కును వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా వెంకటరమణ భార్య పిల్లలకు అందజేశారు. పిల్లల చదువులు, కుటుంబ ఆరోగ్యం కోసం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ వేగాయమ్మపేట గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీకి బలమైన కార్యకర్తగా పనిచేసిన టేకుమూడి వెంకటరమణ మన మధ్య లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. గత ప్రభుత్వశీలో ఎన్నో వేధింపులు, కేసులు ఎదుర్కొని కూడా పార్టీ కోసం నిలబడ్డ గొప్ప వ్యక్తి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ కంచుమర్తి బాబురావు, పి భద్రరావు, జానకి రామయ్య, గ్రామ పెద్దలు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కార గ్రహీతకు ఎమ్మెల్యే అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి, కొత్తపేట.



కోనసీమ ప్రాంతం కళలకు, సంప్రదాయాలకు నిలయంగా నిలుస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రదానం చేసిన పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని అందుకున్న రావులపాలెంకు చెందిన కళాకారుడు వీర్నాల రమణబాబు శనివారం వాడపాలెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిశారు. పగటి వేషాల విభాగంలో తన విశిష్ట కృషికి గాను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నట్లు రమణబాబు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆయనను అభినందించి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో పురస్కారం అందుకోవడం గర్వకారణమని పేర్కొన్న ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వంలో కళాకారులకు తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని అన్నారు. కళలను ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయాల పరిరక్షణ సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఉబలంక--వెదిరేశ్వరం--రావులపాడు గ్రామాల్లో ఇంటిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.



గ్రామాల అభివృద్ధికి ఆదాయ వనరులు కీలకమని భావిస్తూ ఇంటిపన్ను వసూళ్లను వేగవంతం చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం ఊబలంక, వెదిరేశ్వరం, రావులపాడు గ్రామాలను ఎంపీడీఓ సందర్శించి ఇంటిపన్ను వసూళ్ల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పన్నుల వసూళ్ల ప్రగతిని సమీక్షించిన ఎంపీడీఓ, సంబంధిత కార్యదర్శులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ట్యాక్సెస్, నాన్-ట్యాక్సెస్ పన్నులు ఈ నెలాఖరులోగా 100 శాతం వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుని కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్నుల వసూళ్లను మరింత వేగవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీఓ రాజేశ్వరరావు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓలు వీరేష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 23న కరిబండి డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మార్చి 23న తాళ్లపూడి కరిబండి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కరిబండి గనిరాజు తెలిపారు. తాళ్లపూడి పరిసర గ్రామ పట్టభద్రులు, నిరుద్యోగులు ఈ జాబ్ మేళాను ఉపయోగించుకోవాల్సిందిగా కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాధ స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎస్డిసి టీం సభ్యులు, వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన వారికి అదే రోజు అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ పి. మురళి తెలిపారు.

## ఘనంగా ఎస్ టి యు వనితా వికాసం 2026 వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రపాధ్యాయ సంఘం రాజమండ్రి కేంద్రంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వనితా వికాసం 2026 విజయవంతం అయ్యింది. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యి ఆట పాటలతో ఆహ్లాదంగా గడపడమే కాక విద్యారంగంలో ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లు ఎస్.టి.యూ మహిళా కార్యకర్తలు గా ఎదుర్కోవలసిన విధానాలు చర్చించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సాయి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా విచ్చేయగా తాళ్లపూడి మండలం నుండి పి.పద్మావతి, ఏ.వి.ఎల్ కాత్యాయిని, వరలక్ష్మి రాజ్యలక్ష్మి, మౌనిక, భవాని లతో పాటు మండల అధ్యక్షులు యు.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు హాజరయ్యారని ఎస్.టి.యూ తూర్పుగోదావరి జిల్లా మహిళా కార్యదర్శి జె.డి.సునీత తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణ రావు, ప్రధాన కార్యదర్శి జె. డేనియల్ బాబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.సి జాకబ్, సుజాత, శాంతి, శైలజ, జ్యోతి, పద్మ, మణి దీపిక, కల్పన తదితరులు హాజరైనారు.ద

## రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



రంజాన్ సందర్భం గా తాళ్లపూడి లోని మసీదు ఏ అభూ బకర్ నందు ప్రార్థనలు జరిపారు. ముస్లిం సోదరులు ఒకరి నొకరు ఆలింగనం చేసుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తకబీర్ చదువుతూ, ప్రక్కిలంకలో గల ఈద్గా వద్దకు వెళ్లి నమాజు ఆచరించారు. మసీదు ఇమామ్ అబ్దుల్ వాహిద్ అద్వర్యంలో ప్రార్థనలు చేపట్టారు. అధ్యక్షులు సర్దార్ అద్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం పేదలకు ఫిత్రా విధి దానం చేశారు.

## వేగేశ్వరపురం లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి సచివాలయం

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి



తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామం లో నూతనంగా నిర్మించిన సచివాలయం-1 కార్యాలయాన్ని ఆవిష్కరించారు. వైకాపా ప్రభుత్వ హయాం లో గ్రామ సచివాలయాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు అయ్యాయని గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు పేర్కొన్నారు. గతం లో ప్రారంభోత్సవం జరిగినప్పటికీ, పూర్తి స్థాయి లో పనులు పూర్తి చేసుకుని కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో తాళ్లపూడి మండలం వైస్సార్ పార్టీ కన్వీనర్ కొమ్మిరెడ్డి నారాయణ, వైస్సార్ సీపీ పార్టీ గ్రామ అధ్యక్షులు భగవాన్, మారిశెట్టి వెంకన్నబాబు, శీర్ల బ్రహ్మానందం, బత్తిన నాగు, పంచాయతీ మెంబెర్ తైలం ప్రసాద్, ఎంపిటిసి లక్ష్మణరావు, అశోక్, శూల పోసియ్య, డాక్టర్ బాబు, జోరిగే అన్నవరం,పోతురెడ్డి గన్నియ్య, తైలం ప్రసాద్ తదితరులు పాల్గొనగా, సచివాలయానికి గతం లో సేవలు అందించిన కార్యదర్శి డి.ఎస్.సి శ్రీనివాస్, నాగాంజనేయులు తడితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీ ఈద్గా ప్రార్థనలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శనివారం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఈద్గా వద్ద నిర్వహించిన రంజాన్ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి ముస్లిం మత పెద్దలు, మతవేత్తలు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముస్లిం మత పెద్దలు, సోదరులు, ఎంతో ఆప్యాయంగా



పలకరించారు. ప్రతి ముస్లిం సోదరుడు తమ కుటుంబ సభ్యులుగా, బంధువులుగా, మిత్రులతో కలిసి ఆనందంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని కోరుకున్నాను. అలాగే తమ పిల్లలను మంచి విద్యతో తీర్చిదిద్దుకుని సమాజంలో మంచి పేరు తెచ్చు కోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు రాష్ట్ర ముత్తువల్లిలా సంఘం అధ్యక్షులు అల్హాజ్ కే యం షకీల్ షఫీ, నదీమ్ అహ్మద్, మునీర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయులు పప్పూరు రామాచార్యులు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



విభిన్న రంగాల్లో విశేష సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధులు పప్పూరు రామాచార్యులు చిరస్మరణీయులు అని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర



ప్రసాద్ కొనియాడారు. పప్పూరు రామాచార్యులు స్మారక కమిటీ కన్వీనర్ హెచ్.నాగలింగయ్య ఆధ్వర్యంలో పప్పూరు రామాచార్యులు 54వ వర్ధంతి సందర్భంగా శనివారం అనంతపురము నగరంలోని స్థానిక జడ్జి బంగ్లా ఎదురుగా ఉన్న విగ్రహానికి అనంతపురము పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్, నగర ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న రాయలసీమ వాసుల్లో అగ్రగణ్యులుగా, సహకార, గ్రంథాలయ ఉద్యమనేతగా, అనంతపురము పురపాలక సంస్థ తొలి చైర్మన్‌గా, శ్రీబాగ్ ఒడంబడిక క్రియాశీలక సభ్యులుగా పప్పూరు రామాచార్యులు బహుముఖ సేవలందించి, అనంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో నేటి తరం అనంత అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పప్పూరు స్మారక కమిటీ సభ్యులు డా॥ ఏ.ఏ. నాగేంద్ర, తోట నాగరాజు, ఎస్.భాస్కర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కమ్మన్న, ఎల్.కె.పీ మాజీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, ఎస్.కె.యు మాజీ రిజిస్ట్రార్ ప్రొ॥ కె.సుధాకర్‌బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దన్న గౌడ్, ఇన్‌టాక్ జిల్లా కన్వీనర్ రామ్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పద్మశ్రీ, ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు మాధవ, మహాబోధి కృష్ణమూర్తి, ఎ.ఓబుళపతి, టి.వి.రెడ్డి, చంద్రశేఖర శాస్త్రి, డా॥ అంకె రామలింగమయ్య, పూలశెట్టి చలపతి, పుట్లూరు లక్ష్మన్న, శంకర కుళ్ళాయప్ప, రామశేషయ్య , మధురశ్రీ, బంధువుకు రాజా, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత శిబిరానికి యన్.యస్.పి.ఆర్ విద్యార్థిని

## -అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీ.యస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న గౌతమి జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రగతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గౌతమి ఈ నెల 23 నుంచి 29 వరకు మైసూర్ యూనివర్సిటీలో వారం రోజుల పాటు జరిగే కార్యక్రమానికి యస్. కే. యూనివర్సిటీ యన్.యస్.యస్ విభాగం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంటున్నదన్నారు. అనేక రాష్ట్రాలు పాల్గొనే జాతీయ శిబిరంలో ఆంధ్రప్రదేశ్ బృందం లోని పది మంది సభ్యులతో కలిసి రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలు, వికసిత్ భారత్, సామాజిక అంశాలపై చర్చా గోష్టి లు,సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరిస్తుందన్నారు. పట్టణానికి చెందిన నరేంద్ర కుమార్, సుమిత్ర దంపతుల కుమార్తె గౌతమి , కళాశాలలో జరిగే అనేక ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో దాదాపు సంవత్సర కాలంగా యన్.యస్.యస్ వాలంటీర్ గా చురుగ్గా పాల్గొంటున్నందున ఎస్.కే.యూ. ఎన్ఎస్ఎస్ విభాగం ఎంపిక చేశారన్నారు. కళాశాల యన్.యస్.యస్ వాలంటీర్ గా, జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికైన విద్యార్థినిని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేషులు, ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు డా. రవినాయక్ , కళావతి యన్.యస్.యస్ పి. ఓ. రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు, కార్యాలయ సిబ్బంది లక్ష్మి , విద్యార్థిని తల్లిదండ్రులు, సహచర విద్యార్థులు అభినందించారు.




# మానవత్వం మరిచిన కార్పొరేట్ విద్య

## -విద్యార్థుల భవిష్యత్తుపై భారమైన ఒత్తిడి -పండుగపూట ప్రత్యేకతలు - లెక్కచేయని విద్యాశాఖ ఆదేశాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో వెలుగులోకి వచ్చిన తాజా ఘటన మరోసారి కార్పొరేట్ విద్యాసంస్థల అసలు స్వరూపాన్ని బహిర్గతం చేసింది. పండుగల పూట కూడా విద్యార్థులకు విశ్రాంతి లేకుండా ప్రత్యేక తరగతులు నిర్వహించడం, అధికారుల ఆదేశాలను పట్టించుకోక పోవడం, ప్రశ్నించడానికి వచ్చిన పాత్రికేయులపై ఆగ్రహంగా ప్రవర్తించడం ఇవి అన్నీ కలిసి ఒక ప్రమాదకర ధోరణికి సంకేతాలుగా కనిపిస్తున్నాయి. విద్య అనేది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే ప్రక్రియ. అయితే నేటి పరిస్థితుల్లో అది కేవలం మార్కులు, ర్యాంకులు, ఫలితాల చుట్టూ తిరిగే వ్యాపారంగా మారిపోతోంది. "టాప్ ఫలితాలు" అనే లక్ష్యంతో కార్పొరేట్ సంస్థలు విద్యార్థులను యంత్రాల్లా మలుస్తున్నాయి. చదువు పేరుతో ఉదయం నుంచి రాత్రి వరకు ఒత్తిడి పెడుతూ, సెలవులు లేకుండా తరగతులు నిర్వహించడం సాధారణంగా మారింది. పండుగల పట్ల గౌరవం, కుటుంబంతో గడిపే సమయం ఇవి అన్నీ విద్యార్థుల జీవితాల నుంచి మాయమవుతున్నాయి. ఉగాది, రంజాన్ వంటి పండుగలు కేవలం సంప్రదాయాలకే కాదు,



భావోద్వేగాలకు కూడా ప్రతీకలు. అలాంటి రోజుల్లో కూడా తరగతులు పెట్టడం ద్వారా పిల్లలలో సామాజిక విలువలు, సాంస్కృతిక అవగాహన తగ్గిపోతోంది. విద్య అంటే కేవలం పుస్తకాల పరిమితి కాదు. అది జీవన విధానం నేర్పే సాధనం. ఆ బాటలో నడిపించాల్సిన సంస్థలే మార్గం తప్పుతున్నాయనేది బాధాకరం. ఇంకా ఆందోళన కలిగించే విషయం విద్యాశాఖ ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలను కూడా కొంతమంది నిర్వాహకులు లెక్కచేయకపోవడం. ఇది కేవలం నియమావళి ఉల్లంఘన మాత్రమే కాదు వ్యవస్థపైనే సవాల్ విసిరినట్టే. అధికారులు జోక్యం చేసుకున్నా, "మేమేం తప్పు చేయలేదు" అన్న ధోరణి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. పాత్రికేయులపై ప్రిన్సిపాల్ ఆగ్రహంగా ప్రవర్తించిన ఘటన మరింత గంభీరంగా తీసుకోవాల్సిన అంశం. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. ఆ బాధ్యతను అడ్డుకోవడం అంటే ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఇలాంటి అహంకార ధోరణులు పెరిగితే సమాజంలో బాధ్యతాయుత వ్యవస్థలు బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకం. మంచి మార్కుల కోసం పిల్లలపై అధిక ఒత్తిడి పెడుతున్న విద్యాసంస్థలను ప్రోత్సహించడం కంటే, పిల్లల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. మానసిక ఆరోగ్యం, విశ్రాంతి, సృజనాత్మకత ఇవి కూడా చదువులో భాగమే అని గుర్తించాలి.

కనిపించని కఠిన చర్యలు : విద్యాశాఖ కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా, వాటి అమలుపై పర్యవేక్షణ పెంచాలి. నియమాలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అంతేకాదు, విద్యను వ్యాపారంగామార్చే ధోరణిని అరికట్టే విధానాలురూపొందించాల్సిన అవసరం ఉంది. మార్కులకోసం మానవత్వాన్ని తాకట్టు పెట్టే విద్యా విధానం సమాజానికి మేలు చేయదు. విద్యార్థులు కేవలం ర్యాంకులు సాధించే యంత్రాలు కాదు. వారుభావాలు, కలలు,ఆశయాలు ఉన్న మనుషులు.నిజాన్ని గుర్తించే వరకు ఇలాంటి ఘటనలు ఆగవు.ఇప్పుడు అయినా మార్పు మొదలవ్వాలని ఆశిద్దాం.

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్

## -హిందూపురంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన, నియమ నిష్టలతో కఠిన ఉపవాస దీక్షల కలయికే పవిత్ర రంజాన్ పండుగని అల్ హి లాల్ ఈద్గా మైదానంలో జరిగిన పండుగ వేడుకల్లో మౌలానా అబ్దుల్ మన్నన్, మేళాపురం సున్నీ జామీయ మసీదు మౌలానా ఖమర్ అలి ఖాద్రీ అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి శుక్రవారం నెలవంక కొనసాగడంతో శనివారం పట్టణంలో రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అల్ హిలాల్ పాఠశాల అవరణలో ఉన్న ఈద్గా మైదానం, మేళాపురం సున్నీ జాతీయ ఈద్గా మైదానం, కోట, రహమత్ పురం, మోడల్ కాలనీ, శాంతినగర్, గౌసియా మసీదు తదితర ప్రాంతాలలో ప్రత్యేక ప్రార్థనలు ఆచరించారు. ఈ సందర్భంగా ఆయా ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో మౌలానాలు పండుగ విశిష్టత గురించి వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లీం సోదరులు ఆరాధిస్తున్న పవిత్ర దివ్య ఖురాన్ అవతరించింది. రంజాన్ మాసంలోనే అన్నారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాహ్ ను ఆరాధిస్తూ అధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారన్నారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక





ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు. బీద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతో కొంత దానధర్మాలు చేస్తూ సేవా దృక్పథానికి, సహనానికి, సోదర భావానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తోందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలను ఆచరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చేసిన పాపాలపై దువా చేయడం వలన ఆ దేవుడు క్షమిస్తాడన్న నమ్మకం పవిత్ర ఖురాన్ లో వుందన్నారు. ప్రవక్త సూచించిన సన్మార్గంతో ప్రతి ఒక్కరూ మెలగాలని తెలిపారు. అల్ హిలాల్ ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనల్లో వైసీపీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లాతో పాటు ముస్లీం సోదరులతో కలిసి టిడిపి, వైసిపి నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనల్లో జామీయ కమిటీ మసీదు ముతవల్లీ కమిటీ ప్రార్థన ప్రదేశాల్లో ఆయా కమిటీ నిర్వాహకులు, మసీదులో ముతవల్లీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కట్ల భాష ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శీతల పానీయాలు పంపిణీ చేశారు.

శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు : రంజాన్ సందర్భంగా వైసిపి, టిడిపి, ప్రజా సంఘాల నాయకులు ముస్లీం సోదరులను ఈద్గా మైదానంలో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్ కుమార్, టిడిపి సత్యసాయి జిల్లా మాజీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు అమర్ నాథ్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు శివశంకర్, పలువురు మాజీ కౌన్సిలర్లు, టీడీపి నాయకులు, వైసిపి ఆధ్వర్యంలో నాయకులు వేణురెడ్డితో పాటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మార్కెట్ చాంద్ బాష, కట్ల భాష, అసిఫ్ వుల్లా, దాదు, ఇమ్రాన్, బాబా, ఇ నాయత్ తదితరులతో పాటు వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ముస్లీం సోదరులను కలిసి పండుగ శుభకాంక్షలు తెలిపారు.

# అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

## -సకాలంలో ఆస్తి పన్ను చెల్లించండి -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ, అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు, బ్యానర్ల ఏర్పాటుపై నిషేధం విధించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీగా చట్టం ప్రకారం అనుమతులు లేకుండా ప్రజాప్రదేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు కట్టడాలు, చెట్లు, డివైడర్లు, రహదారులపై ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదన్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి ఫ్లెక్సీల వల్ల పట్టణ సౌందర్యం దెబ్బతినడంతో పాటు ట్రాఫిక్ అంతరాయంతో ప్రాణానష్టం జరిగే అవకాశం ఉందన్నారు. దీంతో ఇకపై నిరంతరం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ముందస్తు నోటీసులు లేకుండా తొలగించడంతోపాటు అందుకు అయ్యే ఖర్చులను ఆయా ఫ్లెక్సీదారుల నుండి వసూలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీ లకు సంబంధించి రాజకీయ పార్టీలు, వ్యాపారవేత్తలు, ప్రజలు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

**వడ్డీమాఫీని సద్వినియోగం చేసుకోండి** : రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్ను చెల్లింపుదారులకు అమలు చేస్తున్న 50 శాతం వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు అసలు మొత్తం, వడ్డీ లో 50 శాతం చెల్లిస్తే మిగిలిన 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ఈ రాయితీ అమలులో ఉంటుందని తెలిపారు. సకాలంలో మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పనులను చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. లేనిపక్షంలో మున్సిపాలిటీ నిబంధనలకు అనుగుణంగా బకాయి ఉన్న చెల్లింపుదారుల ఇళ్లకు నీటి సరఫరాలు నిలిపివేయడంతో పాటు వివిధ మున్సిపాలిటీ సేవలను కూడా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. దీనికి తోడు విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి ఆయా ఇళ్లకు విద్యుత్ సరఫరాను సైతం నిలిపివేయనున్నట్లు కమిషనర్ మల్లికార్జున స్పష్టం చేశారు.

# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

## -ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాభూమి, ముదిగుబ్బ : ముదిగుబ్బలో పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన, నియమ నిష్టలతో కూడిన ఉపవాస దీక్షల సమ్మేళనమే రంజాన్ పండుగ అని స్థానిక కదిరి రోడ్డులోని ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనల్లో జామీయ మసీదు ఇమామ్, మౌలానా, ముతవల్లీలు పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజుల పాటు కఠిన ఉపవాసాలు ఆచరించిన అనంతరం, నెలవంక దర్శనంతో శనివారం ఈద్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే ముదిగుబ్బ నందు కదిరి గేట్ సమీపంలోని ఈద్గా మైదానం, పాతూరు రైల్వే గేట్ వద్ద ఉన్న ఈద్గా ప్రాంగణాలకు ముస్లింలు అల్లాహ్ నామస్మరణ చేస్తూ చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థనల్లో ఇమామ్‌లు, మౌలానాలు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు మార్గదర్శకమైన పవిత్ర ఖురాన్ రంజాన్ మాసంలోనే అవతరించిందని తెలిపారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షల ద్వారా ఆత్మశుద్ధి, నియంత్రణ, భక్తి భావం పెంపొందుతాయని



పేర్కొన్నారు. అల్లాహ్ కరుణ, రక్షణ పొందేందుకు ఈ మాసంలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయడం ముఖ్యమన్నారు. అలాగే బీద-ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ దానధర్మాలు చేయడం ద్వారా సేవాభావం, సహనం, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. రంజాన్‌లో చేసిన ఉపవాసాలు, ప్రార్థనలు, దువాల ద్వారా పాపక్షమాపణ లభిస్తుందన్న విశ్వాసం ఖురాన్‌లో ఉందని వివరించారు. ప్రవక్త చూపిన సన్మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరికీ



సూచించారు. ప్రార్థనల్లో జామీయ కమిటీ మసీదు ముతవల్లి హైదర్ వలీ, కమిటీ సభ్యులు, నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పాతఊరు ముస్లిం మత పెద్ద హజరత్ బాబాసాహెబ్ రంజాన్ పండుగ ప్రాముఖ్యత ఉపవాసాల గొప్పతనం గేటు కొట్టాల వద్ద గల ఈద్గా వద్ద వివరించారు.

రాజకీయ నాయకుల శుభాకాంక్షలు

రంజాన్ సందర్భంగా వైసిపి, టిడిపి, ఇతర ప్రజా సంఘాల నాయకులు ఈద్గా మైదానాలకు చేరుకుని ముస్లిం సోదరులను కలసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పరస్పరం ఆలింగనం చేసుకుంటూ సౌభ్రాతృత్వాన్ని చాటుకున్నారు.

సామాజిక ఐక్యతకు ప్రతీకగా రంజాన్ మొత్తానికి రంజాన్ పండుగ కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, సహనం, సేవా భావం పెంపొందించే పండుగగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

## - సామూహిక నమాజ్‌లో పాల్గొన్న ముస్లిం సోదరులు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి పట్టణంలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ పండుగను శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా స్థానిక ఈద్గా మైదానంలో సామూహిక నమాజ్ నిర్వహించారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ముస్లింలు తెల్లవారుజామునే లేచి కొత్త బట్టలు ధరించి ఈద్గా వద్దకు చేరుకున్నారు. మర్కస్ మసీదు మదరసా మౌలానా అబుబకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్-ఉల్-ఫితర్ పండుగ దానధర్మాల ప్రాముఖ్యతను చాటి చెప్పేదని, జకాత్ ఇవ్వడం ఈ పండుగ ముఖ్య లక్షణమని వివరించారు. సమాజంలో సోదరభావం, ఐక్యత పెంపొందించడమే ఈ పండుగ ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే మండలంలోని మదీనాపురం, వీరన్నగట్టుపల్లె, పాములూరు గ్రామాల్లో కూడా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నమాజ్ అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకున్నారు. ఒకరినొకరు క్షమించుకోవాలని కోరుకున్నారు. ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ.నరసింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మాజీ ఇన్‌చార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మటన్ ప్రియులకు అధిక ధరలతో షాక్

## లబోదిబోమంటున్న మాంసపు ప్రియులు - పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీలో మాంసపు విక్రయ దారులు ఒక మాఫియాగా మారి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు. కల్తీ మాంసంతో ప్రజల ఆరోగ్య, ప్రాణాలతో చలగాట మాడుతున్నారు. పండుగలు వస్తే చాలు మాంసం ధరలు అమాంతం గా పెంచుతూ పోతున్న మాఫియా గతంలో మున్సిపల్ అధికారులు 750 రూపాయలకు అమ్మాలని ఇంతకన్నా ఎక్కువ అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కానీ పండగ వచ్చిందంటే మాత్రం మున్సి పల్ అధికారుల మాటలు బేఖాతర్ చేస్తూ 850 నుంచి 900 రూపాయలు మాంసాన్ని విక్రయిస్తున్నారు. దీంతో పులివెందులలో మాంసం తినాలంటే పేదవారికి అందని ద్రాక్షలా మారిందని చెప్పవచ్చు. రోజురోజుకు మాంసం ధరలు పెంచుతూ పోతూ ఉంటే మున్సిపల్ అధికారులు ఊర్లో ఉన్నారా లేదా అని ప్రజలు వాపోతున్నారు. పొట్టేళ్లనుడాక్టర్లు ఆరోగ్యంతో ఉన్నాయా లేదా అని పరీక్షలు జరిపి వాటిని కోయించాల్సి ఉండగా ఆరోగ్య పరీక్షలు చేసేవారే కరువైపోయారని ప్రజలు అంటున్నారు. లింగాల, సింహాద్రి పురంమండలంలో 700 నుంచి 750కు మాంసం విక్రయిస్తుంటే ఇక్కడ మాత్రం 850 నుంచి 900 రూపాయల వరకు మాంసం విక్రయాలు జరుగుతుండడం చాలా దారుణమైన పరిస్థితి వారంటున్నారు. పులివెందులలో ధరలను నియంత్రించే నాథుడు ఉన్నారా లేదా అని మానస ప్రియులు అంటున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న చిదంబర రహస్యం ఏంటి అని బాహాటంగా మాట్లాడుకుం టున్నారు. ఏది ఏమైనప్పటికీ మాంసపు ధరలను అరికట్టాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందని వారంటున్నారు. ఇది అడ్డంపెట్టుకొని అమాంతంగా పొట్టేళ్ల రేట్లు కూడా గ్రామాలలో పెంచుతున్నారు. మాంసపు రేటును అరికడితే గ్రామాలలో పొట్టేళ్ల ధర కూడా అమాంతంగా తగ్గిపోయే అవకాశం కూడా ఉంది. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి ధరలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఒంటిమిట్టలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవ సందడి



ముమ్మరంగా ఏర్పాట్లు

ప్రజాభూమి, ఒంటిమిట్ట: రెండవ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన వైఎస్ఆర్ జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతోంది. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణం ప్రస్తుతం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ముఖ్యంగా ఆలయ మాడవీధులు, కళ్యాణ వేదిక మరియు చుట్టుపక్కల ప్రాంతాలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ మాడవీధులను వివిధ రకాల రంగురంగుల ముగ్గులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ కళాకృతులు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో భారీ షెడ్లు, టెంట్లు నిర్మిస్తున్నారు. రాత్రి వేళల్లో ఆలయ ప్రాంగణం ధగధగలాడేలా విద్యుత్ దీపాల కటౌట్లు, ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఇబ్బంది కలగకుండా చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యాలను కల్పిస్తున్నారు. కోదండ రాముని దర్శనం కోసం వచ్చే భక్తులు ఈ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మాడవీధుల్లో తీర్చిదిద్దిన అలంకరణలు, లైటింగ్ ఏర్పాట్లు రామయ్య భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయి. త్వరలో జరగనున్న సీతారాముల కళ్యాణోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ఘనంగా పట్టణ ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ కిషోర్ జన్మదిన వేడుకలు

## పలువురు నాయకులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేసిన కిషోర్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణ వైకాపా ఉపాధ్యక్షుడు, 4వ వార్డు మాజీ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ జన్మదిన వేడుకలను పట్టణములో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కోడి రమణ, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి లు ఏర్పాటు చేసిన కేకును, వైకాపా నాయకులు కలందర్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ కొంగనపల్లి విజయకుమార్, ఏర్పాటు చేసిన కేకును, వైకాపా నాయకులు చెన్నూరు కార్తీక్, ఆదినారాయణ రెడ్డి లు ఏర్పాటుచేసిన కేకును,తొండూరు వైకాపానాయకులు శ్రీనివాసులు యాదవ్, లక్ష్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగరాజు, లు ఏర్పాటుచేసిన కేకులను పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ హాజరై కేక్ లను కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పార్నపల్లె కిషోర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. కిషోర్ ఇలాంటి ఉన్నత పదవులను ఎన్నో పొందాలని వారు ఆకాంక్షించారు. వార్డులో ఏ చిన్న సమస్య వచ్చినా ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విషయంలో ముందుంటాడు అన్నారు. పార్నపల్లె కిషోర్ అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందుగా పార్నపల్లి కిషోర్ ను వారు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేరంగుల చంద్రమౌళి, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కనక, రాయుడు, మిలటరీ ప్రసాద్, రవి, అజార్, ప్రశాంత్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఐదు మంది జూదరుల అరెస్ట్

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని అహోబిలాపురం సమీపంలో ఐదు మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2500 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్న ట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. జూదమా డుతున్నారని సమాచారం రావడంతో డి. ఎస్. పి మురళి నాయక్, సీఐ శ్రీరాముల ఆదేశాల మేరకు ఎస్సై మధుసూదన్ రెడ్డి దాడులు నిర్వహించా రు. ఈ దాడులలో ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2500 రూపాయల నగదు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, పులివెందుల టౌన్



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారాన్ని పురస్కరించుకొని వేకువ జామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై వివక్షను ఖండిస్తున్నాం

## దళితులపై దాడి చేసే వారిని కఠినంగా శిక్షించాలి

### ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ



ప్రజాభూమి, పులివెందుల

దళితులపై వివక్ష చూపిస్తున్న వారిని ఖండిస్తున్నా మని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని వైకాపా పులివెందుల పట్టణ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ పాగాల మునిరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం కుందాలపల్లి గ్రామంలో దళితులపై అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మనము ఈ సమాజంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం లో బ్రతుకుతున్నామా లేక నీచమైన సాంస్కృతిలో బ్రతుకుతున్నామని అని ఆయన ప్రశ్నించారు. దళితులు తిరగాలంటేనే భయమేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. మన భారతదేశంలో ఏ వ్యక్తి అయినా రోడ్లపై స్వేచ్ఛగా తిరిగే హక్కు మనకు రాజ్యాంగంలో కల్పించారని గుర్తు చేశారు. అలాంటిది కుందాలపల్లి గ్రామంలో దళితులను రోడ్లమీద తిరగనివ్వకుండా చూడడం ఎంతో దారుణమని పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఈ ఘటనపై దళితుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారికి తగిన శిక్ష విధించాలని కొడుతున్న అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎంతో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు

## - టిడిపి ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేముల



మండలంలో సాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం బచ్చయ్యగారిపల్లె వద్ద నాయుని చెరువు నుంచి వేంపల్లి మండలంలోని బక్కనగారిపల్లి, భూమయ్యగారిపల్లి, రాచకుంటపల్లి చెరువులకు టిడిపి ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, పేర్ల శేషారెడ్డి, నాయుని చెరువు చైర్మన్ కూనపూరి రాములు, నీటిపారుదల శాఖ డిఈ జ్యోతి, ఏఈ చైతన్య లు ముందుగా ప్రత్యేక పూజలు చేసి అనంతరం మోటార్లు ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఎండల తీవ్రత పెరుగు తున్న నేపథ్యంలో నీటి కొరతతో ఇబ్బం దులు పడుతున్న రైతులకు ఈ నీటి విడుదల ఉపశమనంగా మారింది. వందల ఎకరాల్లో పంటలు నిలబడే అవకాశం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ చెరువుల అనుసంధానం, కాలువల శుద్ధి ద్వారా ప్రతి చివరి ఆయకట్టుకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని అన్నారు. అనంతరం పేర్ల పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ స్థిరమైన సాగునీటి వనరుల అభివృద్ధి టిడిపి ప్రాధాన్యతల్లో ఒకటని పేర్కొన్నారు. అలాగే మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ చెరువులు, కాలువల అనుసంధానం ద్వారా నీటి వృథా తగ్గి, ఎక్కువ భూమి సాగులోకి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య, క్లస్టర్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కో కన్వీనర్ కూనపూరి శివరాం, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్రవర్ధన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, నాయుని చెరువు కమిటీ డైరెక్టర్లు, వేముల, వేంపల్లి మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో మిన్నంటిన రంజాన్ సంబరాలు

## ఈద్గాలో సామూహిక ప్రార్థనలు!

ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని ఈద్గా మైదానంలో శనివారం రంజాన్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత గురువు పీర్ భాషా ఖాద్రీ ఆధ్వర్యంలో ఈ సామూహిక నమాజ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ జవహర్ బాషా మాట్లాడుతూ.. రంజాన్ పండుగ శాంతి, సహనం, మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు. ముస్లిం సోదరులు 30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారని, ఇమామ్‌లు మరియు మౌజన్లకు గత ఆరు నెలల బకాయిలను విడుదల చేస్తూ సుమారు 43 వేల కోట్ల రూపాయల చెల్లింపులు చేపట్టారని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు పీర్ భాషా ఖాద్రీతో పాటు సింగల్ విండో మాజీ డైరెక్టర్ ఖాజాపీర్, ఉప సర్పంచ్ హిదాయత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబి మరియు పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొని ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.



# శ్రీకర్ రెడ్డి పాఠశాల వార్షికోత్సవానికి తరలివచ్చిన ప్రముఖులు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు




ప్రజాభూమి, ఒంటిమిట్ట: మండలంలోని కొత్త మాధవరం గ్రామంలో ఉన్న శ్రీకర్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ వార్షికోత్సవం "సార్థక్--2026" కార్యక్రమాన్ని పాఠశాల మైదానంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సినీనటి అనన్య నాగళ్ల, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, సెలబ్రిటీ ఆరే శ్యామల ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల చైర్మన్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు ఆహూతులను అలరించాయి. విద్యుత్ కాంతులతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు. పాఠశాలలోని ఆహ్లాదకర వాతావరణం, విద్యా ప్రమాణాలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ అమృత వర్షిణీ రెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరీ రెడ్డి, పాలెం రవిచంద్రా రెడ్డి, జెడ్పీటీసి ఉపాసి శ్రీకాంత్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి

## దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు

### డాక్టర్ కోలా ప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గన్నవరం మండలం కుందాలపల్లి గ్రామంలో దళితులపై అమానుష ఘటనపై దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోల ప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దళితులను బయట తిరగనివ్వకుండా దళితులపై దాడి చేసే వారిని వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టిన రాజ్యాంగం ఎక్కడ అమలవుతుందని దళితులపై ఇంకా దాడులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. దేశంలో ఏ వ్యక్తి అయినా రోడ్లపై స్వేచ్ఛగా తిరిగే హక్కు మనకు రాజ్యాంగం కల్పించిందన్నారు. అలాంటిది కుందాలపల్లి గ్రామంలో దళితులను రోడ్లమీద తిరగనివ్వకుండా చేయడం దారుణమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి దళితుల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారికి తగిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులపై జరుగుతున్న దాడులను వెంటనే ఖండించి దళితులకు రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# దానధర్మాలకు ప్రతీక రంజాన్ పండుగ

## ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు

ప్రజాభూమి,పులివెందుల

నెల రోజులపాటు కఠిన ఉపవాసములు ఉన్న ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఈద్గా, పార్నపల్లి రోడ్డు లో ఉన్న ఈద్గాలలో వేలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు రంజాన్ పండుగ ప్రాధాన్యత గురించి వివరించారు. తమ సంపాదనలో పేద ముస్లింలకు దానం చెయ్యాలని, ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ మురళి నాయక్ ఆదేశాల మేరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ముస్లిం సోదరులకు రంజాన్ తెలియజేసిన శుభాకాంక్షలు శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ

## సామరస్యానికి ప్రతీకగా వెంకటగిరి పట్టణములో ప్రార్థనలు

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటగిరి పట్టణములో సామాజిక సౌహార్దతను ప్రతిబింబించే విధంగా కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ . ముస్లిం సోదరులతో కలిసి మసీదులో ప్రార్థనల్లో పాల్గొన్నారు. మల్లమ్మగుడి సమీపంలోని మసీదులో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగిన ప్రార్థన కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనల అనంతరం వారిని ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పర్వదినం ఆధ్యాత్మికత, సహనం, నియంత్రణకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా మనసు పరిశుద్ధమవుతుందని, ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని తెలిపారు.'జకాత్' వంటి పద్ధతులు సమాజంలో సమానత్వాన్ని పెంపొందిస్తాయని, పేదల పట్ల దయ, సహాయం చేసే మనసును పెంచుతాయని అన్నారు. ఈ విలువలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.వెంకటగిరి నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవితాల్లో సంతోషం, శాంతి, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్మన్, పట్టణ అధ్యక్షులు, మాజీ ఏ ఎం సి ఛైర్మన్, రాష్ట్ర చేనేత డైరెక్టర్, 21 వార్డ్ ఇంచార్జీ, పట్టణ ముస్లిం మత పెద్దలు, పట్టణ ముస్లిం కమిటీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## అట్టహాసంగా వినోబా నగర్ బీటీ రోడ్డు ప్రారంభోత్సవం - హెల్త్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి (నాగలాపురం)కేవీబీ పురం

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం నాగలాపురం మండలం వినోబా నగర్ కు ఎమ్మెల్యే చేరుకొని నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అదే గ్రామంలో నిర్మాణం పూర్తి చేసిన హెల్త్ క్లినిక్ ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. తమ గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన బీటీ రోడ్డు నిర్మాణానికి అన్నీ విధాలుగా సహకరించిన ఎమ్మెల్యే ఆదిమూలం కు ప్రజలు మంగళ హారతి పట్టి గజ మాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వినోబా నగర్ బీటీ రోడ్డు కోసం గత ప్రభుత్వం లో పెద్ద పోరాటమే చేశానన్నారు. అప్పట్లో ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించిన రోడ్డు నిర్మాణం చేపట్టలేక పోయానని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిపాదన పంపగా వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే హెల్త్ క్లినిక్ నిర్మాణం వల్ల ఈ ప్రాంత ప్రజలకు స్థానికంగా వైద్య సేవలు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైద్యం కోసం హెల్త్ క్లినిక్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారి, సిబ్బందిని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లా పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రార్థనా మందిరాలు మరియు మసీదుల వద్ద విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.





ప్రజలు ప్రశాంతంగా, నిరభ్యంతరంగా ప్రార్థనలు నిర్వహించుకునేలా జిల్లా పోలీసులు సమగ్ర చర్యలు చేపట్టారు. ఎక్కడా ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేస్తూ రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలు చేశారు. ప్రార్థనలు ముగిసిన అనంతరం భక్తులు సజావుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా తగిన భద్రతా మరియు ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., జిల్లా ప్రజలకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతిఒక్కరు సౌహార్దం, శాంతి, సామరస్య భావాలను కాపాడాలని పిలుపునిచ్చారు.

# పాపానాయుడు పేటలో జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్గా వద్ద ప్రార్థనలు ....

ప్రజా భూమి ప్రతినిధి పాపానా యుడుపేట.

ఈ సందర్భంగా మత గురువు ముస్తఫా మాట్లాడుతూ రంజాన్ నెలలో అల్లా కోసం 30 రోజులు ఉపవాసాలు ఉన్న వారికి ఆ అల్లా ప్రతి ఒక్కరిని కరుణతో చూస్తాడని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నాను . 30 రోజులు ఉపవాసలు ఉన్నవారికి ఆ అల్లా తప్పనిసరిగా మానవులు తెలిసి తెలియక చేసిన పాపములను కడిగి తమ జీవితం సార్థకమవుతుందని. ప్రస్తుతం ప్రపంచ దేశాలు అల్లకల్లోలమైన స్థితిలో ఉన్నదని. ప్రపంచ శాంతిని ప్రసాదించాలని అల్లాను ప్రార్థించారు. తదుపరి ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు ఆ లింగం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముత్తపల్లి లాలాసాహెబ్. సెక్రటరీ భాషా సాహెబ్. ఆషీం . సర్దార్. కరీముల్లా. మౌలా. మరియు కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# తిరుమలలో అత్యాధునిక ఆహార విశ్లేషణ ప్రయోగశాల ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఆహార విశ్లేషణ ప్రయోగశాలను ప్రారంభించారు. ప్రయోగశాలలో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి పనితీరును అధికారులు వివరించారు.టీటీడీ ఆధ్వర్యంలో పనిచేసే ఈ ప్రయోగశాలలో భక్తులకు అందించే నీరు, ఆహారం నాణ్యతను నిర్ధారించేందుకు నమూనాలపై పరీక్షలు నిర్వహిస్తారు. శ్రీవారి ప్రసాదం, అన్నప్రసాదం తయారీలో ఉపయోగించే ముడి పదార్థాలను కూడా పరీక్షిస్తారు. ప్రతి నెల వెయ్యి నుంచి వెయ్యిన్నర నమూనాలను పరిశీలించే సామర్థ్యం ఉంది.దేశంలోనే తొలి ఆధునాతన ప్రయోగశాలగా నిర్మించిన ఈ కేంద్రం పన్నెండు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు కాగా, రసాయన మరియు సూక్ష్మజీవ విశ్లేషణలకు ప్రత్యేక విభాగాలు కల్పించారు. కార్యక్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.





# అన్నప్రసాదాలు వడ్డించిన ముఖ్యమంత్రి, కుటుంబసభ్యులు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుముల.

తిరుమల శ్రీవారి దర్శనానంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు.ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడుతూ టీటీడీ అందిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని భక్తులు ముఖ్యమంత్రివర్యులు వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మనువడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక్కరోజు అన్నప్రసాదానికి అయ్యే రూ.44లక్షల ఖర్చును, నారా లోకేష్ విరాళంగా అందించారు.







# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.

తిరుమల పర్యటన సందర్భంగా మనవడు నారా దేవాన్ష్ జన్మదినం సందర్భంగా తిరుమల విచ్చేసిన ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు .తో కలిసి తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ బోర్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# చిన్నగొట్టిగల్లు ఈద్గా మైదానం వద్ద చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముస్లీం సోదరులు సాదర స్వాగతం

ప్రజా భూమి ప్రతినిధి చిన్నగొట్టిగల్లు.

ఈద్ ముబారక్ అంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. పవిత్ర రంజాన్ పర్వదినాన ముస్లీం మత గురువులచే ఆశీస్సులు తీసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. సర్వ మత సామరస్యానికి, దాన గుణానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పర్వదినం అందరికీ శుభం కలగాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆకాంక్షించారు. ముస్లీం సోదర సోదరీమణులు అందరికీ అల్లా ఆశీస్సులు అందాలని ప్రార్థించారు. ఆ తరువాత దీన్ దార్ల పల్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి వస్తున్న ముస్లీం సోదరులకు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం దీన్ దార్ల పల్లి పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాబాద్అలీ ఖాన్ ఇంటికి వెళ్లి వారి ఆతిథ్యం స్వీకరించారు.







# వెంకటగిరి పట్టణములో మేఘన ఆటో ఫైనాన్స్ కార్యాలయమును ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

వెంకటగిరి పట్టణంలో శనివారం మేఘన ఆటో ఫైనాన్స్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల అభివృద్ధికి ఆర్థిక సహాయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాంటి అవసరాలను తీర్చడంలో మేఘన ఆటో ఫైనాన్స్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు వాహన రుణాలు సులభంగా అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. వెంకటగిరి ప్రాంతంలో అభివృద్ధి వేగంగా సాగుతోందని, కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం స్థానిక ఆర్థిక వ్యవస్థకు శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఆర్థిక సేవలను సమర్థంగా వినియోగించుకుని తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సిబ్బందితో మాట్లాడి సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్, పట్టణ అధ్యక్షులు, ఏ మ్ సి.మాజీ చైర్మన్, రాష్ట్ర చేనేత డైరెక్టర్, పట్టణ మాజీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, సంస్థ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి బ్లడ్ బ్యాంకు ని ప్రారంభించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తిరుపతి లో బ్లడ్ బ్యాంకు శనివారం రోజున రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమం లో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ,తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మరియు రెడ్ క్రాస్ తిరుపతి జిల్లా చైర్మన్ డాక్టర్ డి . శ్రీహరి రావు , వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ గుడ్లూరు మయూర్ , సెక్రటరీ జి . ప్రతీత్ ట్రెజరర్ జి . వి . సుబ్బారావు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఒక సేవా దృక్పధం తో పనిచేస్తూ వున్నదని ఈ రోజు తిరుపతి లో కొత్తగా బ్లడ్ బ్యాంకు ని ప్రారంభించినందుకు తిరుపతి రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో తిరుపతి రెడ్ క్రాస్ సొసైటీ కార్యక్రమం వర్గ సభ్యులు మణి శ్రీనివాస్, కృష్ణ కుమార్,సుధీర్, శివకుమార్, సుబ్రహ్మణ్యం రెడ్డి,గుణశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.





# ఆడబిడ్డల భద్రతపై రాజీ లేదు

## - అగాయిత్యాలకు కఠిన చర్యలు ...

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

సమాజంలో స్త్రీలను, సంస్కృతిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీస్ అధికారుల స్టేట్ సెక్రటరీ కె ధర్మచందు తెలిపారు. ఆడబిడ్డలపై అగాయిత్యాలకు పాల్పడే వారిపై ప్రభుత్వం, పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఎవరైనా మహిళలను ఇబ్బంది పెట్టినా, బలవంతానికి యత్నించినా వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉంటారని, తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. యువత డ్రగ్స్, గంజాయి వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, అక్రమ రవాణా లేదా వినియోగం గమనించిన వెంటనే డయల్ 1972 ఈగల్ టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.




# అనారోగ్యం బాధపడే రోగులకు మందుల కొరత లేకుండా చూడాలి: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

వెంకటగిరి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వైద్య సిబ్బందికి ఆదేశించారు. శనివారం ఆయన కాశీపేటలోని సిహెచ్ సి ప్రభుత్వాస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణ, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన, నిధుల వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రభుత్వాస్పత్రికి విడుదలైన నిధులను ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేసి, ముఖ్యంగా అత్యవసర మందులు, అవసరమైన వైద్య పరికరాల కొనుగోలుకు వినియోగించాలని సూచించారు. మార్చి నెలలోపు నిధుల వినియోగం పూర్తి చేయాల్సిన నేపథ్యంలో, ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అవసరాలను అంచనా వేసి సరఫరాలను సిద్ధంగా ఉంచాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి అవసరమైన ప్రణాళికలను ఈ సందర్భంగా రూపొందించిన ఎమ్మెల్యే, భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక ప్రజలు ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పించాలన్న ఆశతో ఉండగా, ఎమ్మెల్యే సందర్శనతో పరిస్థితులు మెరుగుపడతాయన్న నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.



# రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటన అనంతరం శనివారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనమైన గౌరవ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు లభించింది. సి ఎం సెక్రెటరీ ప్రద్యుమ్న, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, టీటీడీ ఈవో ముద్దాడ రవీంద్ర, డి ఐ జీ షిమోజి బాయ్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, మున్సిపల్ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, చంద్రగిరి, నగరి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే లు పులివర్తి నాని, భాను ప్రకాష్, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. విమానాశ్రయం నందు ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ముఖ్యమంత్రి.





# ఎమ్మెల్యే చొరవతో జూనియర్ కళాశాల స్థలం సమస్య పరిష్కారం

- ఎమ్మెల్యే కోరిక మేరకు కళాశాలను పరిశీలించిన ఆర్డీఓ
- గతంలో కేటాయించిన స్థలంలో కాలేజీకి ఇవ్వడానికి ఆర్డీఓ అంగీకారం
- దీంతో జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణానికి లైన్ క్లియర్
- ఎమ్మెల్యే, ఆర్డీఓ లకు కృతజ్ఞతలు తెలిపిన వ్యక్తం విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి (పిచ్చాటూరు) కేవీబీ పురం

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చొరవతో పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలం సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గత నెల జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ప్రహరీ తో పాటు అదనపు తరగతి గదులు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో తో మాట్లాడి వెంటనే జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణానికి రూ.25 లక్షలు జడ్పీ నిధులు కేటాయించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, ఎమ్మెల్యే ఆదిమూలం చేత పనులు కూడా ప్రారంభించేలా చేశారు. అదనపు తరగతి గదులు నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో కళాశాల కు కేవలం 0.72 సెంట్లు మాత్రమే కేటాయించినట్లు రెవిన్యూ శాఖ మెలిక పెట్టింది. అయితే గత ప్రభుత్వం లోని ఈ కాలేజీ ప్రహరీ నిర్మాణానికి నిధులు, స్థలం కేటాయించి పిల్లర్లు కు పునాది కూడా వేసి ఆపేసింది. అయితే ఇప్పుడు 0.72 సెంట్లు మాత్రమే కళాశాల స్థలం, అందులో మాత్రమే ప్రహరీ నిర్మించుకోవాలనడం పై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ను ఆశ్రయించారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే వెంటనే శ్రీ కాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ కు సమస్యను వివరించారు. ఎమ్మెల్యే కోరిక మేరకు ఆర్డీఓ భాను ప్రకాష్, ఎమ్మెల్యే ఆదిమూలం తో కలిసి శనివారం మధ్యాహ్నం పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ను పరిశీలించారు. ప్రభుత్వ భూమి పుష్కలంగా ఉండడంతో పాటు గ్రామస్తులకు ఎలాంటి అభ్యంతరం లేకపోవడంతో కళాశాలకు గతంలో ఇచ్చిన విస్తీర్ణం కేటాయించాలని ఆర్డీఓ భాను ప్రకాష్ అక్కడే ఉన్న తహశీల్దారు టీవీ సుబ్రమణ్యం ను ఆదేశించారు. దీంతో జూనియర్ కళాశాల స్థలం సమస్య పరిష్కారం కావడంతో పాటు ప్రహరీ నిర్మాణానికి లైన్ క్లియర్ అయ్యింది. వెంటనే తహశీల్దారు సుబ్రమణ్యం ప్రహరీ నిర్మించే డీఈ గోపాల్ కు ఆర్డీఓ, ఎమ్మెల్యే సమక్షంలో ఫోన్ చేసి గతంలో కేటాయించిన స్థలంలో కాలేజీకి ప్రహరీ నిర్మాణం చేసుకోవచ్చని తెలిపారు. తమ కళాశాలకు స్థలం సమస్యను పరిష్కరించడంతో పాటు ప్రహరీ గోడ నిర్మాణానికి లైన్ క్లియర్ చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఆర్డీఓ భాను ప్రకాష్ లకు కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీవీ సుబ్రమణ్యం, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బమ్మ, డీఈ గోపాల్, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యులు డి.సుమాంజలి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, వెంకటరత్నం నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .చేతుల మీదుగా తిరుమలలో ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ .ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం - పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.

తిరుమలలో భక్తుల కోసం అత్యాధునిక ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను తీసుకువచ్చే దిశగా ఏర్పాటు చేసిన ఎఫ్ ఎస్ ఏ ఐ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .తో పాటు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు. తో కలిసి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . పాల్గొన్నారు. దేశంలోని పుణ్యక్షేత్రాల్లో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్, సుమారు 12,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ?25 కోట్ల వ్యయంతో నిర్మించబడింది. ఇందులో దాదాపు ?10 కోట్ల విలువైన అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయగా, ఒకే నమూనాపై 50కు పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యం ఈ ల్యాబ్‌కు ఉంది. శ్రీవారి ప్రసాదాల నాణ్యత, స్వచ్ఛతను నిర్ధారించడంతో పాటు ముడిసరకుల్లో జరిగే కల్తీని గుర్తించి, భక్తులకు ఉత్తమ ప్రమాణాల ప్రసాదాలు అందేలా ఈ ల్యాబ్ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. భక్తుల విశ్వాసానికి భరోసా కలిగించే విధంగా, సాంకేతికతతో కూడిన ఇలాంటి సదుపాయాలు తిరుమలలో ఏర్పాటు కావడం గొప్ప ముందడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## ఉమాభిషేకం దేవాలయ పనుల్లో భాగంగా గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన పురావాస్తు శాఖ అధికారులు ....



ప్రజా భూమి ప్రతినిధి గుడిమల్లం.

ఈరోజు శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం నందు పురావస్తు శాఖ వారికి సంబంధించిన అజ్మీర్ బీమా డైరెక్టర్ ఆఫ్ ఏఎస్ఐ డిపార్ట్మెంట్ సంబంధిత అధికారులు న్యూఢిల్లీ నుండి విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగత ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వారు సానుకూలంగా స్పందించి కుంభాభిషేకం జరిగే సమయానికి దేవాలయం పనులన్నీ జరుగుతాయని హామీ ఇచ్చారు కార్యక్రమంలో ఆలయచైర్మన బత్తల గిరి నాయుడు,కార్యనిర్వాహన అధికారి రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## రైల్వే పోలీస్ జి ఆర్ పి ఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృతస్థాయి తనిఖీలు.....

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

మురళి , డి.ఎస్.పి రైల్వేస్ నెల్లూరు .మార్గదర్శకత్వంలో తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ (జి ఆర్ పి ఎస్ ) సిబ్బంది గంజాయి రవాణాను అడ్డుకున్నారు. ఈ రోజు అనగా 21.03.2026 న మధ్యాహ్నం వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు, రైల్వే ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ . సబ్ ఇన్స్పెక్టర్ ఈ వి వెంకట నరసింహం . ఆధ్వర్యంలో, తిరుపతి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ సందీప్ , సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు . మరియు వారి సిబ్బంది, డాగ్ స్క్వాడ్ (వయు) సహకారంతో తిరుపతి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం నెం.1 వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో, ప్లాట్‌ఫారం నెం.1 పడమర వైపు సమీపంలో ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులు ట్రాలీ బ్యాగ్‌లతో కనిపించగా, పోలీసులు గమనించగానే పారిపోవడానికి ప్రయత్నించగా వారిని వెంటనే పట్టుకున్నారు. అనంతరం పంచాయతీదారుల సమక్షంలో



వారి వద్ద ఉన్న ట్రాలీ బ్యాగ్‌లను పరిశీలించగా, మొత్తం 17 ప్యాకెట్లలో సుమారు 15.460 కిలోల గంజాయి లభించగా, దాని విలువ సుమారు రూ.75,000/-గా అంచనా వేయబడింది. ప్రాథమిక విచారణలో ఈ గంజాయి ఒడిశా రాష్ట్రం నుండి రవాణా చేసి తిరుపతిలో ఒక వ్యక్తికి అప్పగించేందుకు తీసుకువచ్చినట్లు వెల్లడైంది. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద లభించిన మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకొని, ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసులో ఇతర నిందితుల ప్రమేయం బయటపడినందున, వారి పేర్లను కూడా కేసులో చేర్చడమైనది. వారిని త్వరలో అరెస్ట్ చేయుటకు చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గంజాయి సాగు, వాడకం, రవాణా, కలిగి ఉండటం మరియు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్రమైన నేరాలు కాగా, వీటికి కఠినమైన శిక్షలు విధించబడతాయి. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరడమైనది.

## అధికారిక సమావేశాలా లేక పార్టీ సభలా

### జిల్లా అధికారుల అవమానంపై తీవ్ర విమర్శలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఇటీవల నిర్వహించిన సమావేశంపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా డీఎంహెచ్వో డాక్టర్ బాలకృష్ణ నాయక్ కి.కనీస గౌరవం కూడా ఇవ్వకుండా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వ్యవహరించిన తీరు అనేక విమర్శలకు దారితీస్తోంది.జిల్లా స్థాయి అధికారులను పక్కనబెట్టి, అధికారికంగా నిర్వహించాల్సిన సమావేశాన్ని రాజకీయ పార్టీ సమావేశంలా మార్చడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం సమక్షంలో నిర్వహించాల్సిన ఈ సమావేశంలో, సంబంధిత అధికారులకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పార్టీ నాయకులను మాత్రమే ముందుకు తీసుకురావడం పరిపాలనా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఒక జిల్లా స్థాయి అధికారిని కూడా పక్కన కూర్చోబెట్టుకోలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? ప్రభుత్వ వ్యవహారాలు, ప్రజల సమస్యలు చర్చించే వేదికలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ప్రజాస్వామ్యంలో అధికారిక సమావేశాలకు ఒక గౌరవం, ఒక విధానం ఉండాలి. ఆ విధానాన్ని పాటించకుండా, అధికారులను అవమానించే విధంగా ప్రవర్తించడం తగదని స్థానిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, సంబంధిత మంత్రి వెంటనే వివరణ ఇవ్వాలని, భవిష్యత్తులో అధికారులకు తగిన గౌరవం ఇవ్వాలని ప్రజలు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

## రేణిగుంటలో అంబరాన ంటిన రంజాన్ సంబరాలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట లోని ఐదు మసీదు ముస్లిం సోదరులు కలిసి ,పెద్ద మసీదు వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి అల్లా నామస్మరణ,చేసుకుంటూ ఈద్గా దగ్గరకుచేరుకున్నారు. అనంతరం భక్తి శ్రద్దలతో ఈద్గా మైదానాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు , రంజాన్ ప్రార్థనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న రేణిగుంట పట్టణం భారీగా ఏర్పాటు చేసిన ఈద్గా మైదానానికి పోటెత్తిన ముస్లింలు , అల్లాహే ను స్మరిస్తూ సామూహిక నమాజ్ నిర్వహించిన వందలాదిమంది ముస్లింలు, లోక కళ్యాణం కోసం దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు ,ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుసుకున్న ముస్లిం సోదరులు, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పండుగ వేడుకలు, ఈ కార్యక్రమంలో మత పెద్దలుఅశ్రఫ్అలీ, మత గురువు హపీసాహెబ్, జలీల్ అబ్దుల్లా, జీకే మునీర్, రఫీ, ఆలీ, షఫీ, జుబేర యూత్ కాళహస్తి నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు ఆఫ్రోజ్, మున్నా, గౌసి, జాఫర్ ,ముబారక్ తదితర ముస్లిం నాయకులు, యువకులు పాల్గొన్నారు. ఈద్గా వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగాకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు

## టపాసుల రవ్వలతో అగ్ని ప్రమాదం

### -- ఇల్లు, గడ్డివాము దగ్ధం




ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని నెలవాయి గ్రామంలో ఈరోజు మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన మనోహర్ నాయుడు మరణానంతరం నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో టపాసులు కాలుస్తుండగా వాటి నిప్పు రవ్వలు దారి పక్కనే ఉన్న చెందిన గురుమూర్తి అనే పాడి రైతు గడ్డివాము పై పడి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో సుమారు 750 గడ్డికట్టలు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. గడ్డివామికి సుమారు రూ.1 లక్ష మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. అలాగే గడ్డివాము సమీపంలో నివసిస్తున్న సిద్దలయ్య ఇంటికీ మంటలు వ్యాపించడంతో ఇంటిలోని ఏసీ, పవర్ లైన్, పైభాగంలో ఉన్న వాటర్ ట్యాంక్ దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో ఆయనకు సుమారు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, గ్రామస్తులతో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదానికి టపాసుల వల్లే కారణమని స్థానికులు భావిస్తున్నారు.



## శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు అత్యంత ప్రీతికరం

### :శ్రీ ఉంగరాల సుబ్రమణ్య శర్మ

### శ్రీ శనీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు అత్యంత ప్రీతికరమని, శని దశ 19 సంవత్సరాలు జీవిత కాలంలో ఉంటుందని, ఆ సమయంలో మనం చేసే ప్రతి కార్యము పుణ్యదాయకమై ఉండాలని, కర్మఫల దాత శనీశ్వరుని అత్యంత పుణ్యకాలమని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేణిగుంట ఎయిర్ పోర్ట్ లో మంత్రి సత్య కుమార్ కి స్వాగతం పలికిన కోల ఆనంద్




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుమల దర్శనానికి విచ్చేసిన అంధ్రప్రదేశ రాష్ట్ర ఆరోగ్యం ,కుటుంబ సంక్షేమం ఎ వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్‌కి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రాయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసతో కలిసి ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుర్రకాల్వ వేణు ముదిరాజ్. రేణిగుంట మండల ఉపాధ్యక్షులు రాజా రాయల్. హరీష్. భారత్,సాయి ,రవి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులతో మాజీ ఎమ్మెల్యే హేమలత



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం

ముస్లింల పవిత్రమైన పండగ రంజాన్ సందర్భంగా శనివారం వరదయ్యపాలెం లోని ముస్లిం సోదరలను కలిసిన మాజీ ఎమ్మెల్యే హేమలత అందరిని ఆప్యాయంగా పాలకరిస్తూ అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు ఆమెకి ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే హేమలత వరదయ్యపాలెం మరియు ముస్లింపాళెం లో రంజాన్ నాడు ప్రార్ధనలు నిర్వహించే ఈద్గా వద్దకు వెళ్లి సీతలపానీయం అందిస్తూ ముస్లిం సోదరులను ప్రతిఒక్కరిని పలకరిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ముస్లింపాళెంలోని యునస్ ఇంట్లో ఆత్మీయంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అనంతరం వరదయ్యపాలెం లో అనారోగ్యంగా ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నూతలపాటి శ్రీనివాసులనాయుడు ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష



ప్రజాభూమి ప్రతినిధి :తొట్టంబేడు

మేజర్ పంచాయతీ లో ఉండు ఎల్ఐసి కాలనీ ఈదులగుంట కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా నాయకులు మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఉండు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాలనీలలో ఉచితంగా కంటి పరీక్ష చేయడం జరుగుతున్నది అని తెలియజేయడం జరిగింది గ్రామీణ ప్రాంతాలలో అగర్వాల్ కంటి హాస్పిటల్ గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా సేవ చేయటం జరుగుతున్నది ఇలాంటి సేవలను నిరుపేద లకు మంచి శుభమని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ ఈశ్వర్ మరియు గోపి గ్రామస్తులు ఎడం సుబ్బమ్మ పరశురామయ్య ధనలక్ష్మి వెంకటమ్మ సుబ్బమ్మ మంగమ్మ చలపతి తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి లో కొట్టేసాయి ప్రసాద్ ఆధ్వర్యంలో 10,000 దాటిన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వాలు:



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ .ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఉద్యమం మరింత బలపడుతోంది. క్రియాశీలక సభ్యత్వాలు 10,000 దాటడం ఒక గొప్ప మైలురాయి. గత సంవత్సరం 7388 సభ్యత్వాల నుండి ఈ సంవత్సరం ఆ సంఖ్యను అధిగమిస్తూ 10,000 సభ్యత్వాలను దాటి 15,000 సభ్యత్వాల దిశగా శ్రీకాళహస్తి నియోజకవర్గం దూసుకుపోతుంది. ఈ విజయానికి దోహదం చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ సాధక్ లకు, కార్యకర్తలకు ధన్యవాదాలు. ఈ విజయానికి కృషి చేసి, సాధక్ లకు సహకరించిన కొట్టే సాయి ప్రసాద్ కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలాగే ముందుకు సాగాలని ఆశిస్తున్నాము.

## మన్నారు పోలూరులో కెనరా బ్యాంక్ సేవలు ప్రారంభం...




ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మన్నార్ పోలూరులో కెనరా బ్యాంక్ కొత్త శాఖను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామ ప్రజలకు సులభమైన మరియు ఆధునిక బ్యాంకింగ్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ శాఖ ద్వారా సేవింగ్స్ ఖాతాలు, లోన్స్, రైతులకు ప్రత్యేక రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాండురంగ మిత్తంతాయ జెనరల్ మేనేజర్, రామ మోహన్ డిప్యూటీ జెనరల్ మేనేజర్, ఉమామహేశ్వరి బ్రాంచ్ మేనేజర్, వారి సిబంధి స్థానిక ప్రజలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు

- పేట బ్రదర్స్ మిత్రబృందం



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి నియోజకవర్గం లో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను కృషి చేసే విధంగా దాదాపు 115 మంది సాధక్ లు గా బాధ్యతలు



తీసుకొని నియోజకవర్గం లోని అన్ని పంచాయతీలు తిరిగి జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ భావజాలాలను ప్రజలకు తెలియపరిచి ఉద్యమి సభ్యత్వం వలన కలిగేటువంటి భద్రత, భరోసా గురించి వివరించి ఒక సభ్యత్వం నుండి అనేక వేల సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్కరు కూడా జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ కోసమే తప్ప ఇంకెవరునో పల్లకి ఎక్కించడానికి కాదు ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సినటువంటి విషయం , ఎందుకు అని అంటే సాధక్ గా బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఒక బలమైన లీడర్ అనేది పేట బ్రదర్స్ మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు

## మల్లవరంలో నూతన కెనరా బ్యాంకు బ్రాంచ్ ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిది రేణిగుంట

ఈరోజు(21-03-2026) తిరుపతి జిల్లా రేణిగుంట మండలం దిగుమల్లవరం గ్రామంలో కృష్ణాపురం బ్రాంచ్ నూతన కెనరా బ్యాంకు భవనం జనరల్ మేనేజర్ పాండురంగ మిత్తంతాయా మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ రామ్ మోహన్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఘనంగా ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గిరిధర్ మాట్లాడుతూ ముందున్న బ్యాంకు భవనం చిన్నదిగా ఇరుకుగా కస్టమర్లకు ఇబ్బందికరంగా ఉన్న కారణంగా ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆకాంక్షతో విశాలమైనటువంటి నూతన భవనం నిర్మించి ఇందులో ఏటీఎం, లాకర్ అన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన సేవలు అందించుటకు మాపై అధికారులు మాకు సహకరించి ఈ కార్యక్రమం చేపట్టి ఈరోజు ఇంత విజయవంతంగా ఈ నూతన భవన ఆవిష్కరణ కార్యక్రమం జరిగినందుకు చాలా సంతోషంగా ఉంది ప్రజలందరూ మా కెనరా బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకుని గోల్డ్ లోన్లు రైతు రుణాలు స్థిర డిపాజిట్లు వ్యక్తిగత లోన్లు వెహికల్ లోన్స్ అన్నీ కూడా సులభ పద్ధతిలో కస్టమర్లకు అందించుటకు మేము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని బ్యాంకు ఉన్నతకి సహకరిస్తున్న కస్టమర్ల దేవుళ్ళందరికీ మా బ్రాంచ్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ప్రజలందరూ ఈ బ్యాంకు సేవలు వినియోగించుకుని ఇంకా 100 కోట్లు కు పైగా టర్న్ ఓవర్ సాధించే దిశగా డిపాజిట్లు రూపంలో ఇతర సేవల రూపంలో మాకు సహకరించి మా అమూల్యమైన సేవలు వినియోగించుకుని అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాము అని తెలిపినారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్ధాల రవిబాబు ఇతర రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# పల్లె ప్రాంతాల ప్రగతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- స్వచ్ఛాంధ్ర సాధనే ఏపీ సీఎం చంద్రబాబు లక్ష్యం
- పూతలపట్టు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్
- తవణంపల్లి మండలంలో పలు అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

పల్లె ప్రాంతాల ప్రగతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఉద్ఘాటించారు. స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, సీఎం కృషిని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తి, ఆయన ప్రోత్సాహంతో పూతలపట్టు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని ఎంపీ, ఎమ్మెల్యేలు తెలియజేశారు. పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలంలో శనివారం నిర్వహించిన పలు అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్లతో కలిసి, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలతో మమేకమవుతూ.. కూటమి ప్రభుత్వ సంకల్పాన్ని స్థానిక ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారు. అంతకు ముందు తవణంపల్లెకు చేరుకున్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్కు ఆ మండలం తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి నేతృత్వంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సాదర స్వాగతం పలికారు. అడుగడుగునా కర్పూర హారతులతో నీరాజనాలు పలికారు. ముందుగా తవణంపల్లి మండలంలోని కొండ్రాజు కాలువ గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్యం విగ్రహాన్ని పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు..,ఐఏఎస్ అధికారి నక్కల ప్రభాకర్ రెడ్డి చొరవతో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన.., కోటి పదిలక్షల రూపాయల వ్యయంతో వెంగంపల్లిలో నిర్మించి తలపెట్టిన శ్రీరాముల వారి ఆలయం నూతన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే వెంగంపల్లిలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనం వద్దకు చేరుకుని.., ఆధునిక హంగులతో నిర్మించిన ఆ బిల్డింగ్ను పరిశీలించారు.అనంతరం అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన గోవిందరెడ్డిపల్లికి చేరుకున్న ఎంపీ ఎమ్మెల్యేలు.. ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా అక్కడే ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ను కూడా ప్రారంభించి, తాగునీటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అదేవిధంగా ఏ గొల్లపల్లెలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని స్థానిక ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారు. అదే గ్రామానికి సంబంధించిన స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ను, మౌలిక సదుపాయాల కల్పనను పరిశీలించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్..,స్మశాన వాటిక భద్రతను దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన కాంపౌండ్ వాల్ను వారు ప్రారంభించారు. తర్వాత ఆ ప్రాంతంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ భారత్ , అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొని, తడి చెత్త-పొడి చెత్తను వేరు చేసి డంప్ చేసేందుకు స్థానిక మహిళలకు ఎరుపు , పచ్చరంగు డబ్బాలు.., మామిడి కాయల భద్రతను దృష్టిలో ఉంచుకుని మ్యాంగో హార్టికల్చర్ అధికారులు తయారుచేయించిన, కవర్లను మామిడి రైతులకు పంపిణీ చేశారు. మామిడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. అదే మండలంలోని మాధవరం ఎంపిపి పాఠశాలలో జిల్లా పరిషత్ నిధులతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. ఇకపోతే గోవింద రెడ్డి పల్లెలో నూతనంగా నిర్మించిన రెండు ఓం శక్తి ఆలయాలను ప్రారంభించారు. ఓం శక్తి భక్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ... పూతలపట్టు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి ఎంపీ, ఎమ్మెల్యేలమైన తాము సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని వారు తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రజల ఆకాంక్షల కనుగుణంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ ఆ ప్రాంత ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్చార్జులు ప్రవీణ్, మోహన్ నాయుడు, బంగారుపాలెం మండలాధ్యక్షులు ధరణి, టిడిపి సీనియర్ నేత ఎన్.పి. ప్రకాష్,మాజీ కన్వీనర్ దిలీప్ కుమార్, మార్కెట్ చైర్మన్ భాస్కర్ నాయుడు, టిడిపి మహిళా నేతలు ఇందిరమ్మ, చిట్టెమ్మ,ఏ.గొల్లపల్లి పంచాయతీ సర్పంచ్ సబిత, టిడిపి నాయకులు గోపి యాదవ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి .

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు.



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడులో ఏప్రిల్ నెల 29, 30 తేదీలలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. శనివారం నాడు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం సత్యవేడు లోని సిఐటియు ఆఫీసులో అరుణాచలం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వందవాసి నాగరాజు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ సమస్యలు, భూ సమస్యలు, ఇళ్ల స్థలాల సమస్యలతో పోరాడుతున్న సత్యవేడు ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ మహాసభలకు సత్యవేడు ప్రాంతంలోని ప్రజలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో గత యూపీఏ ప్రభుత్వం ,వామపక్షాల సహకారంతో తీసుకొచ్చిన పథకాన్ని మోడీ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసే ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా వి బి జి రాంజీ పేరుతో నూతన చట్టాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కార్మికులను కడుపు కొట్టే విధంగా 90% కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను 60 శాతం కి తగ్గించి, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాల పై భారం మోపడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు 40% పారాన్ని మాయలేక ఈ పథకాన్ని భవిష్యత్తులో రద్దు చేసే అవకాశం ఉందని ఆందోళన వెలుబుచ్చారు. గ్రామీణ పేదలకు ఉపయోగపడే పథకాన్ని వ్యవసాయ కార్మికుల పోరాటంతో సాధించుకోవాలని పిలుపునిచ్చారు . ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేస్తామని ఎన్నికల నాటికి హామీ ఇచ్చి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా కూడా ఇంటి స్థలాలు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాలు సాగుభూములు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు . ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఫ్రీ హోల్డ్ అసైన్డ్ భూములపై ప్రభుత్వం నిర్ణయాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వెలుగురమేష్, కుల వ్యవక్ష వ్యతిరేక పోరాటం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశాశీ డి అరుణాచలం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణయ్య మునుస్వామి భాస్కర్ మురుగేష్ అమ్మద తదితరులు పాల్గొన్నారు.

## జేసీబీ యజమాని రఘు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి -కేవీపీస్ డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్య వేడు మండలం మదనంబేడు గ్రామంలోని దళితుల ఇళ్ల స్థలాలను అందులోని చెట్లను బాత్రూమ్ లను జెసిబి తో కూల్చివేసిన జెసిపి యజమాని రఘు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధనంబేడు దళిత వాడిలో ఉండు ఆర్ అర్చన వైఫ్ ఆఫ్ రవికుమార్, ఎల్ రోజా వైఫ్ ఆఫ్ లోకనాథం,ఎన్ జయ రామన్ సన్నాఫ్ నాగేశ్వరావు జి నాగేశ్వరావు సన్నాఫ్ గోపాల్ జి కళై సిల్వం సన్నాఫ్ సి గోపాల్ పై వంశపారంపర్యంగా గత 50 సంవత్సరాల నుండి గ్రామనత్వం భూమిలో ఇల్లు కట్టుకొని కొంత భూమిలో మామిడి టెంకాయ చెట్లు జామ బొప్పాయి వేపా కానుగా పనస నిమ్మ నేరేడు దానిమ్మ మొదలగుమానులను పెంచుకుంటూ ఉన్న క్రమంలో మార్చి 4వ తేదీ పై వారు ఎవరు ఇంటిలో లేని సందర్భంలో అదే గ్రామానికి చెందిన జెసిపి యజమాని రఘు తన జెసిపి తో అందరి బాత్రూమ్ లను చెట్లను తొలగించినట్లు ఆరోపించారు. పై తొలగించిన విషయమై స్థానిక సత్యవేడు పోలీస్ స్టేషన్లో పై వారందరూ జెసిపి యజమాని రఘు పై ఫిర్యాదు చేస్తే పోలీసు వారు కనీసం విచారణ కూడా చేయకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన చెందారు. గ్రామకంఠం భూములలో గ్రామస్తుల పెత్తనం ఏమిటి అని ప్రశ్నించారు. ఒకవేళ ప్రజల అవసరాల కోసం గ్రామ కంఠం భూముల అవసరమైనప్పుడు పంచాయతీ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేసి ఖాళీ చేయలే తప్ప దౌర్జన్యంగా చట్టాన్ని తమ చేతుల్లో తీసుకొని దళితులపై దౌర్జన్యం చేయడం అన్యాయమని వెంటనే పోలీసు అధికారులు స్పందించి దళితులకు అన్యాయం చేసిన పెత్తందారి జెసిబి యజమాని రఘు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి ఏపీ 27 బిఎస్ 7845 అనే నెంబర్ గల జెసిబి నీ సీజ్ చేయాలని పోలీస్ అధికారులు ను డిమాండ్ చేశారు. లేకుంటే దళితులందరి సమీకరించి జిల్లా వ్యాప్త ఉద్యమంగా మలుస్తామని ప్రభుత్వానికి పోలీస్ అధికారుల పై రెవెన్యూ అధికారుల పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలి: చైర్మన్ రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

నర్సింగాపురం రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ సంఘంలో రుణాలు పొందిన సభ్యులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆ సంఘ చైర్మన్ రాజుల గారి వినోద్ కుమార్ రెడ్డి కోరారు. శనివారం చంద్రగిరి మండలం నరసింగాపురం లోని సంఘ ప్రదాన కార్యాలయ ఆవరణలో చైర్మన్ రాజుల గారి వినోద్ కుమార్ రెడ్డి అధ్యక్షతన 59 వ మహాజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇతర బ్యాంకుల ఫైనాన్స్ ప్రమేయం లేకుండా ఈ సంఘం మూలధరంతోనే నిర్వహించటం సంతోషదాయకమన్నారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని సహకారంతో ఈ సంఘాన్ని లాభాల బాటలో నడిపేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో ఇండియన్ బ్యాంకు ఆర్థిక సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ సంఘం గత రెండు సంవత్సరాల నుండి ఈ సంఘ అధికారులు, సిబ్బంది చొరవతో సంఘ సభ్యుల మూలధనంతో నిర్వహిస్తున్నందున రుణాల పొందిన సంఘ సభ్యులు సకాలంలో రుణాలు చెల్లించి మిగతా రైతులకు రుణాలు అందేటట్లు చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. నరశింగాపురం రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మావిళి రెడ్డిగారి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సంఘ ముఖ్య వ్యవస్థాపకులు స్వర్గీయ రెడ్డివారి నాదముని రెడ్డికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సంఘ సభ్యులకు 01.04.2025 నుండి 28.02.2026 వరకు గల జమ, ఖర్చులు, 2025-2026 వ సంవత్సరపు వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఇతర బ్యాంకుల ఫైనాన్సింగ్ సహాయం లేకపోయినప్పటికీ తమ సిబ్బంది సహకారంతో నరశింగాపురం రైతు సేవా సహకార సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సంఘ పరిధి, సభ్యత్వం, వాటాధనం, డిపాజిట్లు, రుణములు, సభ్యులకు రుణాలు, ఆర్థిక వనరులు, రుణాళ్ళ వసూలు, ఆడిట్, గోడౌన్ సౌకర్యములు, చంద్రగిరి మరియు తొండవాడ శాఖల్లో రైతులకు అందించే సౌకర్యాలు గురించి మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి వివరించారు. సదరు కాలంలో సభ్యులు గా చేరిన వారిని ఆమోదించడం జరిగింది. సంఘంలో అన్ని రికార్డులు ప్రైవేటీకరణ జరుగుతున్నందున మరణించిన సభ్యులను, సంఘంతో ఎటువంటి లావాదేవీలు జరపని, సంఘ వ్యవహారిక విస్తీర్ణం నుండి విడిచి వెళ్లిన, గత రెండు మహాజన సభలకు హాజరుకాని, తదితర సభ్యుల యొక్క సభ్యత్వమును రద్దుచేయుట పరిశీలించి ఆమోదించారు. గతంలో ఇండియన్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో నడిచే ఈ సంఘం ఆ బ్యాంకు అధికారికి వేలల్లో జీతం అందిస్తున్న కారణంగా విరమించుకోవడం జరిగిందని ప్రస్తుతం డిసిసి బ్యాంక్ లో కలుపుకుంటే సంఘం బలోపేతం అవుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిక్స్ డిపాజిట్లను కొనసాగించాలని, సంఘానికి వచ్చే నికర లాభంలో సభ్యులకు ఇన్సెంటు బోనస్ ఇవ్వాలని సభ్యులు కోరారు. మరి కొంతమంది సభ్యులు మాట్లాడుతూ జాతీయ బ్యాంకుల్లో వడ్డీ శాతం తక్కువగా ఉంటుందని అదే డిసిసి బ్యాంకులో ఎక్కువగా ఉంటుందని వీలైనంతవరకు జాతీయ బ్యాంకుల ఆర్థిక సౌజన్యం పొందేలా ప్రయత్నించాలని కోరారు. సంఘ వ్యవహారాలలో మంచి ప్రావీణ్యం పట్టు గల మేనేజింగ్ డైరెక్టర్ మావిళిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పదవీకాలం ముగిసినా వారిని పొడిగించేలా చర్యలు తీసుకుని సంఘ అభివృద్ధికి తోడ్పడాలని సంఘ సభ్యులు కోరారు. హాజరైన సభ్యులందరికీ మధ్యాహ్నం భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆర్. ఉషామాధురి, సూపర్వైజర్ ఎ.సాయి ప్రదీప్, కో-ఆపరేటివ్ అధికారి సురేష్, సుబ్రహ్మణ్యం, కార్యాలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు బీగాల ఉమామహేశ్వర్, తిరుపతి రెడ్డప్ప శెట్టి, సభ్యులు సుబ్రహ్మణ్యం యాదవ్, వెంకట ముని, బాలసుబ్రమణ్యం, ఇతర సభ్యులు రైతులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు

**ఫలితాలను ఇస్తోన్న 21 నెలల కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు**

**అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా పరిశ్రమకు శంకుస్థాపన**

**కేంద్రమంత్రులతో కలిసి ఈనెల 23న సీఎం చంద్రబాబు భూమిపూజ**

**రూ.1,35,964 కోట్ల పెట్టుబడి -- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమందికి ఉద్యోగావకాశాలు**

**ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం**



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిలో మరో చారిత్రాత్మక అడుగు పడుతోంది. ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎంఎన్ఎస్ ఇండియా) సంస్థ 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో రాష్ట్రంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పడానికి సిద్ధమైంది. దీనికి ఈనెల 23న అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో కేంద్రమంత్రులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్షమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. 5,465 ఎకరాల్లో మొత్తం రెండు దశల్లో ఈ ప్రాజెక్టు సాకారం కానుంది. మొదటి దశలో 7.3 మిలియన్ మెట్రిక టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉక్కు ఉత్పత్తి చేయనుంది.

క్యాప్టివ్ పోర్టుతో మరో 6 వేల ఉద్యోగాలు : స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా 50 మి.మె.ట సామర్థ్యంతో అదనంగా 316 ఎకరాల్లో క్యాప్టివ్ పోర్టును కూడా ఏఎంఎన్ఎస్ ఇండియా ఏర్పాటు చేయనుంది. దీని కోసం ప్రత్యేకంగా రూ.11,198 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీంతో మరో 6,000 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్ ఏర్పాటుతో విశాఖ ఎకనమిక్ రీజియన్ పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకోనుంది. గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా దేశంలో భారీగా పెరిగిన ఉక్కు మార్కెట్‌లో కీలక పాత్ర పోషించే అవకాశం ఏఎంఎన్ఎస్ ఇండియాకు లభించనుంది.

అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వ సహకారం : ఈ ప్రాజెక్టు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది. స్టీల్ ప్లాంట్‌ను ఎన్‌హెచ్–16తో కలిపేలా 4 లేన్ రహదారి విస్తరణ పనులు చేపట్టింది. కనెక్టివిటీ పెంచడంతో పాటు పరిశ్రమకు అవసరమయ్యే నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు శరవేగంగా కల్పిస్తోంది.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు : సోమవారం జరిగే ఈ శంకుస్థాపన కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారు. అలాగే కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. ఇంకా ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు అనిత, టి.జి. భరత్, ఎంపీ సి.ఎం. రమేష్ విశిష్ట అతిథులుగా హాజరవుతారు. ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ భూమి పూజలో పాల్గొంటారు. సోమవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నుంచి నేరుగా నక్కపల్లి మండలం రాజయ్యపేటకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. మధ్యాహ్నం 3.40 గంటలకు ఎక్స్‌పీరియన్స్ జోన్ సందర్శించి, ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ మోడల్‌ను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకం ఆవిష్కరిస్తారు. అలాగే అవగాహన ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అమరావతికి తిరుగు ప్రయాణమవుతారు.

# ఆస్తి కోసం తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన చరిత్ర జగన్‌ది

- **ఆస్తులను ప్రేమించడం, తల్లిని, చెల్లిని వేధించడం జగన్ పాలసీ**
- **తల్లికి, చెల్లికి న్యాయం చేయని జగన్ ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు?**
- **ఇది మహిళల ఆస్తి హక్కు సమస్యే కానీ... జగన్ రెడ్డి కుటుంబ సమస్య కాదు.**
- **రూ.43 వేల కోట్లు దోచుకున్న జగన్... చెల్లికి, తల్లికి సమభాగం ఎందుకు ఇవ్వరు?**
- **ఒంటరిపోరాటం చేస్తున్న వైఎస్ సునీతకు మహిళా లోకం అండగా నిలబడాలి**
- **మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ ఛైర్ పర్సన్ పీతల సుజాత**



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:

నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చట్టం తెస్తే, ఈ రోజు అది దేశవ్యాప్తంగా మహిళల ఆత్మవిశ్వాసానికి కొండంత అండగా నిలిచిందని మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ ఛైర్ పర్సన్ పీతల సుజాత అన్నారు. కానీ అదే మహిళా లోకాన్ని, ఆస్తి హక్కును అవమానపరిచేలా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యవహరించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏ మతంలోనైనా తండ్రి తర్వాత ఇంటి పెద్ద దిక్కుగా ఉండి తోబుట్టువులను చూసుకోవడం మన సంప్రదాయం. కానీ జగన్ మాత్రం ఆస్తి కోసం రక్తం పంచుకు పుట్టిన చెల్లిని, కన్న తల్లిని కోర్టుకు ఈడ్చిన 'నీచ చరిత్ర'ను లిఖించుకున్నారు. సొంత చెల్లి పిల్లల ఆస్తులను కూడా వదలకుండా దోచుకుంటున్న మీరు మేనమామ కాదు.. సాక్షాత్తు 'కంస మామ'గా తయారయ్యారు. జగన్ తన పేటీఎం బ్యాచ్‌తో ఇది కుటుంబ సమస్య అని ప్రచారం చేయిస్తున్నారు. ఇది కేవలం మీ ఇంట్లోని గొడవ కాదు జగన్ గారు.. ఇది ఈ దేశంలోని మహిళలకు రాజ్యాంగం కల్పించిన ఆస్తి హక్కుపై మీరు చేస్తున్న దాడి. ఆస్తులను ప్రేమించడం, తల్లిని చెల్లిని వేధించడం మీకు ఒక 'పాలసీ'లా మారిపోయింది. సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి ఈ రాష్ట్ర ప్రజలకు, మహిళలకు ఏం న్యాయం చేస్తారు? పదవిలో ఉన్నప్పుడు ప్రజాసేవ చేయాల్సింది పోయి, మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఆస్తుల కోసం రోడ్డు ఎక్కిన ఘనత మీకే దక్కుతుంది. ఉదయం లేస్తే 'క్రెడిట్ చోరీ' అని మాట్లాడే మీరు, తండ్రి ఆస్తిలో చెల్లికి రావలసిన వాటాను చోరీ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. దేవుడితో పరాచకాలు ఆడుతున్నారు జగన్ గారు. మీరు చేస్తున్న ఈ పాపాలకు ఎన్ని జన్మలెత్తినా పరిహారం లభించదు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని మహిళల ఆస్తి హక్కులను గౌరవించండి. జగన్మోహన్ రెడ్డి గారు, మీ అధికార కాంక్ష ఎంతకు తెగించిందంటే.. కన్నతల్లిని, తోబుట్టువుని కూడా చూడకుండా సోషల్ మీడియాలో మీ పేటీఎం బ్యాచ్‌తో వాళ్ళ క్యారెక్టర్ అస్సాసినేషన్ చేయిస్తారా? రాజకీయాల కోసం ఇంత నీచానికి ఒడిగడతారా? మీరు చేయిస్తున్న ఈ కుట్రలు, కుతంత్రాలు రేపు మీ రాజకీయ జీవితానికే ప్రమాదకరమని గుర్తుంచుకోండి. ఇవి ఏనాటికీ పరిహారం లేని పాపాలుగా మిగిలిపోతాయని విమర్శించారు. తండ్రి సంపాదనలో దాదాపు 43 వేల కోట్లు కలిగిన మీరు, చట్టప్రకారం తల్లికి, చెల్లికి ఇవ్వాల్సిన సమాన వాటాను ఎందుకు ఇవ్వడం లేదు? ఆ అవినీతి సొమ్మంతా నాదే అన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. మీకు పట్టిన ఈ 'డబ్బు పిచ్చి'ని వదిలించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజల మీద ఉంది. సొంత కుటుంబానికే భద్రత ఇవ్వలేని మీరు, రేపు రాష్ట్ర ప్రజల ఆస్తులకు రక్షణ ఇస్తారని ఎలా నమ్మాలి? సొంత చెల్లి కంటే, బాబాయిని చంపిన నిందితుడు అవినాష్ రెడ్డి మీకు ఎందుకు ఎక్కువయ్యాడు? రక్తపు మడుగును క్లీన్ చేయించి, సాక్ష్యాలను ధ్వంసం చేసిన వ్యక్తిని ఎందుకు వెనకేసుకొస్తున్నారు? సాక్ష్యాలు తారుమారు చేయడం (ఖూజ 301 ప్రకారం) హత్యానేరంతో సమానమని మీకు తెలియదా? అవినాష్ రెడ్డిని రక్షిస్తేనే తాడేపల్లి ప్యాలెస్ గుట్టు బయటపడదని మీరు భయపడుతున్నారా? జగన్ మోహన్ రెడ్డి గారు.. మీకు, మీ ఫ్యామిలీకి ఏమైనా భయమా? ప్రతిదానికీ తెలుగుదేశం పార్టీని బూచిగా చూపిస్తూ ప్రజల్ని ఎల్లకాలం మోసం చేయలేరు. మీరు నిజంగా న్యాయస్తులైతే, మీ మీద మీ చెల్లికి నమ్మకం ఉంటే.. ఆమె న్యాయం కోసం పరాయి గడప ఎందుకు తొక్కుతుంది? సొంత అన్న దగ్గర న్యాయం జరగదనే కదా ఆమె బయటకు వచ్చింది. నాడు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రవర్తించారు. కన్న తల్లికి, రక్తం పంచుకు పుట్టిన చెల్లికి కూడా న్యాయం చేయలేని మీరు అసలు మనుషులేనా? ఇంత దారుణంగా, ఇంత అన్యాయంగా ఎలా ప్రవర్తిస్తారు? ఆస్తుల కోసం సొంత వాళ్లనే రోడ్డు మీదకు లాగడం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట అన్నారు. గుర్తుపెట్టుకోండి.. కులమతాలకు అతీతంగా, ఏ మహిళకు అన్యాయం జరిగినా వెనకడుగు వేయకుండా అండగా నిలిచేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే. బాధిత మహిళలకు రక్షణ కల్పించి, వారికి న్యాయం చేసే వరకు పోరాడే చరిత్ర మా పార్టీది. మీలాగా అధికారం కోసం ఆడబిడ్డలను అవమానించే సంస్కృతి మాది కాదు. సొంత ఫ్యామిలీ ఆస్తులనే 'క్రెడిట్ చోరీ' చేసిన ఘనత మీది. ఇదే ధోరణి కొనసాగితే రేపు మీరు చరిత్రహీనుడిగా మిగిలిపోతారు. మహిళలను బజారుకు ఈడ్చి, కోర్టుల చుట్టూ తిప్పుతున్న మిమ్మల్ని చూసి రాష్ట్రం అసహ్యించుకుంటోంది. సరైన సమయంలో మా మహిళలే మీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

**చెన్నై లోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన సందర్శనలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**



ప్రజాభూమి ప్రతినిధి, ,అమరావతి:

చెన్నై/ అమరావతి: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి స్మారక భవనాన్ని శనివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెన్నై లో సందర్శించారు. ఈ సందర్భంగా భవనంలోని పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు కఠిన దీక్ష చేసి, తుదిశ్వాస వరకు పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. చెన్నై మైలాపూర్‌లోని రాయపేట హైరోడ్డులో ఉన్న ఈ భవనం తెలుగు చరిత్రలో ఒక పవిత్ర క్షేత్రమని ఆయన పేర్కొన్నారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు చేసిన ఈ చారిత్రక కట్టడం, 2001లో పునర్నిర్మింపబడి నేటికీ తెలుగు వారి పోరాట స్మృతిగా నిలుస్తోందని గుర్తుచేశారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు గారికి సమున్నత గౌరవాన్ని కల్పిస్తూ 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. శ్రీరాములు గారి త్యాగ ఫలితమే నేటి ఆంధ్రప్రదేశ్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వివరించారు.

# రేషన్ బియ్యం అందక ప్రజలు అవవస్తలు

ప్రజా భూమి ప్రతినిధి: ఏర్పేడు

ఏర్పేడు మండలంలోని ఏర్పేడు, మేర్లపాక గ్రామపంచాయతీ గ్రామ ప్రజలు అవస్థలు మాపట్టించుకోని అధికారులు నాయకులు రేషన్ బియ్యం మాకు ప్రతి నెల ఎందుకు సక్రమంగా ఇవ్వట్లేదని ఆందోళన. ముసలి వాళ్లు వికలాంగులు పడిగాపులు కాయలేక అవస్థలు ఇదివరకు మా గ్రామంలోని రేషన్ కోసం వెళ్లి నిరుత్సాహంతో వెనుతిరిగి రావడం జరిగింది అలాగే కొంతమంది నిలబడి నిలబడి కళ్ళు తిరిగి నీరసంతో పడిపోయి హాస్పిటల్ వెళ్ళవలసి వచ్చి పరిస్థితి అయినా కూడా అధికారుల స్పందించట్లేదు సమయానికి బియ్యం వెయ్యట్లేదు ప్రతినెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకువేయవలసిన రేషన్ బియ్యం వేయకుండా రెండు మూడు రోజులకే స్టాక్ అయిపోయింది.కొన్నిసార్లు పూర్తిగా బియ్యం వెయ్యలేదు 16వ తేదీ తారీకు అయిపోయింది ఇంకా బియ్యం వేయలేం అని చెప్తున్నారు. మా గ్రామ ప్రజలకు రేషన్ బియ్యం అందుబాటులో ఉంచాలని కోరుతూ అధికారులకు నాయకులకు తెలియజేస్తున్నాం అని మేర్లపాక గ్రామ ప్రజలు వారి ఆవేదన వ్యక్తపరిచారు .




# సేవాగుణంలోనే ఆమె జ్ఞాపకం.. ఆశ్రమ పిల్లలకు అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రానికి చెందిన సాకే కృష్ణమూర్తి, కమలమ్మల కుమార్తె బుడగల ఉమాదేవి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుటుంబ సభ్యులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఏడాది క్రితం స్వర్గస్తురాలైన ఉమాదేవి జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు నార్పల మండల కేంద్రం సమీపంలోని సత్యసాయి ఆశ్రమంలో ఉంటున్న చిన్నారులకు ఒకరోజు అన్న వితరణ (అన్నదానం) కోసం నగదును దివంగత ఉమాదేవి భర్త, రాప్తాడు జర్నలిస్ట్ బుడగల శ్రీనివాసులు, కుమారుడు అక్షయ్ సాగర్, కుమార్తె నిత్యశ్రీలు ఆశ్రమ నిర్వాహకులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదలకు, అనాథ పిల్లలకు అండగా నిలవడమే ఉమాదేవికి ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆడంబరాలకు పోకుండా ఆమె స్మృతిలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తోటి వారికి సాయం చేయడంలో ఉమాదేవి ఎప్పుడూ ముందుండేవారని, ఆమె ఆశయాలకు అనుగుణంగానే ఈ కార్యక్రమం చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాకే రాజశేఖర్, కళావతి, తలారి కుమారి, శివ, హర్ష, లోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతిపట్ల సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**హనుమంతరాయ చౌదరి మరణం టీడీపీకి లోటు అని వ్యాఖ్య**

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీనియర్ నేత అయిన హనుమంతరాయ చౌదరి మరణం జిల్లాలో పార్టీకి లోటు అని వ్యాఖ్యానించారు. ఆయన మృతి కళ్యాణదుర్గం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని అన్నారు. వార్డు సభ్యుడిగా ప్రజాసేవను ప్రారంభించి, సర్పంచ్‌గా, మార్క్ ఫెడ్ చైర్మన్‌గా, 10 ఏళ్ల పాటు అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పని చేశారని సీఎం గుర్తు చేసుకున్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి హనుమంతరాయ చౌదరి ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# శివాజీ విగ్రహ ప్రతిష్ఠకు విరాళాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో త్వరలో ఆవిష్కరించనున్న చత్రపతి శివాజీ విగ్రహానికి ప్రముఖ కాంట్రాక్టర్ వైసీ ప్రభాకర్ శనివారం విరారం ప్రకటించారు. ఆయనతోపాటు పలువురు దాతలు విరాళాలను విగ్రహం ముందు అందజేశారు. వైసి ప్రభాకర్ రూ.50,200, గుడ్డంపల్లి శంకరప్ప రూ.25,000 విరాళాన్ని చత్రపతి సేవా ట్రస్ట్ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కేవీ చలపతి, ఉపాధ్యక్షులు దేవాంగం శంకరప్ప, సహాయ కార్యదర్శి ఆర్టీసీ జగదీష్, వానర సేన అధ్యక్షులు ప్రణయ్, ప్రాణేష్, నరేంద్ర, శ్రీనివాసులు, శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వమతాల ఐక్యతకు నిదర్శనమే 'రంజాన్'

**-- ఈద్గాలో ప్రార్థనలు చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**-- ముస్లీం సోదరులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు**

**-- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆశీర్వదించిన మత గురువులు..!**



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా పవిత్ర రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. రంజాన్ వేడుకల్లో చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా చంద్రగిరి పట్టణంలోని రెడ్డివారిపల్లి వద్దనున్న ఈద్గా మైదానం వద్దకు చేరుకున్న ముస్లీం సోదరులు అందరినీ ఆప్యాయం పలుకరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మత గురువులకు వద్దకు వెళ్లి ఈద్ ముబాకరక్ అంటూ శుభాకాంక్షలు చెబుతూ ఆలింగనం చేసుకున్నారు. అంతకు ముందు ముస్లీం సోదరులతో కలసి కొంత సేపు ప్రార్థనలు చేశారు.

## ఐక్యతకు నిదర్శనం.. రంజాన్

సర్వమతాల ఐక్యతనకు నిదర్శనమే రంజాన్ పండుగ అంటూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరి ఈద్గా మైదానంలో ప్రార్థనలు ముగిసిన తరువాత ఆయన ముస్లీం సోదరల గురించి మాట్లాడుతూ మత సామరస్యానికి, సహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు ప్రతీకగా రంజాన్ పర్వదినం కనబడుతుందన్నారు. ఒక నెల రోజుల పాటు ఒంటి పూట



భోజనంతో అల్లాను ప్రార్థించే ముస్లీం సోదర, సోదరీమణులకు అల్లా ఆశీస్సులు కలగాలని, పవిత్ర మనస్సుతో ప్రార్థిస్తున్న ఈద్గా మైదానంలో తనకు కూడా ప్రార్థన చేసేందుకు అవకాశం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఈద్గా మైదానంలో నూతనంగా నిర్మించిన షాదీ మహల్ తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాలనలో కట్టించిందేనని, ముస్లీం మత గురువులకు తమ శక్తి మేరకు సాయం చేశామన్నారు. భవిష్యత్తులో కూడా మైనారిటీ సోదరులకు ఎప్పుడూ అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు మైనారిటీ నేతలు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించి అల్లా దీవెనలు కలగాలని మత గురువులచే ప్రార్థనలు చేయించారు. ఈ పర్యటనలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెంట ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనేతలు, అనుబంధ సంఘాల నాయకులు వున్నారు.

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, మార్చి 22, 2026 12


## జీజీహెచ్‌లో కలెక్టర్ లక్ష్మీశ తనిఖీలు

### - వైద్యసేవలతో పాటు యూత్ టైం బ్యాంకు సేవల పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ శనివారం విజయవా డలోని న్యూ జీజీహెచ్‌ను సందర్శించి ఆసుపత్రి ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో ప్రతిష్టాత్మకంగా ప్రారం భించిన యూత్ టైం బ్యాంక్ సేవలను ఈరోజు పరిశీలించారు. ఈరోజు యూత్ టైం బ్యాంక్ సేవల్లో భాగంగా నలంద డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ 31 మంది వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు ఆసుపత్రికి వచ్చిన రోగులకు సేవలు అందించారు. ఆసుపత్రిలోని ఓపీడీ కౌంటర్, క్యాజువాలిటీ వార్డు, ఫార్మసీ, ఎక్స్‌రే, జనరల్ సర్జికల్ ఓపీ, ఆర్థో ఓపీ, న్యూరో వార్డ్, మెయిన్ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్యసేవ తదితర ప్రాంతాల్లో టైం బ్యాంక్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా సేవలు అందించగా కలెక్టర్ లక్ష్మీశ సంతృప్తి వ్యక్తం చేశారు. యూత్ టైం బ్యాంక్ మొబైల్ యాప్‌ను పరిశీలించి వాలంటీర్, రోగి వివరాలు టైం బ్యాంకులో నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు అయిన వాలంటీర్లను కలెక్టర్ లక్ష్మీశ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డా. కొల్లేటి రమేష్, సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, నలంద కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సుబ్బారావు, రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ కనకరాజు, ఆసుపత్రి అధికారులు, వాసవ్య మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలూ.. ఆందోళన వద్దు



- పంట నష్టానికి పరిహారం ద్వారా ప్రభుత్వం భరోసా
- కొనుగోలు కేంద్రాల ద్వారా కూడా మద్దతుకు చర్యలు
- జిల్లాలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సుడిగాలి పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అకాల వర్షాలు, గాలులు కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని.. జరిగిన నష్టానికి ప్రభుత్వం పరిహారం ద్వారా అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ భరోసా కల్పించారు.శనివారం కలెక్టర్ లక్ష్మీశ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సందర్శించి నష్టం వాటిల్లిన పంటలను పరిశీలించి.. రైతులతో మాట్లాడారు. గంపలగూడెం మండలంలోని తునికి పాడులో మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఇక్కడ దాదాపు 116 హెక్టార్లలో ఈ పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనావేసినట్లు వ్యవసాయ అధికారులు వివరించారు. పంట సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపైనా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మేడూరులో ఎనీటైమ్ మనీ (ఏటీఎం) విధానంలో పండిస్తున్న పంటలను పరిశీలించారు. రైతులకు ఏడాదిపాటు ఎప్పుడూ ఏదో ఒక రూపంలో పంటల ద్వారా ఆదాయం వచ్చే ఈ విధానంపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. దీనివల్ల పంటల వైవిధ్యంతో పాటు ఆదాయ స్థిరత్వం పెరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా 50 సెంట్ల విస్తీర్ణంలో సేంద్రియ విధానంలో సాగుచేస్తున్న వరిపంటను కూడా పరిశీలించి సాగు విధానాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువులు, దిగుబడి పరిస్థితులపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి దోహదపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వినగడప వద్ద కట్లేరుపై ఉన్న వంతెనను పరిశీలించారు. ఎ.కొండూరు మండలం చైతన్య నగర్ సమీపంలో ఉన్న అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మార్కెట్ యార్డును రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ సావల దేవదత్ తదితరులతో సందర్శించారు. కంచికచర్ల మండలంలోని కీసర వద్ద అరటి తోటను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అకాల వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. వివిధ పంటలకు సంబంధించి పారదర్శకంగా, జవాబుదారీ తనంతో పంట నష్టాలను అంచనా వేయడం జరుగుతోందని.. తుది నివేదికల ఆధారంగా పరిహారం అందుతుందని, అన్నదాతలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా త్వరలోనే ఏర్పాటు చేసేందుకు చొరవచూపనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెసర, కంది వంటి పంటలకు కూడా మద్దతు ధర లభించేలా కార్యాచరణతో ముందుకెళ్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, గంపలగూడెం వ్యవసాయ అధికారి వి.హరీష్, రైతు సమాఖ్యల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వసంతవాడలో రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు

పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా పెదపాడు మండలంలోని వసంతవాడ గ్రామంలో గల ముస్లిం సోదరులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామంలో గల ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం పెద్దలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.





# "సమర్థతే" అతని ఆయుధం.!

**బందరు నగరాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దడమే కలెక్టర్ బాలాజీ లక్ష్యం.!**
**భళా కలెక్టర్ అనిపించుకున్న బాలాజీ.!**

**స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం.!**
**పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి ఎన్వోసీ జారీ.!**

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

సమర్థతే అతని ఆయుధం. బందరు నగరాన్ని మంత్రి కొల్లు రవీంద్ర ఆశించిన రీతిలో సుందర నగరంగా తీర్చిదిద్దడమే, అతని కర్తవ్యం. జిల్లా కలెక్టర్ గా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించిన డీకే బాలాజీ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నగరపాలక సంస్థ కౌన్సిల్ గడువు ముగియడంతో స్పెషలాఫీసర్ల పాలన ప్రారంభమైంది. మచిలీపట్నం నగరపాలక సంస్థకు స్పెషల్ ఆఫీసర్ గా కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నియమితులయ్యారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టారు. స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి ఎన్ ఓ సి జారీ చేయడం నగర ప్రజల్ని ఆనందానికి గురిచేసింది. నగర పరిపాలనను గాడిలో పెట్టడానికి తనదైన శైలిలో అడుగులు వేస్తున్నారు, డైనమిక్ కలెక్టర్ బాలాజీ. నగరపాలక సంస్థలో కలెక్టర్ ముందు అనేక సమస్యలు తిష్ట వేసుకున్నాయి. వాటిని చాకచక్యంగా పరిష్కరించడంలో కలెక్టర్ బాలాజీ తనదైన శైలిలో ప్రక్షాళన పర్వానికి తెర తీయాలి.

### సైకిల్ పైనే కలెక్టర్ ప్రయాణం:



కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తనదైన శైలిలో ప్రతి శనివారం సైకిల్ పైనే ప్రయాణం చేస్తారు. సుదూర ప్రాంతాలైనా సైకిల్ పై వెళ్లడం ఆయన నైజం. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం సైకిల్ ప్రయాణమే శ్రేయస్కరమని కృష్ణాజిల్లా కలెక్టరేట్లో సైతం సిబ్బంది యావత్తు కాలినడకన గాని, సైకిల్ పై గాని వారంలో ఒక్కరోజు తమ విధులకు రావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. వాటికి అనుగుణంగా గత నాలుగు నెలలుగా జిల్లా కలెక్టరేట్లోని సిబ్బంది వారి సొంత వాహనాలు వదిలి కాలినడకనో, సైకిల్ మీదో కలెక్టరేట్ కి విధులకు హాజరవడం గమనార్హం. అలాగే నగరపాలక సంస్థ అధికారులు కూడా సైకిళ్లపై రోజుకు రెండు, మూడు, వార్డుల్లో పయనించి ప్రజా సమ స్యలు తెలుసుకుంటే నగరం నందనవనం అవుతుందనడంలో ఏమాత్రం సందేహం లేదు.

### స్వచ్ఛమైన మంచినీరు లభించేది ఎప్పుడు?

నగరంలో అసలే రోజు విడిచి రోజు, మంచినీరు విడుదల చేస్తున్నారు. ఆ విడుదలైన నీరు కూడా ఎక్కువ సమయం విడుదల కావడం లేదు. ప్రజలు మంచినీటి కోసం అష్ట కష్టాలు పడుతున్నారు. మండే ఎండల్లో మంచినీటి కోసం తహతహలాడుతున్నారు. కొన్నిచోట్ల వృధాగా నీరు పొంగిపొర్లుతోంది. చాలినంత మంచి నీరు విడుదల కావడం లేదు. ఆ మాత్రం మంచినీరు విడుదల కాక పోగా, వచ్చే ఆ కాస్త నీరు కూడా బురద మయమై వస్తోంది. రంగు మారిన నీరు రుచిని కోల్పోతోంది. సామాన్య మానవుడి కి నగరపాలక సంస్థ అందించే నీరే అమృతతుల్యం. అలాంటి అమృతతుల్యమైన మంచినీరు కలుషితంగా రావడం వల్ల ప్రజలు తరచూ డయేరియా కు గురి అవుతున్నారు. నగరంలో మంచినీరు కొని తాగవలసిన దుస్థితి ఏర్పడింది. నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ మంచినీటిపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో? పరిశీలించి అధికారులతో తనిఖీ చేయిం చవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందరికీ పరిశుభ్రమైన మంచినీరు అందించేలాగా కలెక్టర్ కృషి చేస్తారని నగర ప్రజలు ఆశిస్తున్నారు.

### నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలి:

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ప్రక్షాళన చేస్తే సమస్యలన్నీ ఒక్కొక్క టిగా పరిష్కారం అవుతాయి. ముఖ్యంగా నగరపాలక సంస్థ కమిషనర్ కూడా ప్రత్యేక తనిఖీలు చేపట్టి నగరాభివృద్ధికి అంకితభావంతో పనిచేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. డివిజన్ల లోని కొన్ని వీధుల్లో రాత్రిపూట లైట్లు కూడా వెలగడం లేదు.

### పశుసంచారానికి అడ్డుకట్ట ఎప్పుడు?



నగరంలో పశుసంచారం ఎక్కువ అవ్వడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యం గా రైతు బజారు,జవార్ పేట సెంటర్, పరాస్ పేట సెంటర్, మెయిన్ రోడ్, నాగ పోతరావు సెంటర్, జిల్లా పోలీస్ కార్యాలయం, బైపాస్ రోడ్, గాంధీనగర్,తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా పశువులు పగలు, రాత్రి, తేడా లేకుండా తిష్ట వేస్తూ విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. పశు సంచారం వల్ల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కొంతకాలం పశువులను పశుశాలలకు తరలించినా, ఆ చర్యలు తాత్కాలికంగా, నామ మాత్రంగా మిగిలిఉన్నా యి. మళ్లీ షరా మామూలే! రోడ్లపై పశు సంచారం కూడా ఎక్కువగా ఉంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ బాలాజీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పశుసంచారాన్ని కట్టడి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

### డ్రైనేజీ సమస్య:



బందరును భవ్య,దివ్య నగరంగా తీర్చిదిద్దాలనే సదాశయంతో మంత్రి కొల్లు రవీంద్ర డ్రైనేజీ సమస్యకు చక్కని పరిష్కారం కనుగొన్నారు. ఇటీవల డ్రైనేజీలపై చిరు వ్యాపారులు ఆక్రమించడం గమనించి, వాటిని తొలగించడం కూడా జరిగింది. ఆ చిరు వ్యాపారులకు వ్యాపారం చేసుకుం దుకు వీలుగా ప్రత్యేకంగా స్థల కేటాయింపు చేస్తామని తెలియజేయడం జరిగింది. చిరు వ్యాపా రులకు మరల వ్యాపారం చేసుకుందుకు వీలుగా వారికి స్థల కేటాయింపు చేయవ లసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.డ్రైనేజీలపై వ్యాపారాలని తొలగించారు తప్ప, చాలా చోట్ల డ్రైన్లు పొంగిపొర్లుతున్నా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన జరిగితే నగరం సుందర నగరంగా మారుతుంది.

### భయం గుప్పెట్లో నగర ప్రజలు:

ఏ వీధి చూసినా ఏమున్నది గర్వకారణం, ప్రతి వీధిలోను డజన్ల కొద్దీ కుక్కల సంచారంతో పిల్లలు వృద్ధులు సతమతమవుతున్నారు. భయం గుప్పెట్లో నగర ప్రజలు: జంతువులను



ప్రేమించడం మానవ ధర్మం. కానీ వీరవిస్ఫంకలంగా కుక్కలు మనుషులపై దాడి చేస్తుంటే ర్యాబిస్ వ్యాధి ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. కుక్కల పరిరక్షణకు నగరానికి దూరంగా ప్రత్యేక షెడ్లు నియమించి వాటిని అక్కడ పరిరక్షించవలసిన బాధ్యత నగరపాలక సంస్థకు ఉంది. అంతేకాక నగరపాలక సంస్థ భవిష్యత్తులో కుక్కల నియంత్రణకు వీలుగా, వాటికి సంతాన నిరోధక శస్త్ర చికిత్స చేయించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెడతారని ఆశిద్దాం.మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడానికి దాదాపు 175 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించారు. దాని ప్రకారం ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను బాగుపరచడం, రోడ్లపై



గతుకులు లేకుండా చూడడం, వీధిలైట్లు అన్ని వెలిగేలాగా చూడడం చేస్తే నగరం భవ్య సుందర నగరంగా మారుతుంది.అలాగే నగరానికి ప్రత్యేక అధికారిగా వచ్చిన జిల్లా కలెక్టర్ గతంలో నగరంలో విస్తృత పర్యటనలు చేసి, అధికారులకు తగిన సూచనలు కూడా చేశారు. అయినా వాటిని నగరపాలక సంస్థ అధికారులు సరిగా పట్టించుకోకపోవడం వల్ల ఎక్కడ సమస్యలు అక్కడే తిష్ట వేసుకుని కూర్చున్నాయి. ప్రస్తుతం ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి ప్రతిరోజు ఉదయమే సైకిల్ పై కనీసం రోజుకి, రెండు డివిజన్లలో అధికారులతో కలిసి స్వయంగా ఆకస్మికంగా పర్యవేక్షించి, పరిశీలించాలి. ఆయా సమస్యల తక్షణ పరిష్కారానికి కలెక్టర్ అధికారులను ఆదేశించాలి.

మంత్రి కొల్లు రవీంద్ర పురాతనమైన మచిలీపట్నాన్ని అత్యంత సుందర నందనవనంగా తీర్చిదిద్దడానికి, కంకణం కట్టుకున్నారు. ఇదే బాటలో ప్రత్యేక అధికారి డీకే బాలాజీ మంత్రి సహకారంతో ప్రజలు మెచ్చేలా, సుపరిపాలనను అందిస్తారని నగర ప్రజలు ఆశిస్తున్నారు.!ప్రజాభిమానాన్ని దండి గా, మెండుగా, పొందిన కలెక్టర్ బాలాజీ తనదైన శైలిలో నగరపాలక సంస్థ పాలనను గాడిలో పెడతారని ఆశిద్దాం.!




## కూటమి ప్రభుత్వం - ప్రజా పక్షం



### -ప్రజా దర్బార్ ద్వారా పేదల కష్టాలు తీరుస్తాం - ఎమ్మెల్యే ఆనందరావు,

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి

అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం వద్ద శనివారం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు "ప్రజా దర్బార్" నిర్వహించారు. ఉదయం నుండే నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసు కున్నారు.ఈ ప్రజా దర్బార్‌లో ప్రజల నుండి మొత్తం 73 వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు.అందిన వినతుల్లో ప్రధానంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ సమస్యలు మరియు ఇతర మౌలిక వసతులపై ప్రజలు మొరపెట్టుకున్నారు. కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే తక్షణమే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. <

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తోందని, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకునేందుకే ఈ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారు లు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పట్టాభి స్మారక భవనంతో యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణ కూటమి నాయకులు

**వైసీపీ అడ్డంకులు తొలగి భవన నిర్మాణానికి మోక్షం**
**కలెక్టర్ తొలి సంతకంతో అనుమతులు రావడం హర్షణీయం**
**స్థలాన్ని పరిశీలించిన గొర్రెపాటి గోపీచంద్, పి.వి. ఫణి కుమార్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి**



మచిలీపట్నం (ప్రజా భూమి ప్రతినిధి)

మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ భవన నిర్మాణానికి ఉన్న అడ్డం కులన్నీ తొలగిపోయాయని, త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేసి యువతకు అనేక రకాల నైపుణ్య శిక్షణలు అందిస్తామని కూటమి నాయకులు స్పష్టం చేశారు. శనివారం పట్టాభి స్మారక భవనానికి కేటాయించిన స్థలాన్ని కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, పి. వి. ఫణి కుమార్, ధూళిపాళ్ల శ్రీరామచంద్ర మూర్తి తదితరులు సందర్శించి, పరిశీలించారు.

**వైసీపీ అడ్డంకులు చరిత్రహీనం:**

గొర్రెపాటి గోపీచంద్ఈ సందర్భంగా కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టాభి స్మారక భవన నిర్మాణాన్ని అడ్డుకున్న నాయకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని విమర్శించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్, తన తొలి సంతకంతో ఈ భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే భవనం కంటే, తమ పార్టీ కార్యాలయానికే వైసీపీ నేతలు ప్రాధాన్యత ఇచ్చారని, మాజీ మంత్రి పేర్ని నాని, మేయర్, కార్పొరేటర్లు ప్రజల నుంచి తగిన గుణపాఠం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

**కూటమి కృషితోనే సాధ్యం:**

పి.వి. ఫణి కుమార్‌బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.. వైసీపీ నేతలు ఎన్ని ఆటంకాలు సృష్టించినా, మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుల సహకారంతో భవనాన్ని నిర్మించి తీరుతామన్నారు. హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసిన గత పాలకులకు, ప్రస్తుత అనుమతులు ఒక చెంపపెట్టు అని అభివర్ణించారు. ఈ ఫైల్‌ను ఆమోదించిన కలెక్టర్ డీకే బాలాజీకి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంగా...:**

ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తిబీజేపీ సీనియర్ నాయకులు దూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధుడు పట్టాభి సీతారామయ్య మచిలీపట్నానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రవేశపెట్టాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మచిలీపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు హరి, ప్రసాద్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.